Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com


మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపశకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 | సంచిక : 51 | ఆదివారం | అక్టోబరు 19, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 16 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No.03 | Issue No.51 | Sunday | 19 October 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 16 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana






# అత్యాధ్మిక నగరంలో అన్ని వేళల మందు..?



- 24/7 మందుబాబుల సేవలో రోబో డిన్నర్
- సాంకేతికతో సరికొత్త వ్యాపారం
- రోబో తో రెసి అంటూ బార్‌లో రైడ్స్
- పట్టించుకోని ఆబ్కారీ శాఖ
- అయ్యో ఇదేమిటి అంటున్న ఆధ్యాత్మిక వేత్తలు

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : తిరుపతి అత్యాధ్మిక నగరంలో అరాచకాలు రోజు రోజుకు పెట్రేగిపోతున్నాయి. పవిత్రతకు, భక్తికి పేరుగాంచిన నగరం, అపవిత్రతకు, అపచారాలకు కేంద్ర బిందువుగా మారుతుందని, భక్తులు, హిందు మత సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్న తరుణంలో రోబో డిన్నర్, బార్ నిర్వాహకులు "అత్యాధ్మిక నగరంలో, అన్ని వేళల మందు" అందుబాటులో అనే విధంగా వ్యవహరిస్తున్నారు. 24/7 మందుబాబుల సేవలో ఉంటూ లక్షలు సంపాదిస్తూ సంబంధిత శాఖలను సైతం తమ గుప్పెట్లో పెట్టుకున్నారని అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజాభూమి ప్రతినిధి అర్ధరాత్రి సమయంలో వెళ్లి పోలీసు విభాగంలోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న 100 కి ఫోన్ ద్వారా సమాచారం చేరవేయగా బ్లూకోట్ పోలీసులు సైరన్ తో మందు బాబులకు, విక్రయదారులైన రోబో డిన్నర్ బార్ నిర్వాహకులలకు పరోక్షంగా మెసేజ్ అందే విధంగా సైరన్ వేసి వారిని అప్రమత్తం అయ్యే విధంగా వ్యవహరిస్తూ అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారా అన్న సందేహం కలుగుతోంది. ఇటీవల కాలంలో తిరుపతి నగరంలో యువత కత్తులు తిప్పి ప్రజలను భయంఆందోళన కు గురిచేయడం, మహిళలు, ఆడపిల్లలను రోడ్డుపై ఇబ్బందులకు గురిచేయడం, బీరు బాటిళ్లతో దాడులు చేయడం వంటి అనేక సంఘటనలు తిరుపతి నగరంలో ప్రతి రోజు దర్శనమిస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే అత్యాధ్మిక నగరంలో అన్ని అపచారాలే తప్ప భక్తిని, తిరుపతి ప్రతిష్ఠని కాపాడే పరిస్థితి లేదని భక్తులు, హిందూ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి..

2 పేజీలో..

# సీఎం సాబ్ ఉత్సవాలకు రండి..

## అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

## ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు.

2 పేజీలో..

## కూటమి నేతల కిరాతకాలపై రేపు వైసిపి వీడియో

### మాజీ మంత్రి పేర్ని నాని




అమరావతి, ప్రజా భూమి ప్రతినిధి : కూటమి నేతల కిరాతకాల్ని కళ్లకి కట్టినట్లు తెలిపే వీడియోను ఆదివారం రాత్రి 7 గంటలకి విడుదల చేయబోతున్నామని వైసిపి నేత, మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు.

2 పేజీలో..



# లోకేష్ @ ఆస్ట్రేలియా

- నేటి నుంచి 24 వరకు మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన
- ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు హాజరు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవల మంత్రి లోకేష్ కు ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేష్ ను కోరింది. ఇందులో భాగంగా మంత్రి లోకేష్ ఈ నెల 19-24న డుమ ఆస్ట్రేలియాలోని వివిధ యూని వర్సిటీలను సందర్శించి అక్కడి అధునాతన విద్యావిధానాలపై అధ్యయనం చేస్తారు. దీంతోపాటు నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్ షోల్లో పాల్గొంటారు.

2 పేజీలో..



## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

- రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల
- ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక
- గోనె సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు
- దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ
- పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే మిల్లర్లపై కఠిన చర్యలు
- రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ కల్పన

వివరాలు 2లో..

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు


## ఏపీ హైకోర్టు

- పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర అసహనం
- పౌరులను కొట్టడం అలవాటుగా మార్చుకున్నారని వ్యాఖ్య
- 2016 నాటి కేసులో 8 ఏళ్లయినా దర్యాప్తు పూర్తికాలేదని అసహనం
- కోర్టు ఆదేశాలతోనే ఫైనల్ రిపోర్ట్ దాఖలు

అమరావతి, ప్రజా భూమి ప్రతినిధి : రాష్ట్రంలో పోలీసుల వైఖరిపై ఏపీ హైకోర్టు తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేసింది. పౌరులను అక్రమంగా నిర్బంధించడం, వారిపై దాడి చేయడం పోలీసులకు ఒక అలవాటుగా మారిందని ఘాటుగా వ్యాఖ్యానించింది. నిందితులపై హత్య కేసు లేదా దొంగతనం కేసు నమోదు చేసినా, చట్టప్రకారం నడుచుకోవాలే తప్ప, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం పోలీసులకు లేదని స్పష్టం చేసింది.

కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన గొల్ల జయపాల్ యాదవ్‌ను 2016లో సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని తీవ్రంగా కొట్టారని, ఆ దెబ్బల కారణంగా బాధితుడు ఎనిమిదేళ్లు గడిచినా ఇప్పటికీ సరిగా నడవలేని దుస్థితిలో ఉన్నాడని కోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. తనను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై చర్యలు

2 పేజీలో..




# కల్తీలకు చుక్కలు చూపిస్తాం




- పేర్ని నానికి మతి చెడి మాట్లాడుతున్నాడు
- ఇండెంట్ ప్రకారమే మద్యం కేటాయిస్తారు
- డిజిటల్ పేమెంట్లు పూర్తిగా నిలిపేసిందెవరో ప్రజల్ని కనుక్కుందాం రా
- మొలకలచెరువు, ఇబ్రహీంపట్నం కేసును పారదర్శకంగా విచారిస్తున్నాం
- తప్పు చేసినోళ్లు, తప్పుడు ప్రచారం చేసినోళ్లకూ బుద్ధి చెప్పి తీరుతామన్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో ఘటనలపై ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ జరిపిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నంలో స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను గుంటూరులోని ల్యాబ్‌కు పంపించామన్నారు. ల్యాబ్ రిపోర్టుల ప్రకారం.. మద్యం కల్తీ నిజమేనని, అయితే గతంలో ఉన్నట్లుగా ప్రమాదకరమైన రసాయనాలు ఏవీ నిర్ధారణ కాలేదన్నారు. నివేదికలు బయటకు రాకముందే.. వైసీపీ నేతలు, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

2 లో

# రానున్న 3 రోజులు వానలు

2 లో

అమరావతి, ప్రజా భూమి ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ మరో కీలక సమాచారమిచ్చింది. రానున్న మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.. అమరావతి వాతావరణ కేంద్రం వివరాల ప్రకారం నిన్నటి నైరుతి బంగాళాఖాతానికి ఆనుకుని ఉన్న కొమోరిన్ ప్రాంతంపై ఉన్న ఉపరితల ఆవర్తనం ఇప్పుడు గల్ఫ్ ఆఫ్ మన్నార్ దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది.



# పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలి



- సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు. పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివృత్తంతో శనివారం నగరంలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు.

- మిగతా 2లో..

# సంపాదకీయం

## అప్పుల నరకాసురుడిని వధించడమే కర్తవ్యం



తెలుగు రాష్ట్రాలను అప్పుల నరకాసురుడు వేధిస్తున్నాడు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. మనమంతా కలసికట్టుగా ఈ అప్పుల నరకాసురుడిని అంతమొందించాలి. వీడిని మనకు తగించిన రాజకీయ పార్టీలకు తగు విధంగా బుద్ది చెప్పాలి. లేకుంటే మనమంతా కాళరాత్రిలో కాలం గడపాల్సి ఉంటుంది. ఉమ్మడిగా ఉన్న ఏపిలో లేనంత అవినీతి అక్రమాలు, విడిపోయాక విజృంభించాయి. ఏటా దీపావళి ఆనందాలు వెల్లివిరియాల్సిన చోట..అప్పుల అమావాస్య కమ్మకుంది. ప్రస్తుత, గత పాలకుల తీరు చూస్తే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుంచి బయటపడే మార్గం కనిపించడం లేదు. వరాల జల్లు కురిపించడం ద్వారా ప్రజలను నట్టేట ముంచుతున్నారు. అధికారంలోకి వచ్చాక చేతికి ఎముక లేదన్నట్లుగా ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడులాంటి పెద్దమనిషి అడపదడపా హెచ్చిరిస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగని చేసిన అప్పులతో రాష్ట్రాలు బాగుపడ్డాయా అంటే అదీ లేదు. నెలనెలా జీతాలు ఇవ్వడం కూడా ఇప్పుడు ప్రభుత్వ ప్రతిభకు గీటురాయిగా మారింది. అప్పులు చేయడంలో వెనుకబడకూడదని పాలక పార్టీలూ భావిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట డబ్బు పంచి పెట్టినంత మాత్రాన ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారా అంటే అదీ లేదు! ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ప్రజలకు డబ్బు పంచుతున్నాయి. తాజాగా బీహార్ ఎన్నికలు కావచ్చు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కావచ్చు డబ్బు పందేరాలకు రెడీగా ఉన్నారు. ప్రజలుకూడా వచ్చిన కాడికి తీసుకోవాలన్న ధోరణిలో ఉన్నారు. అయితే డబ్బు తీసుకుంటున్న ప్రజలు మాత్రం తాము అనుకున్న వారికే ఓటు వేస్తున్నారు. ఈ డబ్బు పంపకం ఆగితే తప్ప మన ప్రజాసవామ్యం బాగుపడదు. అలాగే సంక్షేమ పథకాల పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలకు కూడా ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పడకపోతే తిప్పలు తప్పేలా లేవు. అలాగే పథకాలు పొందని ప్రజలు, పన్నులు చెల్లిస్తున్న వారు దీనిని నిలదీయక మానరు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత పన్నెండేళ్లుగా ఇదే సాగింది. భావి తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఎలా అన్నది పక్కకు పోయింది. అపపులు చేసి పండగ చేస్తున్నారు. ప్రజలు కూడా అలవాటు పడ్డారు. ఓట్ల పండగ రావాలని కోరుకుంటున్నారు. ఈ పద్దతి మారకుంటే అభివృద్ది అన్నది పక్కకు పోయి పంచడమే పాలన అనే పద్దతి పాకిపోతుంది. అలా జరగకుండా రాజకీయ పార్టీలను కట్టడి చేయడానికి ప్రజలే పూనుకోవాలి. ప్రజలే చొరవ తీసుకొని హద్దులు మీరుతున్న సంక్షేమ పథకాల అమలుపై నిరసన గళం ఎత్తాలి. అప్పులతో ప్రజలకుపంచడంతో పాటు, పాలకులు కూడా సోకులు చేసుకుంటున్నారు.

ఇలా ఎంతకాలం చేసిన ప్రజలకు అమావాస్య చీకట్లు తప్పవు. పాలకలుకు నిత్యదీపావళి కూడా తప్పదు. తాజా పరిస్థితులు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎంతకాలమిా అప్పల జాతర అన్నది తెలియడం లేదు. లేని పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పల ఊబిలో కూరుకుపోతాయి!అప్ప చేయనిదే పూట గడవని పరిస్థితి ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ప్రభుత్వాల మాటలు మాత్రం కోటలు దాటు తున్నాయి. ఏదడిగినా లేదనకుండా హామీలు ఇచ్చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకేఈ దుస్థితి ఎందుకు వచ్చిందన్నది తెలుసుకోవాలి. ఎపి విభజన తరవాత కెసిఆర్, జగన్ చేసని నిర్వాకంతో ఇదంతా మొదలయ్యింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పడు తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ఊరూరా ఊదరగొట్టారు. రాష్ట్రం రెవెన్యూ మిగులులో ఉందని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో విభజిత ఆంధప్రదేశ్ రూ.20 వేల కోట్లకు పైగా రెవెన్యూ లోటుతో ఏర్పడింది. 11 ఏళ్లు గడిచేసరికి ధనిక రాష్ట్రమైన తెలంగాణ కూడా అప్పల కుప్పగా మారింది. అప్ప కోసం వెళితే దొంగను చూసినట్టు చూస్తున్నారని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాన్ని బయటపెట్టారు. తెలంగాణ పరువు తీస్తావా అని బిఆర్ఎస్ నేతలు రేవంత్‌పై కత్తులు దూస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే దుస్థితి ఉంది. జగన్ తనను తాను ఓ యువరాజుగా భావించి భీమిలి బీచ్ వద్ద ప్యాలెస్‌లు కట్టుకున్నారు. రాష్ట్రం అప్పలు పది లక్షల కోట్లు దాటాయి. అటు ధనిక రాష్ట్రం, ఇటు రెవెన్యూ లోటుతో ఏర్పడిన రాష్ట్రం కూడా కుదేలవడానికి కారణం ఇద్దరు నేతలే అని వేరుగా చెప్పనక్కర్లేదు. పలు పతకాల పేరుతో రాష్ట్రాలను లూటీ చేయించారు.

ప్రజాధనాన్ని పప్ప బెల్లాల్లా పంచిపెట్టడంతో ఇప్పడు దివాళకు చేరుకున్నాయి. దారుణం ఏమంటే సంక్షేమ పథకాలకు కూడా అప్పలు చేయవలసి వస్తోంది. వేలకోట్లు వడ్డీలుగా చెల్లించాల్సి వస్తోంది.

ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టడమే కాకుండా, భవిష్యత్ ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి అప్పలు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లనే తెలుగునాట దుర్భర పరిస్థితి దాపురించింది. అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డమైన గడ్డి తింటాయనడానికి ఈ రెండు రాష్ట్రాల ఆర్థిక దుస్తితి కారణంగా చెప్ప కోవాలి. ఇప్పడు పాలకులు దీని నుంచి బయటపడకుండా మరీ అప్పలు చేసేస్తున్నారు. సంక్షేమం పేరిట అలవికాని పథకాలను ప్రకటిస్తూ తెలుగు రాష్ట్రాలను దివాలా తీయిస్తున్నారు. దీంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువై అల్లాడుతున్నారు. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసి కూడా కొత్త పథకాల ప్రకటనలో పాలకపార్టీలు తగ్గేదేలే అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. ఉచితబస్సు, ఉచిత బియ్యం, ఉచితంగా వేల రూపాయల బదిలీలు ..వంటివన్నీచేస్తున్నారు. కానీ ఒక్క రోడ్డు గుంత పూడ్చడానికి మత్రం డబ్బులు ఉండడం లేదు. ఎన్నికల్లో ప్రయోజనం పొందడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను రేసు గుర్రాల్లా వదిలారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కోసం ప్రస్తుత రేవంత్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములను కూడా ఎడా పెడా అమ్మేస్తున్నారు. అయినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతూనే ఉంది. రైతు రుణ మాఫీ కోసం దాదాపు పాతిక వేల కోట్ల రూపాయలు పంచిపెట్టిన తీరువల్ల కలిగిన ప్రయోజనం కూడా అంతంత మాత్రమే. జగన్ బాధపోయినా ఆంధ్రప్రదేశ్‌లో కూడా సంక్షేమ పథకాల జాతర ఆగడం లేదు. తెలంగాణలో ప్రారంభమైన అనేక పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపసోపాలు పడుతున్నరు. 2 1ప్పల నరకాసురుడిని మనమే కాల్చాలి. ప్రజలే ఇందుకు పూనుకోవాలి. పథకాల పేరుతో చేస్తున్న అప్పలపై ప్రశ్నించాలి. అప్పడే మనకు నిజమైన దీపావళి అని గుర్తించాలి.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు

**మొదటి పేజీ తరువాయి**

తీసుకోవాలని జయపాల్ 2016లో ఫిర్యాదు చేస్తే, ఇన్నేళ్లయినా ఆ కేసులో తుది నివేదిక దాఖలు చేయకపోవడంపై న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో పోలీసుల పనితీరును ఉదహరిస్తూ న్యాయమూర్తి మరో ఘటనను గుర్తుచేశారు. "ఇటీవల హైకోర్టులో పనిచేసే డ్రైవర్‌పై మంగళగిరి సీఐ దాడి చేశారు. మేము జోక్యం చేసుకుని జిల్లా ఎస్పీని పిలిపించి మాట్లాడితే తప్ప కేసు నమోదు చేయలేదు. ఆ తర్వాత స్వయంగా డీజీపీతో మాట్లాడటంతో దర్యాప్తు అధికారిని నియమించి, ఆ సీఐని వీఆర్‌కు పంపారు. రాష్ట్రంలో పోలీసుల పనితీరు ఈ విధంగా ఉంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

జయపాల్ కేసులో కర్నూలు ఎస్పీ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌ను కోర్టుకు హాజరుకావాలని ఆదేశించిన తర్వాతే, ఈ నెల 14న పోలీసులు సంబంధిత కోర్టులో తుది నివేదిక దాఖలు చేశారని న్యాయమూర్తి పేర్కొన్నారు. కేసును మూసివేయాలని పోలీసులు భావిస్తే, ఆ విషయాన్ని కోర్టుకు తెలిపి, న్యాయస్థానం ఆమోదం పొందాలని సూచించారు. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేస్తూ, తుది నివేదిక కాపీని పిటిషనర్‌కు అందజేయాలని ఆదేశించారు. అదే సమయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌కు కోర్టు హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## అత్యాధ్మిక నగరంలో అన్ని వేళల మందు..?



ఈ విషయాన్ని ఎక్సైజ్ విభాగ సీఐ రామచంద్రకి ఫోన్ ద్వారా తెలియజేయగా, ఆశ్చర్యకరంగా ఆ సీఐ బార్ యజమానికే సమాచారం చేరవేసారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ బార్ యజమాని స్వయంగా సీఐకి సమాచారం ఇచ్చారని తెలుసు, అయినా తమని ఎవరూ ఏమీ చేయలేరనేసంకేతాలు ఇస్తుండటమే అబ్కారీ శాఖ అధికారులపై అనేక అనుమానాలు రేకిస్తున్నాయి., పై అధికారులకు చెప్పినా తమకేమీ కాదనే ధోరణిలో వ్యవహరిస్తున్న తీరును చూసి అక్కడి ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు.. ఈ ఘటనతో ఎక్సైజ్ అధికారుల తీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన తిరుపతిలో ఇలాంటి విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ పరిస్థితుల్లో నేరాలు, అత్యాచారాలు, మానభంగాలు పెరగడం అనివార్యమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవిత్రతను కాపాడే విధంగా ఉండాల్సిన నగరం, ఇప్పుడు రాత్రి పగలు తేడా లేకుండా మద్యం విక్రయ కేంద్రంగా మారుతున్నది. ఈ విషయం పై భక్తులు, మత సంఘాలు, స్థానికులు ఇలాంటి పరిస్థితులు కొనసాగితే, తిరుపతి నగరం భక్తి, పవిత్రతను కాపాడే దిక్కెవరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు భక్తులకు ఇబ్బందులు, నగర ప్రతిష్ఠకు నష్టం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. సమయంతో పని లేకుండా నగరంలో కొనసాగుతున్న అక్రమమద్యం అమ్మక కార్యకలాపాలు భక్తుల ప్రార్థనలకు, పుణ్యప్రయాణాలకు అంతరాయం కలిగిస్తున్నాయని, భక్తులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా మారుతున్న నగరంలో భక్తి, పవిత్రతను కాపాడడం, సాంప్రదాయ విలువలను రక్షించడం కోసం, సంబంధిత శాఖలు వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. నగరంలో భక్తి, శాంతి, పవిత్రతను కాపాడేందుకు రాష్ట్ర, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ముందు తరాలకు అత్యాధ్మిక నగరంగా ఒకప్పుడు తిరుపతి ఉండేదని చెప్పుకోవసిన పరిస్థితి వస్తుందని ప్రజలు, భక్తులు, హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## లోకేష్ @ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా కాలమానం ప్రకారం 19వ తేదీ ఉదయం 11.30 గంటల ప్రాంతంలో సిడ్నీ చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ ఆవరణలో తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు రాండ్విక్ లోని యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆధ్వర్యాన న్యూసౌత్ వేల్స్ ఎంపీలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు ఆస్ట్రేలియా స్కిల్స్ %డ% ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్ తో కలిసి TAFE NSW Ultimo క్యాంపస్ ను సందర్శిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు NSW పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు.

21వ తేదీన ఉదయం 8.30 గంటలకు పర్రమట్టలో సీఫుడ్స్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా నిర్వహించే సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా ఇండియా రిలేషన్స్ (CIAR) ఆక్వా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. 11 గంటలకు వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ (WSU)ని సందర్శించి సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, వ్యవసాయ సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2 గంటలకు న్యూసౌత్ వేల్స్ ఇన్నొవేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంథివోంగ్, స్కిల్స్, టెరిటరీ ఎడ్యుకేషన్ మంత్రి స్టీవ్ వాన్ తో సమావేశమవుతారు. 22వ తేదీన ఉదయం 9 గంటలకు గోల్డ్ కోస్ట్ సౌత్ పోర్టులోని గ్రిఫిత్ యూనివర్సిటీని సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు బ్రిస్బేన్ లో క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 3 గంటలకు క్వీన్స్ ల్యాండ్ మంత్రితో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ లో అధునాతన స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై ఆర్కిటెక్ట్ లీడర్ షిప్ టీమ్ తో భేటీ అవుతారు. 23వ తేదీ ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీ ఆఫ్ మెల్ బోర్న్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్, ఎకనమిక్ గ్రోత్ %డ% జాబ్స్ మంత్రి డానీ పియర్సన్ తో సమావేశమవుతారు. సాయంత్రం 4.30 గంటలకు యర్రా వ్యాలీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వైన్ ఇండస్ట్రీని సందర్శించి, అనంతరం ట్రెజరీ వైన్స్ ఎస్టేట్ ప్రతినిధులతో సమావేశమవుతారు. 24వ తేదీన ఉదయం 9గంటలకు మెల్ బోర్న్ లో ఆస్ట్రేలియన్ ట్రేడ్ ఇన్వెస్ట్ మెంట్ కమిషన్ ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ పై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 11.30 గంటలకు మెల్ బోర్న్ గ్రాండ్ హయత్ హోటల్ లో ఏఐబీసీ ఆధ్వర్యాన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియా క్రికెట్ గ్రౌండ్ ను సందర్శించి స్పోర్ట్స్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాలను పరిశీలిస్తారు. 24వ తేదీ రాత్రి మెల్బోర్న్ నుంచి బయలుదేరి 25వ తేదీ రాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు.

## కల్తీలకు చుక్కలు చూపిస్తాం



వైసీపీ నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు కేసులో ప్రధాన నిందితుడు జనార్ధన రావు స్పష్టం చేశాడు. జోగి రమేష్ అండతోనే ఇబ్రహీంపట్నం, మొలకలచెరువులో మద్యం కల్తీ చేసినట్లు తెలిపాడు. అదే సమయంలో జనార్ధన్ రావు తన ఇంటికొచ్చినట్లు జోగి రమేష్ కురీడా అంగీకరించాడు. కల్తీ మద్యం కేసులో వైసీపీ నేతల పాత్ర, ప్రభుత్వంపై చేసిన కుట్ర బయటపడుతుండడంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు కుట్రలు చేస్తున్నారు.

హెలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టం రాష్ట్రంలో అమలు కావడం లేదని పేర్ని నాని చెప్పడం హాస్యాస్పదం. హెలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థ 2014-19 మధ్యనే తీసుకొచ్చాం. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2019-24 మధ్య మొత్తం వ్యవస్థను నాశనం చేశారు. గత ఐదేళ్లు కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు. జగన్ రెడ్డి అరాచకం ఏ స్థాయికి చేరిందంటే.. తన కల్తీ మద్యం అమ్మకాల కోసం ఏకంగా టార్గెట్లు పెట్టి మరీ ప్రభుత్వ షాపులకు కల్తీ మద్యాన్ని తరలించారు. అలాంటి వారు కూటమిపై నిందలేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నాడో తెలియడం లేదు. రాష్ట్రంలో రూ.99 మద్యం బ్రాండ్లు ఆపేశామని చెప్పడానికి పేర్నినానికి బుద్ధి ఉందా. రాష్ట్రంలో 20శాతానికి పైగా అమ్మకాలు ఆ బ్రాండ్లే జరుగుతున్నాయనే విషయం తెలుసుకోవాలి. మద్యం షాపు నిర్వాహకులు పెట్టిన ఇండెంట్ ప్రకారమే సరఫరా జరుగుతుంది తప్ప.. గత ప్రభుత్వంలో ఉన్నట్లుగా బలవంతంగా కల్తీ బ్రాండ్లను ప్రజల నెత్తిన రుద్దే పరిస్థితి ఉండదనే విషయం పేర్ని తెలుసుకోవాలన్నారు. గత ఐదేళ్లు ఏపీలోని కల్తీ మద్యం తాగలేక పొరుగు రాష్ట్రాల నుండి మద్యాన్ని తీసుకొచ్చారు. ఫలితంగా రాష్ట్రంలో ఏపీలో మద్యం ఆదాయం పోయింది. గతంతో పోలిస్తే ప్రస్తుతం సరిహద్దు జిల్లాల్లో 40-60 శాతం అమ్మకాలు పెరిగాయి. సరిహద్దుల్లో ఒక్క బాటిల్ కూడా ఏపీకి రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇన్ని వాస్తవాలు కళ్ల ముందు కనిపిస్తున్నా.. పచ్చి అబద్దాలు చెప్పడానికి జగన్ రెడ్డి అండ్ కో సిగ్గుపడాలి. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. ప్రజల్ని భయంభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి, వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారు.

**తప్పులు చేసి...** ఆ తప్పిదాలను ప్రజల నెత్తిన రుద్దాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో మద్యం కల్తీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోము. అందుకే ఏపీ సురక్షా యాప్ తీసుకొచ్చాం. ప్రతి బాటిల్ స్కాన్ చేస్తూ.. కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షిస్తున్నాం. కల్తీపై మాట్లాడే ఏ వైసీపీ నాయకుడైనా.. చెక్ చేసుకోండి. యాప్ ఓపెన్ చేసిన రోజు నుండి లక్షలాది మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. కానీ ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. ప్రజల ఆరోగ్యమే మాకు ముఖ్యం. మీలా కల్తీని ప్రోత్సహించబోం. మద్యం కల్తీ కేసులోని నేరస్తులందరిపైనా చర్యలుంటాయి. మద్యం కేసు వెనుక వైసీపీ నేతల భారీ కుట్ర క్రమంగా బయటపడుతోంది. కల్తీ మద్యం కేసులో ఉన్న పాత్రధారులు సూత్రదారులందరికీ బుద్ధి చెప్పి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు.

## సీఎం సాబ్ ఉత్సవాలకు రండి..

జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి



**విజయవాడ, ప్రజా భూమి ప్రతినిధి :** రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హెటల్ వివాంతలో నేడు మంత్రి నాదెండ్ల అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు.

పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలి



ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత, మనం కూర్చునే ప్రదేశంలో స్వచ్ఛతను ఉద్యోగులు విధిగా పాటించటం వల్ల రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతాయన్నారు. దీనివల్ల ఆఫీసు ఆవరణలో మంచి గాలి, వెలుతురు లో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. పేపర్ రహిత విధానంలో కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని దీనివల్ల పేపర్, ప్లాస్టిక్ వాడకం తగ్గించటం వల్ల పర్యావరణహితానికి తోడ్పడిన వాళ్లమౌతామన్నారు. కార్యాలయ పరిసరాల్లో వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలను అవసరమైతే చిన్నపాటి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సాధ్యంకాని పక్షంలో తొలగించాలన్నారు. వినియోగంలో లేని పాత కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఈ-వేస్ట్ ను శాస్త్రీయ పద్దతిలో తొలగించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరి స్థాయిలో వారు ఆలోచన చేసి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర వైపు పయనించాలని సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలియజేశారు. అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజూ కొంత సమయం కేటాయిస్తానని .... మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ వైపుగా తీర్చిదిద్దేలా నా వంతు కృషి చేస్తానని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత కార్యక్రమంలో అదనపు సంచాలకులు ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, చీఫ్ ఇన్ ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన్, డిప్యూటి డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, డీ. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్వీ మోహనరావు, వీరభద్రరావు, తిరుపాల్, డిప్యూటీ ఇన్ పర్మేషన్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఏఏవో నాగరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రానున్న 3 రోజులు వానలు

అలాగే.. దక్షిణ అండమాన్ సముద్రానికి ఆనుకుని ఉన్న ఆగేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. దీని ప్రభావంతో, 2025 అక్టోబర్ 24 నాటికి ఆగేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉంది. అంతేకాకుండా.. ఆంధ్రప్రదేశ్, యానాం మీదుగా దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం :** శని వారం, ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :** శనివారం, ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**రాయలసీమ :** శనివారం, ఆదివారం, సోమవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

## కూటమి నేతల కిరాతకాలపై రేపు వైసిపి వీడియో

అధికారమే పరమావధిగా ప్రజల ప్రాణాల్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గాలికి వదిలేశారని మండిపడ్డారు. వీడియో చూసి.. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని కోరుతున్నానని పేర్ని నాని పేర్కొన్నారు.

నాని

# స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యకర జీవన ప్రయాణం

**- హరిత విస్తీర్ణం పెంచడంలో చేయీచేయీ కలుపుదాం**
**- పునరుత్పాదక ఇంధన వనరులకు ప్రాధాన్యమిద్దాం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: స్వచ్ఛమైన గాలితో మనం ఆరోగ్యకరంగా జీవన ప్రయాణం కొనసాగించవచ్చని.. ఆరోగ్య ఆంధ్ర దిశగా అడుగులు వేస్తూ కాలుష్య కట్టడికి సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు.అక్టోబర్ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరువూరు మండలం, లక్ష్మీపురం గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం స్థానిక రైతులకు కిలో రూ. 10కే వర్మీ కంపోస్టును అందజేశారు. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అంగన్వాడీ, వైద్య ఆరోగ్య శాఖ, పీఎం సూర్యఘర్ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర @ 2047 సాకారానికి ముందడుగుగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రకు కృషిచేయాల్సిన అవసరముందని.. ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించడం, విస్తృతంగా మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించడం, పరిశ్రమల్లో కాలుష్యాన్ని తగ్గించే విధానాలను అనుసరించడం, పంట అవశేషాల్ని కాల్చ కుండా నివారించడం వంటివి పాటించాలని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఈ రోజు క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి) ఇతివృత్తంతో కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. మన దైనందిన జీవితంలో పర్యావరణ హిత మార్గాలను అనుసరించడం ద్వారా మన భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అత్యంత విలువైన బహుమతిగా అందిద్దామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**పర్యావరణహిత దీపావళిని జరుపుకుందాం: కొలిక పూడి శ్రీనివాసరావు**

పర్యావరణ పరిరక్షణకు, మానవ ఆరోగ్యానికి రెండింటికీ స్వచ్ఛమైన గాలి అత్యంత అవసరమని.. కాలుష్యాన్ని కట్టడి చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసర ముందన్నారు. గాలి కాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలతో పాటు వివిధ అనారోగ్య సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా పర్యావరణహితంగా దీపావళి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకుందామని, నిత్య జీవితంలో పర్యావరణ హిత విధానాలను అనుసరిద్దామని శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం అనుసంధానంతో గృహ కంపోస్టు పిట్‌తో పాటు ఇంకుడు గుంతల పనులను ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయంపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ-బైక్, సైకిళ్ల ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. గ్రీన్ అంబాసిడర్లతో పాటు తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా ఇస్తూ వ్యర్థాల నిర్వహణలో కీలక భాగస్వాములవుతున్న మహిళలను ప్రశంసా పత్రాల తో సత్కరించారు. కార్యక్ర మంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, ఎంపీపీ జి.భారతి, గ్రామ సర్పంచ్ జి.శ్రీనివాసరావు, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డీపీవో పి. లావణ్య కుమారి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, గ్రామ పెద్దలు ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## జియో డిటెక్ అసెట్ తో కచ్చితమైన మ్యాప్ లు

| | | |
|---|---|---|
| స్టాండర్డ్ బెంచ్ మార్కులను(ఎస్ బి ఎం) సర్వే ఆఫ్ ఇండియా పరిరక్షించడం అభినంద | నీయం రాష్ట్రంలో పునరుద్ధరించిన తొలి ఎస్ బి ఎం గా ఎన్టీఆర్ | కలెక్టరేట్లోని 1910 నాటి జియోడెటిక్ అసెట్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ |

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: పటాల (మ్యాపుల) తయారీకి, సర్వేకు అత్యంత కీలకమైన స్టాండర్డ్ బెంచ్ మార్కులను సర్వే ఆఫ్ ఇండియా పరిరక్షించడం అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. కలెక్టరేట్లోని 1910 నాటి స్టాండర్డ్ బెంచ్ మార్క్ పునరుద్ధరణ శిలాఫలకాన్ని సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడా తో కలసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... రాష్ట్రంలో స్టాండర్డ్ బెంచ్ మార్కులు(ఎస్ బి ఎం) 89, బెంచ్ మార్కులు (బి ఎం) వేయికి పైగా ఉన్నాయని, కలెక్టరేట్లోని 1910 నాటి స్టాండర్డ్ బెంచ్ మార్కును సర్వే ఆఫ్ ఇండియా మొట్టమొదటిగా పునరుద్ధరించిందని చెప్పారు. ఈ బెంచ్ మార్కుల సహాయంతో అత్యంత కచ్చితత్వంతో (పొజిషన్) స్థానాన్ని చెప్పవచ్చని అన్నారు. సర్వేకు, మ్యాపుల రూపకల్పనకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి, శాస్త్ర పరిశోధనకు ఈ బెంచ్ మార్కులు దోహదం చేస్తాయని, విపత్తు నిర్వహణలో వీటి పాత్ర కీలకమని అన్నారు. మైదాన ప్రాంతాల్లోని బెంచ్ మార్కులే కాక ఎత్తయిన కొండలపై గల బెంచ్ మార్కులను కూడా సర్వే ఆఫ్ ఇండియా పరిరక్షిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడ మాట్లాడుతూ.... జియోడెటిక్ రిజిస్టర్(geodetic register)ను రూపొందిస్తున్నామని, ఎన్టీఆర్ జిల్లాలోని బెంచ్ మార్కుల సమాచారంతో కూడిన ఈ రిజిస్టర్ ను త్వరలో జిల్లా యంత్రాంగానికి అందజేస్తామని చెప్పారు. సర్వేకు, మ్యాపులకు అత్యంత కీలకమైన ఈ బెంచ్ మార్కులు బ్రిటిష్ హయాంలో ఏర్పాటు చేశారని వీటిని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. దీనికై మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎల్ ఓ వై.మోహన్ రావు, సర్వే ఇన్స్పెక్టర్ ఏ.జగన్మోహన్, సర్వే ఆఫ్ ఇండియా ఆఫీసర్లు సమీరుద్దీన్ ఖాన్, పి. నిత్యానందం పాల్గొన్నారు

## జీఎస్టీ సంస్కరణలతో వాహన రంగానికి ఉత్తేజం

**- డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రయాణికుల రవాణా వాహనాలు, వస్తువుల రవాణా వాహనాలకు 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందని.. దీంతో తక్కువ ధరలకే వాహనాలు లభిస్తున్నాయని, గతంతో పోల్చితే సొమ్ము ఆదా అవుతోందని డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం అన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన బైక్స్ స్టాల్‌ను డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్లపై 12 శాతం జీఎస్టీ ఉండగా అది నేడు 5 శాతానికి తగ్గిందన్నారు. రవాణా వాహనాల విడిభాగాలు, ఉపకరణాలు (టైర్లు, విడిభాగాలు, ఉపకరణాలు)పై 28 శాతం ఉన్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందన్నారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలపై అవగాహన కల్పించేదుందుకు ర్యాలీలు, షాపింగ్ ఉత్సవాలు వంటివి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అలీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి. ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెలలో మూడవ శనివారం ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని శుభ్రం చేస్తాం..

**అధికారులందరూ భాగస్వామ్యం కావాలి:జిల్లా కలెక్టర్**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:



స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలలో మూడవ శనివారం ఒక ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు.శనివారం ఉదయం ఆయన నగరంలోని జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యాలయ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం ఆయన పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో తిరుగుతూ బలహీనంగా ఉన్న భవనాన్ని పరిశీలించారు. పశువులతో పాటు పెంపుడు కుక్కలకు అందిస్తున్న వైద్య సేవలను ఆ శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) అనే ఇతివృత్తంతో ఈ నెలకు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నగరంలో కాలుష్య రహిత వాయువు లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా 5కె సైక్లోథాన్ అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించామన్నారు. పెట్రోల్, డీజిల్ చమురు ఆధారిత వాహనాలకు బదులుగా సైకిల్ వినియోగించడం ద్వారా వాయు కాలుష్యం తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. దీనితోపాటు థర్మల్ పవర్ విద్యుత్కు బదులుగా సౌర శక్తి విద్యుత్ ను వినియోగించాలని, ప్రయాణాలకు విద్యుత్ వాహనాలు, ప్రజారవాణాను వినియోగించాలని తద్వారా వాయు కాలుష్యంను తగ్గించడంలో తమ వంతు కృషి చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కు ప్రతి ఉద్యోగి సైకిల్ లేదా కాలినడకన విధులకు హాజరు కావాలని, నగరం బయట నుంచి వచ్చే వారు కార్లు లేదా ద్విచక్ర వాహనాలను షేర్ చేసుకుని రావాలని ఆదేశాలు ఇచ్చామని, తద్వారా వాయు కాలుష్యం తగ్గేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా నేడు పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో శుభ్రం చేసిన రీతిలో ఇకనుండి ప్రతి నెలలో మూడవ శనివారం ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంచుకుని, ఇతర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి శుభ్రం చేసే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు.

కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, హౌసింగ్ ఇంచార్జ్ పిడి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మీ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు తదితర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ధాన్యం సేకరణ

**-రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనలు**

విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి




రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో శనివారం మంత్రి అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ సంయుక్తంగా నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గన్ని బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గన్ని బ్యాగ్స్ సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక ఎస్ ఓ పి విడుదల చేస్తామని తెలిపారు.పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులను మంత్రి తెలిపారు.. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సి ఐ కు 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు.గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం "ఫార్మర్ ఫ్రెండ్లీ" విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు.రైతులు సులభంగా వాట్సాప్‌లో "హాయ్ " పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుండి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు.ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ , సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండి & ఎఫ్ సి ఐ ఢిల్లీ రావు వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సి ఐ జి ఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్ టి జి ఎస్ సీఈఓ ప్రసంగించారు.కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డి ఎం లు, డి ఎస్ ఓ లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## వాయు, శబ్ద కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి

**కలెక్టర్ డీకే బాలాజీ**



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: అవసరం మేరకే వాహనాలు ఉపయోగించి, వాయు, శబ్ద కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాయు, శబ్ద కాలుష్య రహిత సమాజం నిర్మాణంపై శనివారం ఉదయం ఆయన మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ నుండి కోనేరు సెంటర్ మీదుగా మూడు సంభాల సెంటర్ వరకు అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన సైకిల్ తొక్కుతూ నగర పౌరులకు అవగాహన కల్పించారు. నగరంలో మూడు స్థంబాల సెంటర్ వద్దకు చేరుకుని అందరి చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ప్రతి ఒక్కరీ దగ్గర సొంత వాహనాలు ఉండేవి కావని, దగ్గరి ప్రాంతాలకు సైకిల్ లేదా కాలినడకన వెళ్లేవారని, దీనివల్ల మంచి ఆరోగ్యం పొందడంతో పాటు వాయు, శబ్ద కాలుష్యం లేకపోవడం వల్ల ప్రకృతికి ఎంతో మేలు జరిగిందని నాటి పరిస్థితులను ఆయన వివరించారు. ప్రస్తుత రోజుల్లో వాహనాల వినియోగం రోజురోజుకు పెరిగి, వాయు, శబ్ద కాలుష్యం పెరిగిపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. దానికి తోడు ఏసీలు, రిఫ్రిజిరేటర్ల వినియోగం పెరగడంతో అధిక విద్యుత్ వినియోగం పెరగడం వెరసి ఏసీలు, ఫ్రిజ్ ల నుంచి ఓజోన్ పొర క్షీణత, గ్లోబల్ వార్మింగ్‌కు కారణమయ్యే గ్రీన్‌హౌస్ వాయువుల విడుదల వల్ల పర్యావరణ హాని కలుగుతుందని వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ పెట్రోల్, డీజిల్ వంటి చమురు ఆధారిత వాహనాల వినియోగాన్ని తగ్గించి విద్యుత్ వాహనాల వైపు ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

**అన్న క్యాంటీన్లో అల్పాహారం తీసుకున్న జిల్లా కలెక్టర్..**

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో శనివారం ఉదయం సైకిల్ ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను సందర్శించి స్వయంగా అల్పాహారం తీసుకున్నారు. క్యాంటీన్లో అల్పాహార నాణ్యతను పరిశీలించేందుకు ఆయన టోకెన్ తీసుకుని ప్రజలతో కలిసి తిన్నారు.కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, హౌసింగ్ ఇంచార్జ్ పిడి విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మీ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు తదితర జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న సామినేని ఉదయభాను



ప్రజాభూమి ప్రతినిధి,జగ్గయ్యపేట

జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్జీఎస్ కాలేజీ ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీ విజయ దుర్గ ఫైర్ వర్క్స్ దీపావళి బాణాసంచా దుకాణాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సందర్శించారు. ఈ సందర్భంగా పూజ కార్యక్రమాలను నిర్వహించి లాంచనంగా షాపును ప్రారంభించారు.గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని జగ్గయ్య పేట పట్టణంలోని కోదాడ రోడ్డులో జాగృతి అపార్ట్మెంట్లో నెల్లూరు శ్రీనివాసరావుకు చెందిన నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో సామినేని ఉదయభాను పాల్గొని శ్రీనివాస రావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జోగి రమేష్ ని కలిసిన తన్నీరు నాగేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి,జగ్గయ్యపేట

మాజీ మంత్రివర్యులు మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ ని, వారి కుమారుడు జోగి రాజీవ్ ని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కలశారు. ఇటీవల జరుగుతున్న ఘటనలు తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ఎం.పీ.పీ సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు బైరబోయిన బాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కీసర లోకేష్, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ వాయువులే ఆరోగ్యానికి సంరక్షించే కవచాలు: బడేటి చంటి

ప్రజాభూమి - ఏలూరు





స్వచ్ఛ వాయువులే ఆరోగ్యాన్ని సంరక్షించే కవచాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభివర్ణించారు. పర్యావరణ హితాన్ని కాంక్షించే ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని సూచించారు. ఏలూరు 20వ డివిజన్ నరసింహారావు పేటలో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినెలలో వచ్చే మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో ఈ నెలలో క్లీన్ ఎయిర్ అనే థీమ్‌ను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం క్లీన్ ఎయిర్ థీమ్‌పై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే, మేయర్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పరిశుభ్రతా సూత్రాలను పాటించేందుకు ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. దానిలో భాగంగానే మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని సూచించారు. పచ్చని చెట్లే స్వచ్ఛ వాయువులను అందిస్తాయని, తద్వారా వ్యాధుల బారినపడే పరిస్థితులకు అడ్డుకట్ట పడుతుందని, వర్షపాతం పెరిగితే దానివల్ల కూడా వాయుకాలుష్యం తగ్గుముఖం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏలూరును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమన్నారు. ప్రజల బాధ్యతాయుతమైన భాగ స్వామ్యంతోనే వాయుకా లుష్యం నివారణ సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. కార్య క్రమంలో ఏపి మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటి మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవానీ, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, జనసేన నాయకులు నారా శేషు, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వర రావు, టిఎన్టియుసి నాయకులు కోలపల్లి ఉమాశంకర్, ప్రభుత్వాసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ రావి గోపాల కృష్ణయ్య, నగర ప్రముఖులు పాలడుగు రాజేంద్ర ప్రసాద్, గూడూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

### గత ప్రభుత్వంలో ఇంటి స్థలాలు పొందిన వారు ఇల్లు కట్ట వలసిందే

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఇతరులకు అమ్మినట్లయితే కొనుగోలు చేసిన వారు నష్టపోవాల్సిందే డిసెంబర్ నాటికి ఇంటి నిర్మాణాలు ప్రారంభించక పోతేమీకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు రద్దు చేస్తాం జంగారెడ్డిగూడెం తాసిల్దార్ మండలం లక్కవరంలో గత ప్రభుత్వంలో ఇంటి స్థలాలు తీసుకుని ఇంటి నిర్మాణం చేయకుండా వదిలేసిన వారు డిసెంబర్ నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి లేదంటే పంచాయతీ తీర్మానం తో ఇంటి స్థలాలు రద్దు అవుతాయని జంగారెడ్డిగూడెం తాసిల్దారు స్లీవ జోజి లక్కవరం మేజర్ పంచాయతీ దగ్గర ఏర్పాటు చేసిన గ్రామసభలో లబ్ధిదారులతో మాట్లాడారు కొంతమంది ఇంటి స్థలాలు తీసుకుని వాటిని ఇతరులకు విక్రయిస్తున్నారని అలా ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఇతరులకు అమ్మినట్లు అయితే వాటిని కొనుగోలు చేసుకున్న వారు నష్టపోవాల్సిందేనని ఎమ్మార్వో అన్నారు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో తక్షణమే ఇంటి నిర్మాణం చేసుకోవాలని హౌసింగ్ అధికారులు తెలియజేశారు అలా నిర్మాణాలు చేసినప్పుడే ఆ కాలనీకి అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు కూటమి నాయకులు మండల అధికారులు పాల్గొన్నారు.



## వృద్ధులకు నిత్యావసరాలు అందచేత

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నడవలేని స్థితిలో ఉన్న వృద్ధ దంపతులకు 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అంద చేయడం జరిగింది ఈ సంద ర్భంగా డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు అమృతల రంగా అధ్యక్షులు నేలపోలు ప్రభాకర్రావులు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం గౌరీశంకరపురం ఎంపీపీ పాఠశాల దగ్గరలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న చిటికెన సత్యనారాయణ వృద్ధ దంపతులు ఇద్దరూ నడవలేని స్థితిలో ఇబ్బంది పడుతున్నారు సత్యనారాయణ కాలికి గాయం కాగా భార్య నడుం విరిగి ఇద్దరూ నడవలేని స్థితిలో కాలం గడుపుతున్నారు పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ కెఎస్ శంకర్రావు ద్వారా వృద్ధ దంపతుల దీన స్థితి తెలుసుకున్న డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు స్పందించారు దాతలు బాలాజీ నగర్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగరాజు 25 కిలోల బియ్యం కూరగాయల వ్యాపారి లక్ష్మణ్ ల సహకారం తో నిత్యవసర సరుకులు అందచేశామని తెలిపారు అలాగే బాధితులు నడవలేని స్థితిలో ఉన్నందున మూడు చక్రాల సైకిల్ సమకూర్చడానికి దాతలు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణరావు పఠాన్ బాజీ ఉపాధ్యక్షులు ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రత పై స్వచ్ఛందంగా చొరవ చూపాలి



దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:

తమ ఇంటితోపాటు వీధులు, గ్రామాలు, రాష్ట్రం దేశం కూడా శుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్క పౌరుడు చెత్త తొలగింపు, పరిసరాల పరిశుభ్రత అంశాల్లో స్వచ్ఛందంగా చొరవ చూపాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో జరిగిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని స్వయంగా గ్రామంలోని పరిసరాలను వీధులను శుభ్రం చేస్తూ ఆదర్శంగా నిలిచారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గం లో ఎంతో చిత్తశుద్ధితో నిర్వహించడం జరుగుతుందని, గ్రామాల్లో సైతం స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగస్వామ్యం అయ్యి తమ తమ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు స్వచ్ఛందంగా పాలుపంచుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు , వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఐటిడిఏ అవార్డు గెలుచుకున్న కె ఆర్ పురం ఐటిడిఎ




ప్రజాభూమి, బుట్టాయగూడెం

కోట రామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) రాష్ట్రంలోనే ఉత్తమ ఐటిడిఏ గా కేంద్ర ప్రభుత్వ అవార్డును గెలుచుకుంది. కె. ఆర్. పురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కె. రాములు నాయక్ తెలిపిన సమాచారం ప్రకారంఅక్టోబర్ 17న న్యూ ఢిల్లీలో నిర్వహించిన “ఆది కర్మయోగి జాతీయ సమావేశం” లో కె.ఆర్.పురం ఐటిడిఏ తరపున ప్రాజెక్ట్ అధికారి కె.రాములు నాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశంలో ఉత్తమ ప్రతిభ పాటవాలు కనబరిచిన వివిధ రాష్ట్రాలు, జిల్లాలు, ఐటిడిఏ లకు, జాతీయ అవార్డులు ప్రదానం చేసినట్లు తెలిపారు. ధాత్రి అభ జనభాగిదారి అభియాన్ కార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు గాను కె.ఆర్.పురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తమ ఐటిడిఏ అవార్డు లభించినట్లు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రాజెక్ట్ అధికారి కె రాములు నాయక్ ఢిల్లీలో స్వీకరించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్ మాట్లాడుతూ, ఈ విజయానికి ఐటిడిఏ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఐటిడిఏ సిబ్బంది అందించిన సహకారమే కారణమని చెప్పారు. ఐటిడిఏ పి వో రాములు నాయక్ నేతృత్వంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డును పొందడం తమకంతో గర్వకారణంగా ఉందని ఎంపీడీవోలు, ఐటిడిఏ సిబ్బంది తెలిపారు.

## ధన త్రయోదశి సందర్భంగా వైద్య నారాయణ దన్వంతరి జయంతి



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘ ఆధ్వర్యంలో కమిటీ హాల్ నందు దన్వంతరి స్వామి వారికి పూజా కార్యక్రమాలు జరిపించి నాయి బ్రాహ్మణ సోదరులందరూ విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారునాయి బ్రాహ్మణ సేవా సంఘం చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు చిప్పాడ నర సింహారావు మాట్లాడుతూధన త్రయోదశి నాడు ధన్వంతరి జయంతి జరుపుకోవడం మా పూర్వీకుల నుంచి ఆనవైతిగా వస్తుందని మా కులదైవంగా భావిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తాడి శీను వల్లూరి వెంకట్ ఎల్లా శ్రీను పుప్పాల కృష్ణ మల్లవరపు నాగ పోసు కొప్పుల రామకృష్ణ నడింపల్లి బంగారు నాగుశిలరపు ప్రశాంత్ గోవాడ అప్పారావు కృతి వంటి ఈశ్వరరావు దోమడ వినోద్ బాలు పందిరి సత్యనారాయణ అగర్తి శ్రీను కడియం వెంకన్న వెంకట చలం పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## కళాశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం శుభ పరిణామం

ప్రజా భూమి, కామవరపుకోట



స్థానిక కామవరపుకోట ప్రభుత్వం డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావడం శుభ పరిణామం అని కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా కామవరపు కోట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబానికి చెందిన చిరు వ్యాపారి సిరిగినేటి తారక శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ జనసేన నాయకులు మున్నంగి శ్రీను, సి పి డి సి మెంబర్ వీరమల్ల మధుసూదన్ చే కళాశాల గ్రంధాలయానికి 10 కుర్చీలతో పాటు 8 మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు తో పాటు అధ్యాపక సిబ్బంది దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు , ఐ.క్యూ.ఎ.సి కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, సి.పి.డి.సి మెంబర్ శ్రీ వి. మధుసూదన్, సోషల్ వర్కర్ శ్రీను మున్నంగి, అధ్యాపకులు ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడుకొండలు ఎం విజయ కృష్ణ తో పాటు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కలవర్టు నిర్మాణం చేపట్టి ప్రాణాలు నిలబెట్టండి

### ఏళ్ల తరబడి సమస్యగా మారిన వంతెన

### కల్వర్టు నిర్మాణం చేపట్టకపోతే ఆందోళన చేస్తాం



ప్రజా భూమి, జీలుగుమిల్లి

వంక వారి గూడెం గ్రామ సమీపంలో ఉన్న వంతెన కొట్టుకుపోవటంతో అనేక సంవత్సరాల నుంచి వంక వారి గూడెం గ్రామపంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలి. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యే సిరి బాలరాజు వెంటనే స్పందించి కాలవపై వంతెన నిర్మాణం చేయటానికి కృషి చేయాలని ప్రజలు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఈరోజు కూడా మోటర్ బైక్ కాలువలోకి దూసుకు వెళ్ళింది. పెద్ద ప్రమాదం తప్పింది. జీలుగుమిల్లి నుంచి వచ్చే ప్రజలంతా ఈ వంతెన దగ్గర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వెంటనే వంతెన సాంక్షన్ చేసి నిర్మాణం చేపట్టాలి లేని పక్షంలో ప్రజల్ని సమీకరించి ఆందోళన చేపడుతాం సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి తెల్లం దుర్గారావు అన్నారు.

## జీసస్ స్కూల్లో ఘనంగా దీపావళి వేడుకలు

ప్రజాభూమి, కామవరపుకోట





ఏలూరు జిల్లా కామవరపు కోట మండలం తడికలపూడి లోని జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు దీపావళి వేడుకలు సాంప్రదాయ పద్ధకంగా నిర్వహించారు . ఈ సందర్భంగా తెలుగు మాస్టారు రత్తయ్య మాట్లాడుతూ దీపావళి వరుస అని. శ్రీకృష్ణుడి చేతిలో రాక్షసుడు నరకాసురుడు ఓడిపోయిన తరువాత ఆనాటి ప్రజలు సంబరాలు జరుపుకున్నారని, ఆరోజు అమావాస్య కావడంతో చీకటిని పారద్రోలటానికి దీపాలు వెలిగించారని , బాణసంచా కాల్చి పండుగ చేసుకున్నారని అందుకు దీపావళి చేసుకుంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ రాంబాబు , సుధా రాణి , ప్రిన్సిపాల్ యోహాను బాబు , మణికుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధన త్రయోదశి సందర్భంగా వైద్య నారాయణ దన్వంతరి జయంతి



ప్రజాభూమి, కామవరపుకోట

కామవరపు కోట నాయి బ్రాహ్మణ సేవా సంఘ ఆధ్వర్యంలో కామవరపుకోట లో ర్యాలీ చేసి కమిటీ హాల్ నందు, నాయి బ్రాహ్మణ ఆరాధ్య దైవం.దన్వంతరి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహింప చేశారు. నాయి బ్రాహ్మణ సోదరులందరూ విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ప్రెసిడెంట్ చెడే నాగరాజు మాట్లాడుతూ ధన త్రయోదశి రోజు ధన్వంతరి నారాయణ స్వామివారిని పూజించుకోవడం జరుగుతుందని కామవరపుకోట నాయి బ్రాహ్మణ సంఘ పెద్దలు మహిళలు సభ్యులు సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిమాణం అన్నారు .

## మ్యాజిక్ షో లో బాషాకు అరుదైన గౌరవం



### పట్నానికి చెందిన వ్యక్తికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

హైదరాబాద్ చిక్కడపల్లిలో త్యాగరాయ గానసభ మందిరంలో జరిగిన తెలుగు వెలుగు సాహితీవేదిక వారు నిర్వహించిన మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సందర్భంగా అంతర్జాతీయ తెలుగు భాషా సాహితి సంస్కృతిక ఉత్సవాలలో భాగంగా ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం కి చెందిన బాషా మ్యాజిక్ స్టార్ కి మ్యాజిక్ షో రంగం లో కృషి చేసినందుకు హృదయపూర్వక గా అభినందిస్తూ తెలుగు వెలుగు అంతర్జాతీయ మహానంది జాతీయ పురస్కారం ఈ సంవత్సరం గాను బహుకరించడ మైనది ఈ అవార్డును తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులభరణం కృష్ణ మోహన్ రావు ప్రముఖ జ్యోతిష్య నిపుణులు దైవజ్ఞ శర్మ తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి అందించారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత షేక్ బాషా మ్యాజిక్ భాష మాట్లాడుతూ మా కుటుంబం గతంలో రోడ్డు పక్కన గారడీ చేస్తూ పొట్ట పోసుకునే వాళ్ళమని గారడి తోపాటు మా పెద్దలు మ్యాజిక్ షో కూడా చేసేవారు ఇవి రోడ్డు పక్కన చేయటం వలన మమ్మలను చిన్నచూపు చూసేవాళ్ళు ఇది గమనించి నేను గారడీ ఆట ను వదిలి అందులోని మ్యాజిక్ షో లో కిటుకులను నేర్చుకొని గత 16 సంవత్సరాల నుంచి జంగారెడ్డిగూడెం చుట్టుపక్కల మరియు ఎక్కడైనా వివాహది శుభకార్యాలలో మ్యాజిక్ షో ఇవ్వడం జరుగుతుంది ఇది గమనించి పై సంస్థ వారు నాకు 2025వ సంవత్సరానికి మహానంది అవార్డు ఇచ్చి గౌరవించడం జరిగింది ఈ సందర్భంగా తెలుగు వెలుగు సాహితీవేదిక వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అని బాషా అన్నారు.

## కూటమి ప్రభుత్వం ఎంతో నిబద్ధతో షాప్ డైరెక్టర్ గా నియమించింది




ప్రజా భూమి, జీలుగుమిల్లి

కూటమి ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్గా జగదీశ్వరి నియమించడం ఎంతో శుభ పరిమాణం అని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి గారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆమెకు పూలబొకే తో శుభాకాంక్షలు తెలియజేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు . పలువురికి క్రీడా కిట్లను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ “శాప్ డైరెక్టర్గా జగదీశ్వరి గారు క్రీడా రంగ అభివృద్ధికి కృషి చేస్తూ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని,గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల ప్రోత్సాహానికి ఆమె చేస్తున్న కృషి ప్రశంసనీయమైందన్నారు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నతస్థాయిలో సేవలు అందించాలనే ఆకాంక్షతో ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిస్థితులు బట్టి ప్రజల ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది

**జనసేన పార్టీ అధ్యక్షులు ఎం యుగంధర్**

ప్రజాభూమి కుక్కునూరు



కలుషితం లేని వాతావరణంలో ఉన్నప్పుడే ప్రజలందరూ ఆరోగ్యమంతులుగా ఉంటా రని అలా ఉండాలంటే ప్రతి ఒక్కరూ స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించాలని కుక్కునూరు జనసేన పార్టీ మండల అధ్యక్షులు మొలిశెట్టి యుగంధర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం అనేది ప్రతినెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామ గ్రామాన నిర్వహించాలని దీని వలన ప్రతి ఇంటి వద్ద చెట్టులు నాటడం పరిశుభ్ర కార్యక్రమాలు నిర్వహించటం పొల్యూషన్ రహిత కార్యక్రమాలు పాటించటం ప్రజల ఆరోగ్యంగా ఉండాలంటే ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు ప్రతినెల ప్రభుత్వ నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ప్రజలు ఆరోగ్యవంతల గా ఉండేందుకు ప్రతినెల కాలుష్య నివారణకు ఒక్కొక్క కార్యక్రమం నిర్వహిస్తున్నారు అందులో భాగంగానే ఈనెల క్లీన్ హెయిర థీమ్ ను నిర్దేశించారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన గాలి కావాలంటే మొక్కల నాటాలని దాని ద్వారా ప్రకృతి ద్వారా పరిశుభ్రమైన వాతా వరణం నెలకొంటుందని అన్నారు పరిశుభ్రత సూత్రాలను పాటించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దలు కావాలని పిలుపునిచ్చారు దీనిలో భాగంగా క్లీన్ హెయిర్ థీమ్ పై ప్రజలతో ప్రతిజ్ఞ చేయిం చారు ఈ కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛంద స్వర్ణాంధ్రగా తీర్చిదిద్ది రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు స్థానికులు పాల్గొన్నారు.




# తిరుమల తరహాలో వైభవంగా ముగిసిన వాడపల్లి బ్రహ్మోత్సవాలు

**భక్తులకు ఆధ్యాత్మికానందం అందించిన ఉత్సవాలు**
**వాడపల్లి అభివృద్ధిలో భాగస్వామ్యం నా అదృష్టం**
**సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**
**దర్శనానికి రావాలి అని కోరుతా: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి

ఆత్రేయపురం - కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం పూర్ణాహుతి, చక్రస్నానం కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమాల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. యువనాయకులు బండారు సంజీవ్, సచిన్ లు సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ సంవత్సరం బ్రహ్మోత్సవాలు గత సంవత్సరాల కంటే ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయన్నారు. పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయని. తిరుమల తరహాలో నిర్వహించిన వాహనసేవలు భక్తులకు అద్భుతమైన ఆధ్యాత్మికానందాన్ని అందించాయన్నారు.

అలాగే వాడపల్లి అభివృద్ధి స్వామివారి సంకల్పంతోనే సాధ్యమైందని, ఈ అభివృద్ధిలో భాగస్వామిని కావడం నా అదృష్టంగా భావిస్తున్నారు. తిరుమల తరహాలో వాడపల్లి అభివృద్ధి చెందే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, మరి కొన్ని సంవత్సరాల్లో వాడపల్లి మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తాము," అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను వాడపల్లికి విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని కోరడం జరుగుతుందని బండారు సత్యానందరావు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో అహర్నిశలు శ్రమించిన దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, ఆలయ అర్చకులు, సిబ్బంది సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. వాడపల్లి ఆలయం తిరుమల తరువాత భక్తుల ప్రాధాన్యత పొందుతున్నదని, భవిష్యత్తులో మరింత సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.

## తగ్గిన జీఎస్టీపై రవాణాశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాభూమి.ప్రతినిధి జగ్గంపేట



కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం జగ్గంపేటలో అవగాహన ర్యా లీ నిర్వహించారు. కాకినాడ రవాణాశాఖ ఇన్ స్పెక్టర్ కాశీవిశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్గంపేటలోని అన్ని ద్విచక్ర వాహనాల షోరూం యాజమాన్యం, సిబ్బందితో కలిసి తగ్గిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించారు. జగ్గంపేట శ్రీ వినాయక మోటార్స్ హీరో షోరూం నుండి మెయిన్ రోడ్డు వరకు ఈ ర్యాలీ జరిగింది. ద్విచక్ర వాహనాలపై గతంలో ఎంతమేర జీఎస్టీ ఉండేది, ప్రస్తుతం ఎంత జీఎస్టీ తగ్గిందనే దానిపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హీరో షో రూం వెలమర్తి సూర్య చంద్రరమేష్, నక్కిన దొర బాబు, హోండా షో రూం రొంగల వెంకటరమ ణ, సుజుకి పి.శ్రీనివాస్, టీవీఎస్ శ్రీధర్, బజాజ్ రామకృష్ణ, లంక వసంత్, గెద్ద దుర్గాప్రసాద్, స్వామి, రాము, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విద్యాకమిటీ చైర్మన్ నందం జన్మదిన వేడుకలు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి

రావులపాలెం - రావులపాలెం ఎస్ వి ఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నందం వీరవెంకట సత్యనారాయణ జన్మదిన వేడుకలను శనివారం రావులపాలెంలోని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎమ్ జానకీ దేవి. ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నందంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి దుస్సాలతో సత్కరించారు. విద్యార్థుల భవిష్యత్తుపై ఆయన చూపిస్తున్న శ్రద్ధ పాఠశాల అభివృద్ధికి వీర వెంకట సత్యనారాయణ చేస్తున్న కృషిని అందిస్తున్న సేవలకు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయన్ని అభినందించారు. చైర్మన్ నందం చేతులు మీదుగా విద్యార్థులకు స్విట్స్, పండ్లును అందజేశారు. అనంతరం ఎమ్ ఈఓ కార్యాలయం వద్ద ఎమ్ ఈఓలు ఆర్ నాగకుమార్. బి. శ్రీనివాస్ రాజు, ఎస్ ఎమ్ సి చైర్మన్ కె సోమేశ్, జనిపిరెడ్డి తాతరావు, ప్రజా సేవకుడు గంద్రోతు దుర్గాసురేష్ పలువురు సమక్షంలో ఏర్పాటు చేసిన బర్తడ్ కేక్ ను నందం చేతులు మీదుగా కట్ చేశారు. అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజంలో మానవత్వం కలిగిన సత్యనారాయణ ఇటువంటి పుట్టినరోజులు కుటుంబ సభ్యులతో ఆత్మీయులతో కలిసి మరెన్నో జరుపుకోవాలని, ఎంచుకున్న రంగాల్లో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు.






## రామానుజన్ జీవితం నేటి విద్యార్థులకు స్ఫూర్తి దాయకం

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

విరుద్ధ భావాల, పరిస్థితుల సన్నివేశాల, సంగమ ప్రమేయం రామానుజన్ అని గణిత సేవా సంస్థ రామానుజన్ గణిత అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె వి వి సత్యనారాయణ అన్నారు .స్థానిక రామానుజన్ గణిత అకాడమీలో రాజమండ్రి కందుకూరి రాజ్యలక్ష్మి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు రామానుజన్ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంతమంది విద్యార్థులు గణితోత్సాహంతో రామానుజన్ కృషిని అధ్యయనం చేస్తున్నారో ముఖ్య మని కళాశాల అధ్యాపకులు ఎం వీర్రా జు ఎమ్మెస్ చక్రవర్తి, బి భువనే శ్వరి తదితరులు ప్రసంగించారు. అకాడమీ దేశ వ్యాప్తంగా చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి విద్యార్థి గణిత దృక్పథంతో గణిత శాస్త్రవేత్తల జీవితాలు చక్కగా అధ్యయనం చేయాలని సూచించారు. కళాశాల విద్యార్థులు స్వయం కృషితో పరిశోధన, పరిశీలన భావంతో గణిత శాస్త్రాన్ని ఉన్నత రీతిలో సాధించవలసిన అవసరం ఉందని డాక్టర్ కే వి వి సత్యనారాయణ అన్నారుఈ కార్యక్రమానికి విచ్చేసిన గణిత అధ్యాపకులను మెమొంటోలతో సత్కరించారు.



## మోడరన్ విద్యాసంస్థల్లో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థలలో శనివారం మునిసిపల్ కమీషనర్ కె. వి. ఆర్. రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా మధు, మాజీ కౌన్సెలర్ అల్లం శ్రీనివాస్,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, ఇంటర్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## సూపర్ హిట్ సూపర్ సిక్స్ పథకాలను జీర్ణించుకోలేక ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పై బురద జల్లడమే ఆయనకు పరిపాటిగా మారింది

## చిల్లర మాటలకే పరిమితమవుతున్న చిర్ల



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి

రావులపాలెం - ఎమ్మెల్యే బండారు పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణాలు మాటున అక్రమ మద్యం వ్యాపారాలు జరిగేవని, నాసిరకం మద్యం విక్రయాలతో మరణాలు సంభవించి, పేదల కుటుంబాలు కుప్పకూలిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పారదర్శకంగా మద్యం షాపులు లాటరీ పద్ధతిలో కేటాయింపులు జరిపించి ఎవరు ఏ పార్టీకి చెందిన వారైనా, పాటదారులుగా షాపులు దక్కించుకుని దుకాణాల నిర్వహిస్తున్నారని తెలిపారు. కొత్తపేట నియోజక వర్గంలో వైసిపి నాయకులు మద్యం వ్యాపారంలో ఉన్నారనీ , గుర్రం మార్కు మద్యం, బండారు మద్యం అంటూ చిర్ల మాట్లాడుతున్నారని, వారి మద్దతు దారులు షాపుల్లో ఉంటే వాటిని ఎక్సైజ్ శాఖకు ముందు అందజేయమన్నారు. వ్యక్తిగతంగా బురద జల్లడం కోసం చిల్లర మాటలు మాట్లాడటం తప్ప, సమస్యల గురించి మాట్లాడటం చిర్ల వారికి చేతకావడం లేదని , కేవలం ఇసుక, మద్యం గురించి మాట్లాడ్డం ఒక్కటే మాజీ ఎమ్మెల్యే గారు నేర్చుకున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో నకిలీ మద్యంకు సంబంధించి రుజువులు బయటపడుతుండటంతో వైసీపీ నేతలు భుజాలు తడుముకుంటున్నారని, వారి అవినీతి డొంక కదులుతుందనే భయంతో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇంకో ప్రక్క ఆత్రేయపురం మండలంలో ప్రభుత్వ స్థలంలో మద్యం షాపు నిర్వహిస్తున్నారని చెబుతున్నారని, నిబంధనలకు విరుద్ధంగా దుకాణం ఏర్పాటు చేస్తే దాన్ని తొలగించమని కోరేహక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, ఎదుటివారిపై బురద జల్లడం కోసమే గుర్రం మార్కు మద్యం, పేలిపోతున్న కుక్కర్లు అంటూ చిల్లర మాటలు మాట్లాడితే వారి స్థాయి తగ్గుతుంది కానీ పెరగదని గుర్తుంచుకోవాలి. ఈ సమావేశంలో గుత్తుల పట్టాభి రామారావు, జిల్లా టిడిపి కార్యదర్శి మాసాబత్తుల ఆనందరావు, రావులపాలెం మండల టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్, కొత్తపేట మండల టీడీపీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, కొత్తపేట నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్, కొత్తపేట నియోజకవర్గం టీడీపీ వాణిజ్య సెల్ ప్రధాన కార్యదర్శి నందం సూరిబాబు, రావులపాలెం టిడిపి అధ్యక్షుడు కొవ్వూరి అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరికి అందుబాటులో వైద్యం

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట



స్థానిక జగ్గంపేట గ్రామంలో గుర్రప్పపాలెం రోడ్డులో గవర్నమెంట్ పాత ఆసుపత్రి ఆవరణలో ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆయుష్ విభాగ ప్రాంగణం శాస్వతభవనంఏర్పాటు చేయబడింది. ఈ ఆసుపత్రికి డాక్టర్ రేణుక మెడికల్ ఆఫీసరుగా,మరియు ఒక కాంపౌండర్ ,ఒక స్వీపరులనునియమించడంజరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేణుక మాట్లాడుతూ మా వైద్య సేవలో ముఖ్యంగా మోకాళ్ళ నొప్పులు కీళ్ల నొప్పులు శ్వాస కోశ వ్యాధులకు సంబంధించిన వాటికి చర్మవ్యాధులైన దద్దుర్లు చర్మంపై వచ్చే మచ్చలు ,కిడ్నీ సంబంధమైన వ్యాధులు కిడ్నీలో స్టోన్స్ కరిగిపోవడానికి,అందరికీ కూడా అజీర్ణవ్యాధులైన గ్యాస్టిక్ పోవడానికి, నొప్పి నివారణకు, కిడ్నీల వాపులకు, కిడ్నీలకు నీరు పట్టడం మొదలైన వ్యాధులకు ,కంటి వ్యాధులకు, రక్తహీనతకు స్త్రీలకు సంబంధించిన గర్భకోశవ్యాదులకు పీరియడ్స్ క్రమబద్ధముగా రాని వారికి బాలికలు రజస్వల తరువాత నెలసరి ఇబ్బందులధులు నెలసరి నొప్పులకు, అన్ని రకాల వయసుల వారికి అజీర్ణవ్యాధులకు గ్యాస్టిక్ ట్రబుల్స్ కు ముఖ్యంగా సయాటికా బాధలకు కడుపులో మంట మొదలైన అన్ని రకాల జబ్బులకు ఆయుర్వేద మందులు టాబ్లెట్లు, టానిక్కులు, పౌడర్ల రూపంలో పూర్తి ఉచితంగా రోగులకు ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రేణుక తెలియజేశారు ఈ మందులు వాడకంతో ఎవరికి ఏ విధమైన సైడ్ ఎఫెక్టులు ఉండవని నిరభ్యంతరముగా అందరూ వాడవచ్చని డాక్టర్ తెలియజేశారు.



**రేఖపల్లి పీహెచ్సీలో**

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



ప్రజాభూమి, వి.ఆర్.పురం

స్తానిక రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సాసా (స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ) కార్యక్రమాన్ని శనివారం డాక్టర్ స్వర్ణలత ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్య<క్రమంలో భాగంగా రేఖపల్లి ఆరోగ్య కేంద్రం లో పిహెచ్సి స్టాఫ్ మరియు ఫీల్డ్ స్టాఫ్ ద్వారా బాదం మొక్కలు నాటటం, అలాగే పరిసరాలను శుభ్రం చేయటం, గడ్డి తీయటం, చెత్తను కాల్చివేయటం తదితర పరిశుభ్రత పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం జరుగుతుంది, అలాగే వాయు పొల్యూషన్ దీపావళి కి జరిగే శబ్ద కాలుష్యం గురించి మానవహారం చేసి, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ భద్రకాళి, హెచ్ వి సీత, హెచ్ ఏ లు శ్రీనివాస్, రాతయ్య, సతీష్, మీనా, శాంతి, భాగ్య, వినీత, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, తహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో ఇమ్మానియల్ అన్నారు. శనివారం స్తానిక రేఖపల్లి లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ అవగాహన ర్యాలీ చేసి, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వర్ణాంధ్ర స్వచాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు ముందుస్తు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, జాగ్రత్త చర్యలో భాగంగా వ్యాధుల గురించి, దోమల గురించి అవగాహన కలిగి ఉండాలని, రోజు వారి తాగే నీళ్లు కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని, హ్యాండ్ వాష్ పై కూడా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్, ఎంఈఓ చిచ్చడి బాబురావు, ఏపీఎం స్వామి, ఆర్ఐ ఎం రామకృష్ణ, ఎంపిటిసి పూణెం ప్రదీప్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, గొంది చంద్రయ్య, పాయం రామారావు, కేజీబీవీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

### కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు

ప్రజాభూమి ప్రతినిధి, కాజులూరు



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ రక్షించుకోవాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు సూచించారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన గాలి కాలుష్యం తగ్గించవచ్చని, తద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం పొందవచ్చని కార్యక్రమంలో భాగంగా అందరికి అవగాహన కల్పించారు.అనంతరం కాజులూరు గ్రామంలో మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని సంరక్షిద్దాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు.అలాగే మానవాహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కాజులూరు సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ప్రజల ఆరోగ్యానికి భరోసాగా ఈ ప్రభుత్వం ఉంది

- కార్యకర్తల కోసం ఆలోచించే పార్టీ తెలుగుదేశం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్
- 25 మందికి రూ. 22.41 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- ఇటీవల ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్తకి రూ.5లక్షల బీమా







ప్రజాభూమి, ధర్మవరం

ప్రజల ఆరోగ్యానికి ఈ ప్రభుత్వం భరోసాగా ఉందని... కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 25 మంది లబ్ధిదారులకు 22 లక్షల 41 వేల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు పోతుకుంట బీసీ కాలనీకి చెందిన గుజ్జల ఆది నరసింహులు అనే టిడిపి కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. నరసింహులుకు టిడిపి సభ్యత్వ నమోదు ఉండటంతో... పార్టీ తరఫునుంచి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందింది. ఈ నేపథ్యంలో నరసింహులు సతీమణి లక్ష్మి ఇతర కుటుంబ సభ్యులు టిడిపి కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ను కలిశారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చారన్నారు. గతంలో కేవలం 100 రూపాయలతో రెండు లక్షల రూపాయలు వరకు బీమా సౌకర్యం ఉండేదని.. కానీ ఇప్పుడు దానిని ఐదు లక్షల రూపాయలకు పెంచారన్నారు. కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు ఇది పెద్ద అండగా నిలుస్తోందన్నారు. కార్యకర్తల గురించి ఇంత గొప్పగా ఆలోచించింది నారా లోకేష్ తప్ప మరే నాయకుడు లేరన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందులో భాగంగా ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తున్నారన్నారు. అనుకోని పరిస్థితుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్లు శ్రీరామ్ తెలిపారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించి చాలా మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నట్లు చెప్పారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శ్రీరామ్ తెలిపారు.

## కాలుష్య రహిత జీవనం ఎంతో ఆరోగ్యం

### -ర్యాలీని ప్రారంభించిన అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

కాలుష్యం లేకుండా జీవనం సాగించడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు శనివారం ద్విచక్ర వాహన, కార్లు లేకుండా న్యాయమూర్తులు, న్యాయస్థానాల సిబ్బంది విధులకు హాజరు కావడం అంశాన్ని పరిశీలించారు. అనంతరం కాలుష్య రహిత సమాజం వల్ల ఏర్పడే ప్రయోజనాలను వివరిస్తూ మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో న్యాయస్థానం సిబ్బంది, కక్షిదారులు తదితరులకు కాలుష్యం వల్ల చోటుచేసుకుని దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ కనీసం వారంలో ఒకరోజు వాహనాలు లేకుండా నడక, ఇంధనం లేని వాహనాలతో ప్రయాణం సాగించాలన్నారు. తద్వారా కొంతవరకు కాలుష్యాన్ని నియంత్రించవచ్చని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మొక్కల పెంపకం వల్ల కాలుష్యం తగ్గించవచ్చన్నారు. కాలుష్యాన్ని నియంత్రించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తెరిగి వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయస్థానం పరిపాలనాధికారి సుధాకర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపరింటెండెంట్ ఉమాదేవి, న్యాయవాదులు రాజశేఖర్, అజయ్, ఆయా న్యాయస్థానాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

### -విద్యార్థులకు చెకుముకి టాలెంట్ పరీక్ష



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని వక్తలు సూచించారు. శనివారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని కె. బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు చైతన్య గంగిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి ,విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు అశోక్, గురుమూర్తి, రఘు, వినుత, విజయ, కల్పన, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాజ శేఖర్ రెడ్డి పాల్గొని చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణపై విద్యార్థులకు తెలిపారు. ప్రశ్నించడం ద్వారా విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవడంతోపాటు కొత్త ఆవిష్కరణలు చేయగలరన్నారు. మూఢనమ్మకాలు వదిలి శాస్త్రీయ ఆలోచనలు చేయాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక విద్యార్థి దశ నుండి సైన్స్ పై అవగాహన, శాస్త్రీయ దృక్పథం వంటి అంశాలపై చైతన్యం తీసుకురావడం జరుగుతోందన్నారు. ఈ పరీక్షల్లో పాఠశాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎం. గణేష్, ఎస్. సాధిక, బి.వర్ష లు మండల స్థాయికి ఎంపికయ్యారు. మండల స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## దీపావళి అందరి జీవితాల్లో వెలుగు నింపాలి

### -మాజీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

దీపావళి పండుగ అన్ని వర్గాల ప్రజల్లో వెలుగు నింపి సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఆగ్రోస్ చైర్మన్, మాజీ వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త బి.నవీన్ నిశ్చల్ ఆకాంక్షించారు. శనివారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ బి.వి సాయిప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవీన్ మిత్రమండలి సభ్యులకు మిఠాయిలు, బాణసంచా పంచి పెట్టారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ, చీకటిని చీల్చి, వెలుగులు అందించే పండుగ దీపావళి అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు దీపావళి పండుగ జరుపుకుంటున్నట్లు తెలిపారు. కాగా టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్త పాటించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని, పర్యావరణం, సాంప్రదాయం కలగలిపి దీపావళి పండుగ జరుపుకోవాలి తెలిపారు.ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా బాణాసంచా కలుస్తూ, ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నవీన్ నిశ్చల్ ఆకాంక్షించారు.

## దీపావళి పండుగ సంబరాలు జరుపుకున్న వంశీ కృష్ణ నోబుల్ స్కూల్



ప్రజాభూమి, ధర్మవరం

శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని గీతా నగర్ లో ఉన్న వంశీ కృష్ణ నోబుల్ స్కూల్ యాజమాన్యం కరెస్పాటెడ్ శిరీష అన్నం తమ విద్యార్థులతో కలిసి దీపావళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నరక సంహారాన్ని తెలుపుతూ దీపావళి పండుగ గురించి వివరించారు. తదనంతరం విద్యార్థులతో పండుగ విశిష్టత గురించి ప్రసంగింపచేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పాంచజన్యలో ముందస్తు దీపావళి వేడుకలు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో శనివారంముందస్తు దీపావళి వేడుకలను అధ్యక్షులు పి.ఎస్. శ్రీనివాసులు, డి. నందకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చిన్నారులతో కలిసి టపాసులు కాల్చారు. పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ, దీపావళి ఎంతో ఉత్సాహవంతమైన పండుగ అన్నారు. అజాగ్రత్తగా ఉంటే అంతే ప్రమాదకారి అవుతుందని, అందరూ కాలుష్య రహితమైన గ్రీన్ క్రాకర్స్ వెలిగించాలని కోరారు. అదేవిధంగా బాణసంచా కాల్చేటప్పుడు ఖద్దరు లేదా కాటన్ దుస్తులను ధరించాలని తెలిపారు. చిన్నపిల్లలు ఒంటరిగా టపాసులు వెలిగించరాదని, పెద్దల సమక్షంలోనే ఉండాలని, టపాసుల దగ్గర తినుబండారాలను ఉంచరాదని తెలిపారు.

ఎటువంటి పరిస్థితులలో ఇంటిలో టపాసులు వెలిగించరాదని, మాస్క్ ధరించినట్లయితే వాయు కాలుష్యమునకు దూరంగా ఉండవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, పరిపాలన అధికారి భాస్కర్ సూపరింటెండెంట్ విజయేంద్ర, సహ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆందోళన పడొద్దు...

### -పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహం నిర్మిస్తాం
### - మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్






ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు ఎటువంటి ఆందోళనలకు గురి కావద్దని, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో నూతన పాలిటెక్నిక్ విద్యార్థుల వసతి గృహాన్ని నిర్మిస్తామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు విద్యార్థుల వసతి గృహంలోకి చొరబడినట్లు తెలుసుకున్న ఆయన తోపాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ శనివారం వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో వసతి గృహ నిర్వహణ తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం జరిగిన దొంగతనం గురించి ఎవరూ భయాందోళన చెందవద్దన్నారు. ప్రస్తుతం ఉంటున్న వసతి గృహం శిథిలావస్థకు చేరిందని, త్వరలోనే 300 మంది విద్యార్థినిలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలతో అనుకూలంగా వసతి గృహం నిర్మించనున్నట్లు తెలిపారు. ఇకపై ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రతి రోజు పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందుల ఎదురైనప్పుడు వెంటనే మమ్మల్ని సంప్రదించాని తెలిపారు. అనంతరం విద్యార్థినిలందరికి నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని హాస్టల్ వార్డెన్, ఇంచార్జీ ప్రిన్సిపాల్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉన్నారు.

## రసాయనిక ఎరువులు విచ్చలవిడిగా వాడకండి : డా. రామసుబ్బయ్య

### జీవన ఎరువుల వాడకం మట్టి సారం, పంట నాణ్యత పెంపుకు దోహం



ప్రజాభూమి, ముదిగుబ్బ :

రసాయనిక ఎరువులను విచ్చలవిడిగా వాడడం వల్ల భూమి సారశక్తి తగ్గిపోతుందని, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందని వ్యవసాయ జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. రామసుబ్బయ్య హెచ్చరించారు. అనంతరం సాగుచేసే పంటకు కూడా అదే మోతాదులో రసాయనిక ఎరువులు వాడక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. జొన్నలకొత్తపల్లి సచివాలయంలో శనివారం నిర్వహించిన 'జీవన ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు' లో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. జీవన ఎరువుల వాడకం ద్వారా మట్టిలో సూక్ష్మజీవక్రియలు మెరుగుపడి, పంటల ఉత్పాదకత పెరుగుతుందని, మట్టిసారం కాపాడుకోవచ్చని వివరించారు. జీవన ఎరువుల వినియోగంతో రైతుల ఖర్చులు తగ్గి, పంటల నాణ్యత పెరగడంతో పాటు పర్యావరణ సమతుల్యత నెలకొంటుందని చెప్పారు. రసాయనిక ఎరువుల అధిక వాడకంతో భూసారం తగ్గి, భూమి గుల్లగా మారి, దీర్ఘకాలంలో పంట ఉత్పత్తి తగ్గిపోతుందని హెచ్చరించారు. సూడోమోనాస్, అజాటోబాక్టర్, రైజోబియం వంటి జీవ ఎరువులు పంటల వేర్ల పెరుగుదలలో, నత్రజని స్థిరీకరణలో, రోగనిరోధకత పెంపులో కీలకపాత్ర పోషిస్తాయని వివరించారు. రైతులు స్థానికంగా లభించే జీవ ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, విస్తరణ అధికారి మనోహర్, గ్రామ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక, ఎంపీఈఓ తేజస్వినితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వేరుశనగ పొలాన్ని సందర్శించి పంట విధానంపై పలు సూచనలను రైతులకు శాస్త్రవేత్త వివరించారు. జీవ ఎరువుల తయారీ, వినియోగ విధానాలపై రైతులు అడిగిన ప్రశ్నలకు డా. రామసుబ్బయ్య సమాధానాలు ఇచ్చారు.



## అక్రమ మద్యం రవాణా అరికట్టాలి

### చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కర్ణాటక రాష్ట్రం నుండి మన ప్రాంతంలోకి మద్యం అక్రమ రవాణా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ పి. నాగమద్దయ్య, అసిస్టెంట్ సూపరింటెండెంట్ యం. శ్రీరామ్ ఆదేశించారు. శనివారం హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చిలమత్తూరు మండలం బెంగళూరు – హైదరాబాద్ జాతీయ రహదారిలో కొడికొండ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం రవాణా అరికట్టాలని తెలిపారు. అదేవిధంగా సిబ్బంది చెక్ పోస్ట్ లో విధులకు సక్రమంగా హాజరుకావాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు రివార్డులు,ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే మద్యం దుకాణాలు నిర్వహించాలని, అందుకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తే లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యం అరికట్టడంలో భాగంగా సురక్ష యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని సులువుగా గుర్తించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎక్సైజ్ అధికారులు ఉన్నారు.

# "తొండూరులో డాక్టర్ గవాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో – ప్రాణరక్షణ నుండి బాలిక సాధికారత వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం!"



ప్రజా భూమి తొండూరు:
తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గవాస్కర్ రెడ్డి నాయకత్వంలో సి.పి.ఆర్., సేవ్ ది గర్ల్ చైల్డ్, స్వచ్ఛ ఆంధ్రా –స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ, రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బులు, వడదెబ్బ వంటి కారణాల వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లిన వారికి ప్రాణరక్షణ చేయడానికి కార్డియో పల్మనరీ రీససిటేషన్ (సిపిఆర్) పద్ధతి ఎంత అవసరమో వివరించారు. శ్వాస ఆగిపోవడం లేదా గుండె ఆగిపోవడం వంటి పరిస్థితుల్లో తక్షణ చర్యలు తీసుకోవడం ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. అలాగే, బేటీ బచావో – బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన, పోషణ అభియాన్ వంటి పథకాల ప్రాముఖ్యతను వివరించి, ఆడపిల్లల పట్ల సమానత్వం, సాధికారికత, ఆరోగ్య పరిరక్షణపై మహిళలు మరియు సమాజం అంతా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

**స్వచ్ఛ ఆంధ్రా –స్వర్ణాంధ్రలో భాగంగా పరిశుభ్రతపై ప్రతిజ్ఞ**

స్వచ్ఛ ఆంధ్రా–స్వర్ణాంధ్ర కార్యక్రమం కింద పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య భద్రత, వ్యక్తిగత శుభ్రతపై పాల్గొనేవారికి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య, సూపర్వైజర్ శశికళ, అంగన్వాడీ సూపర్వైజర్ రమణమ్మ, మహిళా సంఘ సభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, నాగేశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు, బాసర పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీటెక్ రవి నీకు అభివృద్ధి అంటే ఏమిటో తెలుసా?

- జడ్పిటిసి ఉప ఎన్నికల్లో రౌడీలను, గుండాలను అడ్డం పెట్టుకొని గెలిచావు
- పులివెందులలో ఒక వార్డు కూడా గెలవలేవు బీటెక్ రవి
- పులివెందుల ప్రజలు వైయస్ కుటుంబం వైపే ఉన్నారు :వైకాపా నాయకులు



ప్రజాభూమి, పులివెందుల
బీటెక్ రవి అభివృద్ధి అంటే ఏమిటో నీకు తెలుసా, జడ్పిటిసి ఉప ఎన్నికల్లో రౌడీలను గుండాలను పెట్టుకొని గెలవడం ఒక గెలుపేనా అని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక వార్డు కూడా గెలవలేవని, పులివెందుల ప్రజలు మా వైపు ఉన్నారని వైకాపా నాయకులు మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్ ,మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, హేమాద్రి రెడ్డి, బీసీ సెల్ కన్వీనర్ కార్తీక్, కౌన్సిలర్లు ఖాదర్ రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ దాసర్ చంద్రమౌళి, లు అన్నారు. శనివారం స్థానిక భాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూనువ్వు ఏ స్ట్రాటజీ తో వచ్చినా పులివెందుల ప్రాంత అభివృద్ధి, పులివెం దుల ప్రజల అభిమానము, ఆశీస్సులే మున్సిపల్ ఎన్నికల్లో మా ప్రధాన బలం, బలగం అన్నారు. బీటెక్ రవి అబద్ధాలు ప్రగల్భాలు మానుకొని పులివెందుల అభివృద్ధి పై దృష్టి పెడితే బాగుంటుం ది వారు హితవు పలికారు. నీకు ధైర్యం ఉంటే పులివెందుల జెడ్పీటీసి ఉప ఎన్నికలో పులివెందు ల మండల ప్రజల ఓట్ల తో మీరు గెలిచారని కాణి పాకం వినాయకుడి మీద ప్రమాణం చేసి చెప్పగ లవా అని ప్రశ్నించారు.వాపును చూసి బలుపు అనుకొని సంబరపడిపోకుముందుంది ముసళ్ళ పండగ అన్నారు.నిజంగా నీకు ప్రజల్లో బలం ఉంటే ఎందుకు ఇతర నియోజకవర్గాల నుంచి టీడీపీ గూండాలను, రౌడీలను తెచ్చుకొని అప్రజాస్వామి కంగా ఎన్నికలు జరుపుకున్నారు అన్నారు. సామాన్య ప్రజలు సైతం నిన్ను చీదరించుకొనే స్థాయికి నువ్వు, నీ పార్టీ దిగజారిపోయారు అన్నారు.ఇద్దరు ముఖ్యమంత్రులను రాష్ట్రానికి ఇచ్చిన ఘనత పులివెందుల ప్రజలది అని గుర్తు చేశారు. వైఎస్ కుటుంబము పై వారికున్న అభిమానానికి ఇది నిదర్శనం అన్నారు. నువ్వు ఎన్ని టక్కు టమారి వేషాలు వేసిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.అధికారం లో ఉన్నా లేకున్న పులివెందుల పై ఉన్న మమకారం తోనే ఈ రోజుకి పులివెందుల అభివృద్ధి కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి లు తమ సొంత నిధులతో, ఎంపీ నిధులతో ఆగిపోయిన అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వార న్నారు. మీరు అధికారం లోకి వచ్చిన తరువాత కనీసం చిల్లి గవ్వ కూడ ఈ ప్రాంతానికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.మా పార్టీ అంతర్గత విషయాల్లో భాగంగా సతీష్ రెడ్డి మాట్లాడిన మాట లపై కూడా విమర్శలు చేయడం నీ దిగజారుడు తనానికి పరాకాష్ట అన్నారు.సతీష్ రెడ్డి దగ్గర శిష్యరికం చేసి ఈ రోజు ఆయననే విమర్శించడం పిల్ల వచ్చి తల్లిని వెక్కిరించినట్లు నీ కుంచితపు బుద్ధికి నిదర్శనం అన్నారు.కూటమి ప్రభుత్వం లో రైతుల దగ్గర నుంచి విద్యార్థుల వరకు, కార్మికుల నుంచి ఉద్యోగుల వరకు ఏ ఒక్క వర్గమూ కూడా సంతోషంగా లేరు అన్నారు. ఇప్పుడు మీ ప్రభుత్వం పై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత తో కనీసం ఒక్క వార్డు లో డిపాజిట్ కూడా వచ్చే పరిస్థితి లేదు మీకు లేదన్నారు.ఎక్కడైనా ఏ చెరువుకు అయినా ప్రభుత్వం నీరు విడుదల చేస్తే ఒక వారంలోనో పదిరోజుల్లో నిండే పరిస్థితి చూసాం కానీ ఎర్రబల్లి చెరువుకు 40 రోజులుగా నీరు ఇస్తున్నా నిండే పరిస్థితి లేదూ అన్నారు. మరో 40 రోజులు కావాలి అని మీరు చెప్పే కల్లబొల్లి మాటలతో రైతులు బేజారెత్తి పోయారని వారన్నారు. వర్షానికి కుంటలు నిండి క్రిందకు వస్తున్న నీటిని కూడా మీరే వదిలి నట్లు మీరే కారణం అన్నట్లు జబ్బలు చరచుకోవ డం హాస్యాస్పదం గా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 18 నెలలు పూర్తి కావస్తున్న మీ చేతకాని పాలనతో రియల్ ఎస్టేట్ ధరలు పెరిగే అవకాశం లేకుండా చేసి ఆత్మ స్తుతి పర నిందలో కాలం గడుపుతున్నారని వారన్నారు. రైతులకు బుడ్డ శనగ లు సబ్సిడీ కిందఇవ్వకుండా కాలయాపన చేయడంతో బయట ప్రాంతాల నుండి కొనుగోలు చేసి విత్తనాలు రైతులు విత్తుతున్నార న్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గిట్టుబాటు ధరలు లేక రైతులు కుదేలు అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమం లోవిజయ్, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరుల పాల్గొన్నారు.

## ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కు అవార్డు




ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డును పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్, రిజిస్టర్ పద్మ, వైవియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి ల చేతుల మీదుగా ప్రశంసా పత్రము, మొమెంటుతో ఘనంగా అవార్డు గ్రహీతను సత్కరించారని కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలకు వరుసగా 2022-23 సంవత్సరంలోనూ యూనిట్ -1, 2023 - 24 సంవత్సరంలో కళాశాలకు, ప్రస్తుతం 2024-25 సంవత్సరములలో కళాశాలకు వరుసగా మూడుసార్లు ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డులు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం డాక్టర్ అవార్డు గ్రహీత మల్లేశ్వరమ్మను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా దీపావళి జరుపుకోండి - ఒంటిమిట్ట సీఐ టి. బాబు

**పటాసు దుకాణదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి - ఉల్లంఘనకు కఠిన చర్యలు**



ప్రజా భూమి ఒంటిమిట్ట:
ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలలో నీ ప్రజలు దీపావళి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ప్రజలకు సూచిస్తూ, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. బాబు శనివారం మీడియాతో మాట్లాడారు. పటాసుల అమ్మకానికి అనుమతులు పొందిన దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలి, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు పటాసుల అమ్మకానికి నివాస ప్రాంతాలకు దూరంగా, నిర్మానుష ప్రాంతాల్లో తాత్కాలికంగా స్థలాలు కేటాయించామని తెలిపారు ప్రధానంగా నివాస ప్రాంతాలలో స్టాక్ పాయింట్లు పెట్టకూడదని అన్నారు బాణాసంచా విక్రయించేందుకు ఏర్పాటు చేసే దుకాణాల్లో నీరు, ఇసుక, అగ్నినిరోధక సిలిండర్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని సూచించారు బాణాసంచా ఉపయోగిస్తున్న సమయంలో చిన్నారులు తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండాలి, కాటన్ దుస్తులు ధరించాలి అని అన్నారు అనుమతులు పొందినటువంటి దుకాణాలు నడపాలని స్పష్టం చేశారు పటాసుల ధరలపై మాట్లాడుతూ, అధిక ధరలకు అమ్మకాలు చేయడం, ప్రజలను దోచుకునే ధోరణి అని పేర్కొన్నారు. "ఎవరైనా ధరలు పెంచి ప్రజలను మోసం చేస్తే, కఠిన చర్యలు తీసుకుంటాం. వినియోగదారులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలి" అని సూచించారు ప్రజలంతా చట్టపరమైన విధానాలను అనుసరించి, బాధ్యతతో దీపావళిని జరుపుకోవాలని ఆయన కోరారు.

## సబ్సిడీపై అందించే బుడ్డ శనగలను రైతులకు వెంటనే అందించండి

**ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించిన పులివెందుల కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి**



ప్రజాభూమి,పులివెందుల
ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందించే బుడ్డ శనగలను వెంటనే అందించాలని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆర్డీవో చిన్నయ్యను కోరారు. ఈ సందర్భంగా ఆయనకు వినతిపత్రాన్ని సమర్పించారు శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ధ్రువకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం బుడ్డ శనగ విత్తుకు నేందుకు రైతులకు మంచి అదును ఉందని ఈ అదును పోతే బుడ్డ శనగ విత్తినప్పటికీ సరైన పంట రాదని పేర్కొన్నారు. సకాలంలో పంట విత్తితేనే పంట రైతులకు చేతి కందుతుందని తద్వారా రైతులకు కూడా బాగుపడతారని పేర్కొ న్నారు. ఇప్పటివరకు సబ్సిడీపై అందించే బుడ్డ శ నగలు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు .సబ్సిడీకి అందించే శనగ లను ఇంకా సంబంధిత అధికారులు తీసుకురాక పోవడం చాలా బాధాకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాలు కూడా సక్రమంగా కురుస్తున్నాయని ఇప్పుడు రైతుల చేతికి బుడ్డ శ నగలు అందితే వెంటనే విత్తుకునేందుకు అవకాశం ఉందన్నారు. వెంటనే ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డిఓను కోరారు.ఈ కార్యక్రమంలో పులివెందుల నగర అద్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, లింగాల మండలాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, బీసీ సెల్ అద్యక్షులు నాగరాజు,జిల్లా కార్యదర్శి రమేష్, ఆదిల్ తధితరులు పాల్గొన్నారు.

## "సేనతో సేనాని" ఆశయాల కోసం కలిసి పని చేద్దాం

**- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్**



ప్రజాభూమి, వేముల
జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అందరం కలిసి పనిచేద్దామన్నారు. రాజకీయ వ్యవస్థలో నవతరం, యువతరాన్ని భాగస్వామ్యం చేసేందుకు "సేనతో సేనాని, మన నేల కోసం కలిసి నడుద్దాం" అనే విన్నూత్న కార్యక్రమాన్ని తమ జనసేన పార్టీ నిర్వహించబోతుందని ఆయన తెలిపారు. ఇందులో ఔత్సాహిక యువతీ యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకొని సేవలందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పిస్తుందని ఉపముఖ్యమంత్రి, తమ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా వెల్లడించడాన్ని రవిశంకర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి చేరాలని పవన్ కళ్యాణ్ చెప్పిన విషయాన్ని రవిశంకర్ పేర్కొన్నారు. ఇందులో పులివెందుల నియోజకవర్గ యువతీ యువకులు జనసైనికులు, కార్యకర్తలు, వీర మహిళలు, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని దాసరి రవిశంకర్ సూచించారు.

## పెన్నా నదిలో చేపల వేటకు వెళ్లిన యువకుడు గల్లంతు

**-గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు**



ప్రజా భూమి ఒంటిమిట్ట:
సిద్ధవటం పెన్నా నదిలో జరిగిన ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన సిద్ధవటం మండలంలోని వన్ తాటిపల్లె గ్రామంలో చోటుచేసుకుంది చేపల వేట కోసం నదిలో దిగిన పొట్టి కాళ్ళ నంద (36) అనే వ్యక్తి గల్లంతయ్యాడు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పైప్రాంతాల నుండి నీరు పెన్నా నదిలోకి అధికంగా వచ్చి, నది పరవళ్లు తొక్కుతూ ఉప్పొంగిప్రవహిస్తోంది. నదిలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న నేపథ్యంలో అధికారులు ఇప్పటికే చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ఆహ్లాదకరంగా చేపల వేట చేసేవారు కొందరైతే జీవనోపాధి కోసం వేట తప్పనిసరిగా చేసేవారు కొందరు ఈ నేపథ్యంలో నదిలో దిగిన నంద గల్లంతవడంతో, సిద్ధవటం పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. ఇప్పటికీ అతని ఆచూకీ లభ్యం కాలేదు చేపల వేట ఆధారంగా జీవించే వర్గాలు వర్షకాలంలో కూడా రిస్క్ తీసుకొని నదిలోకి దిగడం వల్ల మృతిచెందుతున్న సంఘటనలు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. "అధికారుల హెచ్చరికలు వినిపించుకోవాల్సిందే కానీ జీవనోపాధికోసం ప్రాణాలే అర్పించాల్సిన పరిస్థితి దురదృష్టకరం" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషాద ఘటన అనంతరం వన్ తాటిపల్లె గ్రామంలో శోకం అలముకుంది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ చైతన్య హైస్కూల్ లో ముందస్తు దీపావళి వేడుకలు




ప్రజాభూమి, వేంపల్లె
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ ల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆ పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి తెలిపారు. శనివారం శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో దీపావళి ముందస్తు వేడుకలను పూజా కార్యక్రమంతో ప్రారంభించి, దీపాన్ని వెలిగించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు వివిధ వేషధారణలతో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా శ్రీకృష్ణుడు, రుక్మిణి, సత్యభామ వేషధారణలతో విద్యార్థులు పలువురిని ఆకట్టుకున్నారు. పాటలు, నాటికలు, నృత్యాలు వంటి కార్యక్రమాలతో వేడుకలు ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ పండుగను జరుపుకునేటప్పుడు విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, క్రాకర్లు పేల్చేటప్పుడు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. అలాగే దీపావళి ప్రాముఖ్యతను వివరించి, కాలుష్య నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని కాపాడే విధంగా దీపాల వెలుగులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. చివరగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులందరికీ ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం -కమిషనర్ రాముడు



ప్రజాభూమి,పులివెందుల
స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవన శైలి కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పులివెందుల పట్టణం లోని నగరిగుట్ట లోని ప్రాథమిక వైద్యాశాల పరిధిలో మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత, నివేదిత విద్యాశా ల విద్యార్థులచే సైకిల్ ర్యాలీతో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం నగిరిగుట్ట ఆరోగ్య కేంద్రంలో కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల్ని అర్థం పర్యావరణాన్ని కాపాడుదాం అన్నారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలై భావితరా లకు బాషటగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, మునిసిపల్ కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్ లు కాంతమ్మ, గుల్జార్, రజియా, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, వైద్య సిబ్బం ది, ఆశా వర్కర్స్,మెప్మా సిబ్బంది, సచివాలయాల సెక్రటరీ లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పట్ల అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి, వేంపల్లె
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐ. నరసింహులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం పులివెందుల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తో కలిసి స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ప్రజలకు సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు బైకు ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సు ర్యాలీ లో పాల్గొన్న లయోలా వాలంటీర్లు



ప్రజాభూమి,పులివెందుల
భారతదేశ ప్రధానమంత్రి ప్రవేశ పెట్టిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం పై నేడు పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాల యన్.ఎన్. ఎన్ వాలంటీర్లతో, వాణిజ్య శాఖ విద్యార్థులతో అవగాహన సదస్సు ర్యాలీ ను నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వనా చిన్నప్ప ఓ ప్రకటన లో పేర్కొన్నారు. కళాశాల నుంచీ పట్టణ ప్రధాన కూడలి వద్ద వరకు ర్యాలీ చేసి మార్గ మధ్యంలో ఉన్న దుకాణాల యజమానులకు, పౌరులకు సూపర్ జీఎస్టీ యొక్క అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల యన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్లు శ్రీమతి కళ్యాణి రెడ్డి, వెళవలి సుధీర్, దేవిరెడ్డి హిమజ, గంగా దేవి మరియు యన్.సి సి సమ్యూల్,క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# ప్రజాభూమి

**తిరుపతి,చిత్తూరు** 8

ఆదివారం 19, అక్టోబర్ 2025


## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అంశం పై అవగాహన సదస్సు జరగింది. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, దామోదర్ నాయుడు, జీఎస్టీ ఆఫీసర్ మనోహర్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ. దామోదర్ నాయుడు మాట్లాడుతూ.. వాహనాల ఇన్సూరెన్స్ మరియు కొత్త వాహనాల కొనుగోళ్ల పై జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు ప్రస్తుతం అమల్లో ఉన్నాయని తెలిపారు. వాహనదారులు ఈ తగ్గింపు ద్వారా సేవింగ్స్ పొందగలరని చెప్పారు. కొత్తగా వాహనం కొనుగోలు చేసే వారు సంబంధిత ఇన్సూరెన్స్ తీసుకునే సమయంలో తగ్గిన జీఎస్టీ రేట్లను తప్పని సరిగా అడిగి తెలుసుకోవాలని సూచించారు. జీఎస్టీ అధికారి మనోహర్ మాట్లాడుతూ..రాష్ట్రం అంతటా వాహనదారులకు అవగాహన కల్పించేందుకు విస్తృతంగా సదస్సులు నిర్వహిస్తున్నాం తెలిపారు. పాత జీఎస్టీ రేట్లను అప్రమత్తంగా వాడే డీలర్లు లేదా బీమా సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన రంగంలో పారదర్శకత పెంపొందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు...

## ఘరానా నేరస్తులు అరెస్ట్

### బంగారు నగలు, మోటార్ సైకిళ్లు స్వాధీనం



ప్రజాభూమి – ప్రతినిధి

తిరుపతి నేర విభాగం

ప్రయాణీకుల బ్యాగులలోని బంగారు నగలు దొంగిలించు దొంగలు మరియు మోటార్ సైకిల్ దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 230 గ్రాముల బంగారు నగలు, 4 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకోవడమైనది. స్వాధీనం చేసిన మొత్తం సొత్తుల విలువ సుమారు 25 లక్షలు. జిల్లాలోని బస్ స్టాండ్లు మరియు ప్రయాణికుల గుమికూడే ప్రాంతాలలో జరుగుతున్న బ్యాగు దొంగతనాలు, మోటార్ సైకిల్ చోరీలను అరికట్టడంలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీ.ఎల్. సుబ్బరాయుడు, ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు తిరుపతి అదనపు ఎస్పీ నాగభూషణం రావు పర్యవేక్షణలో డీఎస్పీ శ్యామ్ సుందరం వారి నేతృత్వంలో ఇన్స్పెక్టర్లు వి.చిన్న పెద్దయ్య, ఎన్. శివకుమార్ రెడ్డి, జి.ప్రకాష్ కుమార్, ఎస్.ఐలు ప్రదీప్ కుమార్ రెడ్డి, సుబాన్ నాయక్‌తో కూడిన బృందాలు పాత నేరస్తుల కదలికల పై నిఘా పెట్టి సమాచారం సేకరించాయి. దీని ఫలితంగా, 18వ తరికన ఉదయం 8.00 గంటలకు తిరుపతి జయాశ్యామ్ రోడ్డులో పై ముగ్గురు మహిళా నిందితులను తరువాత 9.00 గంటలకు నెహ్రూ హైస్కూల్ గ్రౌండ్ సమీపంలోని రోడ్డులో మోటార్ సైకిల్ దొంగలను అరెస్టు చేయడమైనది. విరి నుండి క్రింది 5 చోరీ కేసులకు సంబంధించిన సొత్తులు రికవరీ చేయడమైనది...

## ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం

ఎస్ పి జే ఎన్ ఎం స్కూల్ గ్రౌండ్ న్యూ మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా, తిరుపతి నగరపాలక సంస్థ, ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కమిషనర్ మౌర్య తిరుపతి అధ్యక్షుడు నరసింహ యాదవ్ సుగుణమ్మ ఏపీ స్టేట్ ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ పూరి మిట్ల కుమారి డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ సత్యవేడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు వి. సాదు ప్రభుత్వం డిపార్ట్మెంట్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏర్పేడు రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తి చేయాలి-ఎంపీ గురుమూర్తి



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

వెంకటగిరి జాతీయ రహదారి 565 పై ఏర్పేడు వద్ద నిర్మాణంలో ఉన్న రోడ్ ఓవర్ బ్రిడ్జ పనులను శనివారం తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పరిశీలించారు. ఏర్పేడు ఎల్.సి 36 రైల్వే క్రాసింగ్ కారణంగా ఆ రహదారి పై తరచూ ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు



ఇబ్బందిగా మారిందని గుర్తించి రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. 2023లో రూ. 98.76 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం మొదలైనా పనులు ఇంకా నత్తనడకన సాగుతుండటం పట్ల ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మార్గం ద్వారా ప్రతి రోజూ ఐఐటి, ఐజర్ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల విద్యార్థులు, వెంకటగిరి, రాపూరు ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నందున రైల్వే క్రాసింగ్ వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉందని పలువురు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జ్ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం సంబంధిత జాతీయ రహదారుల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడిన ఎంపీ బ్రిడ్జ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పూర్తయితే ఏర్పేడు – వెంకటగిరి మార్గంలో వాహన రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యార్థులు, ప్రయాణికులు, వ్యాపారులు, సరుకు రవాణాకు పెద్ద ఉపశమనం కలుగుతుందని ఆయన తెలిపారు. తిరుపతి పార్లమెంటు నియోజకవర్గంలో రైల్వే, రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు...

## నాయుడుపేట పూతలపట్టు జాతీయ రహదారి పై లారీని ఢీ కొట్టిన కారు



ప్రజా భూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం తాల్వాయిపాడు సమీపంలో తిరుపతి నుంచి వస్తున్నా కారు ఓ లారీని వెనుక నుంచి ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం మేరకు కోయంబత్తూర్ కు చెందిన తిరుపతి నుంచి విజయవాడకు బయలుదేరింది, తల్వాయిపాడు గ్రామ సమీపంలో కారు అదుపు తప్పి లారీని వెనుక నుండి ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు డ్రైవర్ కు గాయాలు కావడంతో జాతీయరహదారి సిబ్బందిస్పందించి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు...

# దళితుల భూములకు పట్టాలు ఇవ్వాలి - సిపిఎం

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్
- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సత్యవేడు నియోజకవర్గం నారాయణవనం మండలంలోని వెత్తల తడుకు దళితులు గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమి 100 ఎకరాలను 100 కుటుంబాలు సాగులో ఉన్నప్పటికీ వారికి పట్టాలు ఇవ్వలేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు విమర్శించారు. శనివారం వెత్తలతడుకు భూ పోరాట కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్, సిఐటియు పుత్తూరు నాయకులు వెంకటేష్, నారాయణ వనం మండల కార్యదర్శి ముని శంకర్ ల తో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ సాగులో ఉన్న దళితులకు వెంటనే పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. వెత్తలతడుకులో ఇదే భూమిలో భూస్వాములు, పెత్తందారులకు దళితులకు కలిపి ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి ఇచ్చిన ఆర్డర్ ను కేవలం అగ్రకులాల వారికి మాత్రమే అమలుపరచి, దళితులైన వెత్తల తడుకు వారికి మాత్రం ఈ ఆర్డర్ ను అమలుపరచకుండా వారిని గత 50 సంవత్సరాలుగా ఫారెస్ట్ అధికారులు దళితులపై కేసులు నమోదు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ ఇచ్చిన ఆర్డర్ ను పక్కనే ఉన్న సుమారు 200 ఎకరాల భూములలో అగ్రకులాల వారు వారికి మాత్రం అమలుపరచి సాగు భూమి పట్టాలు ఇచ్చారని, దళితులకు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఫారెస్ట్ అధికారులు దళితులపై కేసులు పెట్టి హైకోర్టుల చుట్టూ తిప్పుతున్నారన్నారు. తక్షణం జిల్లా కలెక్టర్ స్పందించి దళితులకు సాగులో ఉన్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే మళ్లీ జిల్లా వ్యాప్తంగా దళితులతో దశలవారీ పోరాటాలు, ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ రాజ్యాంగంలో అందరూ సమానమైనప్పటికీ చట్టాలు అమలు పరచడంలో మాత్రం దళితులు ఏ స్థాయిలో ఉన్నారరో ఇక్కడ అర్థమవుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే దళితుడైనప్పటికీ ఇదే మండల వాసి అయినప్పటికీ వెత్తలతడుకు దళితులకు పట్టాలిప్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, జిల్లా ఫారెస్ట్ అధికారి స్పందించి శ్రీకాళహస్తి మండలంలో ఫారెస్టు భూములను పరిష్కారం చూపిన అధికారులు వెత్తలతడుకులో కూడా దళితులకు పట్టాలిచ్చి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అధికారులు స్పందించకపోతే పట్టాలిచ్చే వరకు దీర్ఘకాలిక పోరాటానికి దళితుల సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుత్తూరు నాయకులు వెంకటేష్, నారాయణవనం మండలం సిఐటియు నాయకులు మునిశంకర్, వెత్తలతడుకు గ్రామ మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, రాజేష్ వెత్తలతడుకు దళితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన గాలి కోసం కృషి చేద్దాం

## -కార్యాక్రమంలో సూపరింటెండెంట్ డా ప్రమీల దేవి





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరు చెట్లను నాటేందుకు కృషి చేయాలనీ తిరుపతి, ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డా ప్రమీల దేవి కోరారు. శనివారం తిరుపతి, ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల ఆవరణములో స్వచ్ఛమైన గాలికోసం, పర్యావరణం పెంచడం కొరకు హాస్పిటల్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ తో కలసి డాక్టర్ లు, ఆఫీసర్ లు సిబ్బంది చెట్టును నాటుట జరిగింది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా ప్రమీల దేవి మాట్లాడు తూ స్వచ్ఛ మైన గాలి కోసం దీపావళి పండుగ రోజు ప్రతి ఇంటిలో సాంప్రదాయం బద్ధమైన, మట్టి కుముదుల దీపాలనే వెలిగించాలని, సహజ దీపాల కాంతులతో ఇంటికి, వంటికి శ్రేష్టమని, ఆరోగ్యకరమైన పండుగ వాతావరణాన్ని నెలకొల్పి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలిని ప్రజలకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. హాని కర టపాసులు కాల్చకూడదని వాటివలన వాతావరణం కాలుష్యం జరిగి శ్వాస కోశ జబ్బులు వస్తాయని, అందరూ ఈవిషయాలను గుర్తించుకొని ఆరోగ్యం కాపాడు కోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్ఎంఓ సివిల్ సర్జన్ డా రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానం కొరకు ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 30 నిముషాలు నుండి 60 నిముషాలు వరకు నడవడం, సైకిల్ తొక్కడం, బ్రిస్క్ వాక్ చేయడం, మెడిటేషన్ (ధ్యానం చేయుట), శాఖాహారం తీసుకొనుట మంచిదని, ఆరోగ్యకరమైన మంచి ఆలోచనలు ప్రతి మనిషిలో ఉండాలన్నారు. స్వచ్ఛమైన గాలికోసం వాహన కాలుష్యాన్ని తగ్గించుట కొరకు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్యసిబ్బందిని ఆదేశించామన్నారు. ఈ సందర్భంగా లెక్చరర్, హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా. అనంతనిర్మలమ్మ మాట్లాడుతూ స్వచ్ఛంద్ర కార్యక్రమంలో బాగాంగా "పరిసరాలు–పరిశుభ్రత" పై శానిటరీ వర్కర్స్ కు బయో వేస్ట్ మేనేజ్మెంట్ గురించి, వర్కర్ తీసుకోవలసిన వ్యక్తిగత జాగ్రత్తలు, ఇన్ఫెక్షన్ రాకుండా ముందుగా వారు హెపటైటిస్ వాక్సినేషన్ వేసుకోవాలని, వర్కర్ పనిచేయునపుడు లేబర్ రూమ్ , ఒపీ, వార్డ్, ఓటీ లలో ప్రోటోకాల్ ప్రకారం తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వారికి పని కేటాయుంచిన ప్రదేశాలలో పరిశుభ్రత పాటించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా, అధికారులు మెచ్చే విధంగా అందరూ పని చేయాలని, పని మొదలు పెట్టేముందు వారికీ కేటాయుంచిన సమయంలో, స్థలంలో హాజరు అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, డా ప్రసన్న టాగూర్, డా శ్రీనివాసులు, డా శ్రీకర్ రాజు, నర్సింగ్ సూపరింటెండెంట్, పబ్లిక్ హెల్త్ నర్స్, హెడ్ నర్సెస్, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, శానిటరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి 55 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ - డాక్టర్ పాశం సునీల్ కుమార్





ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 35 లక్షల 97 వేల 820 రూపాయుల 55 చెక్కులను పంపిణీ చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్. లబ్ధిదారుని వివరాలు.. గూడూరు పట్టణంకు చెందిన అరుందతీయపాలెం దారా.అర్చన, 30028, అశోక్ నగర్ – పుచ్చలపల్లి సుధాకర్, 71900, నరసింగరావు పేట, విశ్వనాధం.రాధా రాణి, 125373, రాణి పేట – షేక్ హబీబా, 87227, బొగ్గులదిబ్బ, షేక్ హుస్సేన్ భీ, 25000, బొగ్గులదిబ్బ, ఆలకుంట వరలక్ష్మి, 25000, కరణాల వీధి, కాలర్ యోగానానంద జ్యోతి, 37142, నరసింగరావు పేట, పల్లం.స్వరాజ్య లక్ష్మి, 42833, ఇందిరా నగర్, విదిమల్ల గురుతేజ, 40834, గూడూరు మండలంకు చెన్నూరు గ్రామం, మధిర బాను, 24001, చెన్నూరు –1 గ్రామం, ఒరేపల్లి మోహన్, 45000, చెన్నూరు గ్రామం, ఇందుకూరి లక్ష్మీనారాయణ రెడ్డి, 51087, తిరువెంగలాయపల్లి గ్రామం, పనబాక కృప్పయ్య, 30630 పురిటిపాలెం గ్రామం, సైనపల్లి సీనయ్య, 25000, మిట్టత్మకూరు గ్రామం, మేడబల్లి సుబ్రమణ్యం, 20524, మిట్టత్మకూరు గ్రామం, రామిరెడ్డి గోపాల్ రెడ్డి, 104978, మేకనూరు గ్రామం, పండరి చెంగయ్య, 20688, గొల్లపల్లి గ్రామం, బుజ్జ పెంచలయ్య, 71900, నెల్లటూరు గ్రామం, యల్లసిరి నీరజ, 41783, నాయుడుపాలెం గ్రామం, యెల్లా జుహిత, 86662 చింతవరం గ్రామం, వేంపులూరు. సీనయ్య, 33795, చిల్లకూరు మండలం – చిల్లకూరు గ్రామం, మన్నూరు బుజ్జమ్మ, 25166, కడివేడు గ్రామం, కలిచేటి వెంకటయ్య, 90020, కలవకొండ గ్రామం, బుదురు అంకమ్మ, 24762, ఎన్ఆర్ పల్లి గ్రామం, పోతు రెడ్డి సురేష్ రెడ్డి, 50800, పండ్లూరు పెంచలయ్య, 44406, అన్నంబాక గ్రామం, ఆలకుంట సుబ్రమణ్యం, 75000, తిక్కవరం గ్రామం, నరస చెంగమ్మ, 23920, చింతవరం గ్రామం, కోట సుబ్రమణ్యం, 39214, చిల్లకూరు గ్రామం, గోవిందు రవి, 51150, గుమ్మల్ల దిబ్బ గ్రామం, అక్కయ్యగారి. వెంకటేశ్వర్లు, 169010, పారిచెర్లవారి పాలెం గ్రామం, షేక్ హెూసీనా, 15084, పారిచెర్లవారి పాలెం గ్రామం, కొల్లు సుమతి, 23920, పారిచెర్లవారి పాలెం గ్రామం, షేక్ షాదా బీ, 25000, పొన్నవోలు గ్రామం, కోనేరు సుబ్బమ్మ, 66713, వల్లిపేడు గ్రామం, శ్రీపతి.నివేదిత, 23400, ఉడతావారి పాలెం గ్రామం, కల్తురి అశ్విక, 39100, చెడిమల గ్రామం, మల్లి అంకయ్య, 40000, రామిరెడ్డి పాలెం గ్రామం, ఏలూరు చంద్ర శేఖర్, 39595, కోట మండలం వెంకన్న పాలెం గ్రామం, కుంచల సుమతి, 25541, చెండోడు గ్రామం, ముసునూరు.శివా రెడ్డి, 129076, బాలిరెడ్డి పాలెం గ్రామం, కాకి రామయ్య, 42878, జాంద్రపేట గ్రామం, పనబాక కృష్ణయ్య, 67836, వాకాడు మండలం – వాకాడు గ్రామం, షేక్.గౌస్ బాషా, 35000, వాకాడు గ్రామం, కోటిలింగ గోపాల్, 79923, రెడ్డిగారి దిబ్బ వాకడు గ్రామం, కరావాల వెంకట కృష్ణయ్య, 51592, గొల్లపాలెం గ్రామం, అవిసా అశ్విని, 27114, దుగరాజ పట్నం గ్రామం, తొగురు పోలమ్మ, 30028, బాలిరెడ్డి పాలెం గ్రామం, బట్ట కృష్ణయ్య, 43008, దుగరాజ పట్నం గ్రామం, కనకపల్లి వసంతమ్మ,153826, చిట్టమూరు మండలం మల్లం గ్రామం, దువ్వూరు.హేమలత, 37292, అలేటిపాడు గ్రామం, పసల దామోదర్, 48000, షేక్ ఖాదరునిసా, 265069, సయ్యద్ జలాలుద్దీన్, 453999, ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు...

## నూర్ మొబైల్ షాప్ 2వ బ్రాంచ్ ను ప్రారంభించిన నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోటలోని నల్లపరెడ్డి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి విగ్రహం సమీపంలో నూర్ మొబైల్ మార్ట్ రెండవ బ్రాంచ్ నూర్ మొబైల్స్ షాపును టీడీపీ నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నూర్ మొబైల్స్ అధినేత షేక్ నూరుల్లా వినోద్ కుమార్ రెడ్డిని పూల మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నూర్ మొబైల్స్ వారు తమ వ్యాపారంలో దినదిన అభివృద్ధి చెందుతూ కోటలోనే కాకుండా ఇతర ప్రాంతాలలో కూడా నూర్ మొబైల్స్ బ్రాంచ్ లను ప్రారంభించి బాగా అభివృద్ధి చెందాలని భగవంతుని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ మొబిన్ భాష తదితరులు ఉన్నారు...



# మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం

- స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం మొక్కలను పెంచాలి
- స్వచ్ఛమైన గాలి - కాలుష్య రహిత నగరం కోసం స్వచ్ఛ దీపావళి - గ్రీన్ దీపావళి
- మనమందరం కాలుష్యం లేకుండా పర్యావరణాన్ని కాపాడాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్







ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అందరి చేత ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ చేపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల కార్యక్రమం- చ్ఛమైన గాలి -కాలుష్య రహిత నగరం-అనే థీమ్‌తో ప్రారంభమవుతుందన్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా నేడు తిరుపతి నగరపాలక సంస్థ అధ్వర్యంలో నెహ్రూ మునిసిపల్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో నందు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంను నిర్వహించి స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం కొరకు శుభ్రమైన గాలిని ఉపయోగించడం కోసం మరిన్ని చెట్లను పెంచాలని అప్పుడే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముందుకు వెళ్ళుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచే విదానాన్ని అవలంభించుకోవాలని తెలిపారు. దీపావళి సమీపిస్తున్నందున టపాసుల వల్ల కలిగే గాలి కాలుష్యాన్ని తగ్గించడమే ఈ నెల ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి వార్డులో క్రాకర్ పొల్యూషన్ తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలనన్నారు. స్వచ్ఛ దీపావళి గ్రీన్ దీపావళి అని ఈ దీపావళికి మనమందరం పర్యావరణ అనుకూలమైన దీపాలు మరియు కొవ్వొత్తులను ఉపయోగించుకోవాలని, కాలుష్య నివారణ దిశగా ప్రజలు ముందుకు వెళ్ళాలని తెలిపారు. ప్రతి ఒక్కరు దగ్గరగా ప్రదేశాలకు వాహనముల ద్వార కాకుండా నడక ద్వార వెళ్ళుట వలన కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. స్థానిక తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రత పాటించడం అత్యంత అవసరమైందని ప్రతి నెల మూడవ శనివారం పర్యావరణహిత కార్యక్రమాలు నిరంతరంగా జరుగుతున్నాయన్నారు. గత ఆరు నెలలుగా ప్రజల, ఉపాధ్యాయుల, అధికారులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి," అని తెలిపారు."గత నెలలో పార్కు ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటడం వంటి చర్యల ద్వారా పరిశుభ్రమైన గాలి వాతావరణం సృష్టించడమే మా లక్ష్యం. గాలి కాలుష్యం తగ్గించడానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను తీసుకోవాలని సూచించారు. "మంచి గాలి ఉన్న చోటే ఆరోగ్యం ఉంటుంది. నేడు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలంటే మనందరం చెట్లు నాటాలని గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, గౌరవ మంత్రివర్యులు లోకేష్ గారు రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మలచాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలను ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహిస్తున్నారన్నారు. "మున్సిపల్ పరిధిలో ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్ గారు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ఈ సత్కార్యానికి శ్రీకారం చుట్టారని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద ప్రతి నెల మూడవ శనివారంనాడు ఒక థీమ్ ఆధారిత అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతోందని. "దీపావళి సమీపిస్తున్నందున టపాసుల వల్ల కలిగే గాలి కాలుష్యాన్ని తగ్గించడమే ఈ నెల ప్రధాన లక్ష్యం. ప్రతి వార్డులో క్రాకర్ పొల్యూషన్ తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్, నడక, సైకిల్ వంటి పర్యావరణహిత మార్గాలను ఉపయోగించాలని, చిన్న దూరాలకు కార్ లేదా బైక్ వాడకుండా నడిచి వెళ్లడం అలవాటు చేసుకోవడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చు," అని పేర్కొన్నారు. "పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరంలోని కొత్త భవనాల అనుమతులలో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు తప్పనిసరి చేశారు. సోలార్ వినియోగం పెరగడం వల్ల విద్యుత్ వినియోగం తగ్గి, శక్తి సంరక్షణ సాధ్యమవుతుందన్నారు. అనంతరం నెహ్రూ మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను పరిశిలించి తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశిలించి దుకాణా దారులకు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్, ఎస్సీ కార్పొరేషన్ మెంబర్ కుమారమ్మ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి పై జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే సమాలోచన

- 17 పంచాయితీ భవనాలు నిర్మాణానికి 32 లక్షలు చొప్పున మంజూరు
- పంచాయితీల అభివృద్ధికి రూ.5.50 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి
- కలెక్టర్, జిల్లా అధికారులకు ఎమ్మెల్యే దీపావళి శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి కెవిబి పురం

సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లను కలిసి సమాలోచన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కు, జిల్లా అధికారులకు ఎమ్మెల్యే ఆదిమూలం దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో సచివాలయం భవనాలు లేని చోట నూతన 17 పంచాయితీ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యిందన్నారు. ప్రతి పంచాయితీ భవనం నిర్మాణానికి 32 లక్షలు చొప్పున మొత్తం రూ.5.44 కోట్లు ను ప్రభుత్వం విచారణ విడుదల చేసిందన్నారు.అలాగే ఎస్సీ జనాభా ఎక్కువ ఉన్న పంచాయతీలలో త్రాగునీరు, పైప్ లైన్, స్మశానానికి రోడ్డు, మురికి కాలువ వంటి మౌలిక సదుపాయాలు కల్పన కు రూ.20 లక్షలు చొప్పున నిధులు మంజూరు అయ్యిందని ఎమ్మెల్యే వివరించారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులను కలిసి వెంటనే పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. పంచాయితీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రభుత్వం విడుదల చేసిన నిధులు సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు.అనంతరం సోషల్ వెల్ ఫేర్ డీడీ విక్రమ్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు ఎమ్మెల్యేను కలిసి జాబ్ మేళా నిర్వహణ, సంక్షేమ హాస్టళ్లు అభివృద్ధి పై చర్చించారు. జిల్లా కలెక్టర్, అధికారులు తన వినతులకు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడించారు.

# చిట్టమూరు మండల ప్రజలకు ముందుగా దీపావళి శుభాకాంక్షలు

- బాణసంచా తయారీ కేంద్రాలు మరియు షాపులు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి
- ప్రజల భద్రత శ్రేయస్సులో భాగంగా పోలీస్ వారికి సహకరించండి : ఎస్సై చిన్న బాలరామయ్య

ప్రజాభూమి ప్రతినిధి- చిట్టమూరు

ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా టపాసులు తయారుచేసిన, నిల్వ ఉంచిన, విక్రయించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు. ఎస్సై చిన్న బాలరామయ్య మాట్లాడుతూ దీపావళి పండుగను పురస్కరించుకొని కొంతమంది అక్రమార్కులు లాభాలను ఆశించి సుదూర ప్రాంతాల నుండి బాణసంచాను, వాటి తయారీ ముడి పదార్థాలను కొనుగోలు చేసి నివాస ప్రాంతాలలో నిల్వ చేయడం, కొంతమంది నివాస గృహాలనే బాణసంచా తయారీ కేంద్రాలుగా నిర్వహిస్తున్నారు. బాణసంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచిన, తయారుచేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని తెలియజేసారు.


**బాణసంచా విక్రేతలకు నియమ నిబంధనలు**

కొంతమంది ఎటువంటి ప్రభుత్వ, పోలీసు వారి అనుమతి లేకుండా అనధికారికంగా ముడి సరుకులు తీసుకువచ్చి చాటుమాటున అమ్ముకొని లాభార్జన చేసుకుంటున్నారు. ఇలా అక్రమంగా మందు గుండు సామాగ్రి నిల్వ ఉంచిన, రవాణా చేసిన, తయారుచేసిన, వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి ప్రత్యేక దాడులు నిర్వహించి వారిని అదుపులోనికి తీసుకోవడం జరుగుతుంది. బాణసంచాను తయారి, నిల్వలు, విక్రయాలు నిర్వహించేందుకు పోలీసువారి అనుమతి తప్పనిసరి నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు. ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా జనావాసాల మధ్యలో గోడాన్స్ ఏర్పాటు చేసి ప్రజా భద్రతను, ఆరోగ్యాన్ని దెబ్బతీసి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవు.బాణసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే అమ్మాలి. మిగిలిన ఎవరు విక్రయించినా చట్ట వ్యతిరేఖమే.బాణసంచా విక్రయ/తయారీ లైసెన్స్ కల్గిన దుకాణదారులు ప్రమాదాలు నివారణ కొరకు పాటించాల్సిన నియమ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి..జిల్లాలో శాశ్వత - తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల



లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలి. తాత్కాలిక లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. అగ్నిప్రమాదాలను నివరించేందుకు వీలుగా నియమ నిబంధనలు పక్కాగా పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. 18 సంవత్సరాలలోపు పిల్లలను బాణసంచా విక్రయ మరియు తయారీ పనుల్లో ఉంచుకోరాదు. లైసెన్స్ కలిగి ఉన్న విక్రయిదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించిన తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించిన దానికి లైసెన్స్ దారులదే పూర్తి బాధ్యత..జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పటల్స్ కు దూరంగా బాణసంచా తయారి, విక్రయాలు నిర్వహించాలి.దీపావళిని పురస్కరించుకొని బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచిన విక్రయాలు జరిపిన తయారుచేసిన వాటిని వినియోగించిన అటువంటి వారిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడమే కాక ప్రేలుడు చట్టం, ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గ్ని ప్రమాదాలు సంబవించిన సందర్భంలో తక్షణమే ఫైర్ సిబ్బంది కి మరియు పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలియజేసారు. ప్రజలకు బాణసంచా అక్రమ నిల్వ, విక్రయ నిబంధనలు పాటించకపోవడం వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర కార్యక్రమము



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడుపేటలోని స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర కార్యక్రమంలో శనివారం నాడు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద నుండి సి ఎస్ టి ఎస్ సెంటర్ వరకు స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర కార్యక్రమము ను సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఫాజులుల్ల మాట్లాడుతూ, ముందుగా నాయుడుపేట పట్టణంలోని ప్రతి ఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు తెలియపరిచారు టపాకాయలు కాల్చే సమయములో తగుజాగ్రతలు తీసుకోవాలీ,తథానంతరం పొల్యూషన్ కి సంబంధించి టపాకాయలు ఎక్కువగా వాడకుండా ఉండాలని తెలియపరిచారు. కాలుష్యం సంబంధించి ప్రజల్లో అవగాహన కలిగించే విధంగా సైకిల్ ర్యాలీని నిర్వహించారు. సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యానికి ,ఆరోగ్యము మరియు పొల్యూషన్ తగ్గుతుంది అని తెలియపరిచారు. పట్టణ ప్రజలకు మంచి ఆరోగ్యం ఇవ్వాలని మంచి ఉద్దేశంతో పట్టణంలోని ప్రభుత్వ స్థలాల్లో చెట్లు నాటే కార్యక్రమం కూడా జరుగుతుందని తెలిపారు. చెట్లునాటడం వల్ల పట్టణ ప్రజలకు కాలుష్యాన్ని తగ్గించి మంచి ఆక్సిజన్ విడుదల చేస్తాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఎంపీడీవో, పట్టణ ప్రజలు, విద్యార్థులు సచివాలయ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారికి పవిత్ర సమర్పణ..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన శనివారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు.ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు.



అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు.సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించనున్నారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ రమేష్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం వద్ద నుండి సీఎస్ తేజ సెంటర్ వరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ-కమీషనర్ ఫజులల్లా



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నుండి సీఎస్ తేజ సెంటర్ వరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సైకిల్ ర్యాలీ నిర్వహించిన నాయుడుపేట మున్సిపల్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ పజ్జులుల్ల, ఎంపీడీవో సురేష్ బాబు, మున్సిపాలిటీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, జడ్పీ బాలుర విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ షేక్ పజ్జులులా మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వారం పొల్యూషన్ మీద సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ప్రజలలో ఈ ర్యాలీ ద్వారా స్వచ్ఛత మీద అవగాహన కలిగే విధంగా మరియు దీపావళి సందర్భంగా పొల్యూషన్ కారణమయ్యే టపాకాయలను కాల్చడం తగ్గించే విధంగా ప్రజలలో అవగాహన కలిగేటట్టు ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు...

# సుబ్రహ్మణ్యస్వామి కార్తీక మాస నిత్య పూజోత్సవ కార్యక్రమలు -ఆలయ చైర్మన్ కమిరెడ్డి మునిశేఖర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

మల్లం గ్రామంలో వేంచేసినటువంటి శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీ కామాక్షిదేవి సమేత కోమలేశ్వర స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాస నిత్యపూజోత్సవ కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్టు తెలియజేసారు మునిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 22/10/25 నుండి 20/11/25 గురువారం వరకు స్వామివారికి నిత్యము భక్తుల గోత్రనామాలతోటి పంచామృతాభిషేకం సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపారాధన పూజ జరుపబడును, కార్తీక శుద్ధ సప్తమి (కోటి సోమవారం) రోజున బిల్వ వృక్షం దగ్గర స్వామి వారి యొక్క సాలిగ్రామాలకు విశేష అభిషేకము, కార్తీక్ ద ఏకాదశి రోజున స్వామివారికి తులసివనమున విశేషా అర్చనఅభిషేకం, కార్తీక పౌర్ణమి రోజున స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదరాభిషేకము మరియు విశేష దీప పూజా కార్యక్రమం, కార్తీక బహుళ అమావాస్య రోజున జ్యోతిర్లింగోత్సవ పూజ కార్యక్రమం, మరియు మరియు శ్రీవల్లి దేవసేన సమేత స్వయంభూషుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు కామాక్షి దేవ సమేత కోమలేశ్వర స్వామి వారికి శాంతి కళ్యాణ మహోత్సవము, పుష్పయాగం, స్వామివారి కోనేరు నందు దీపాలు వదులుట పై విశేష కార్యక్రమం అన్ని కూడా కార్తీకమాస ముందు జరుపబడును కావున భక్తులందరూ కూడా ఈ పూజా కార్యక్రమం చేయించదల్చుకున్నవారు 500 రూపాయలు పట్టి మీయొక్క గోత్రనామములు దేవస్థానం నందు నమోదు చేయించుకోగలరు ఇట్లు చేయించుకున్న వారికి చివరి రోజున స్వామి వారి యొక్క దివ్య ప్రసాదం మరియు కంకణములు ఇవ్వబడును. వివరాములకు 91107663809 9849524900, 9704313065, 9550585857 దేవస్థానం కమిటీ నంబర్లకు తెలపగలరు అని తెలియజేసారు.

# వాకాడు ఆర్టీసీ డిపో వద్ద రెండవ రోజు సమస్యల పరిష్కారం పై కార్మికులు ధర్నా



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు ఆర్టీసీ బస్సు డిపోలో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజనల్ కమిటీ పిలుపు మేరకు శనివారం రెండవ రోజు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎంయూ డిపో అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ..డిపోలో సమస్యల పై వాకాడు డిపో మేనేజర్ మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారన్నారు. ఆర్టీసీ అధికారులు డిపో సమస్యల పై కార్మికులను చర్చలకు ఇచ్చినప్పటికీ సానుకూలంగా జరగనందన డిపో వద్ద మూడు రోజుల పాటు నిరసన తెలియ చేయడం జరిగిందన్నారు. గవర్నమెంట్ ప్రతిపాదించిన మహిళా సెలవులను కండక్టర్లకు ఆమోదించాలని కండక్టర్లు డ్యూటీ చేసినప్పటికీ మొత్తం ఆబ్సెంట్లు వెయ్యకూడదని 281 ఎడిసి రాజయ్య ఉద్యోగస్థుడి మాట తీరు ప్రవర్తనను డిపో ఉద్యోగస్తులతో మార్చుకోవాలని డిమాండ్ చేశారు. కేఎంపిఎల్ పైన వేధింపులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన సిక్ కి హెడ్ ఆఫీస్, తిరుపతి జిల్లా డిపిటిఓ జీతంతో కూడిన లీవ్ ఇవ్వాలని అని సర్కులర్ ఇచ్చిన విధులకు హాజరు కావడంలేదని ఆబ్సెంట్ వేస్తున్నారు. డిపో మేనేజర్ కి అనుచరుడుకి చార్ట్ ఉన్న వాళ్ళని పక్కన పెట్టి ఇష్టం వచ్చిన చార్ట్ డ్యూటీ అతనికి ఇస్తున్నారు. డి.పి.టి.ఓ, ఈడి.ఏ అసోసియేషన్ నాయకుడిని అవుట్ గోయింగ్ చాట్ నందు ఉంచకూడదని సర్కులర్ ఇచ్చిన దానిని పక్కన పెట్టి వాళ్లనే కొనసాగిస్తున్నారు. ఈ నెల 10వ తేదీన కార్మికులను చర్చలకు పిలవడం జరిగిందన్నారు. దీనికి కూడా డిపో మేనేజర్ స్పందించకపోవడం వల్ల శుక్రవారం, శనివారం ధర్నా చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ, ఉపాధ్యక్షులు పురుషోత్తం, సురేష్, గ్యారేజ్ కార్యదర్శి శ్రీనివాసులు, డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

# కందలిలో లీజులు ముగిసిన గెలాక్సీ మైన్ లో అక్రమ్ మైనింగ్

- వేల టన్నులు తెల్ల రాయితో పాటు అనేక ఖనిజాలు తరలింపు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- రాయల్టీ లేదు, అనుమతులు లేవు అయినా మనల్ని అడిగే వారు ఎవరు? ఆపే వారు ఎవరు అంటున్న మైనింగ్ మాఫియా..
- ప్రభుత్వ భూమికి మైనింగ్ లీజు లు ముగిసినా సొంత భూమిలా వ్యవహరిస్తున్న లీజు దారులు
- గెలాక్సీ మైన్ లో నెంబర్ వన్ క్వాలిటీ తెల్లరాయి, ఇతర ఖనిజ నిక్షేపాలు వీటి విలువ వేలకోట్లు, అందుకే లీజు ముగిసినా మైన్ లో అక్రమ మైనింగ్
- కొందరు అధికారులకు వ్యవస్థలని నియంత్రించే కొందరికి కొంత చెల్లించి వందల కోట్ల రూపాయలు దోచుకుంటున్న మైనింగ్ మాఫియా
- లీజులు ముగిసిన మైన్ లో ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసి ఆ మైన్ లను ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు?
- లీజుకు అప్లై చేస్తే మైనింగ్ చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్టా?
- మళ్ళీ పెట్రేగి పోతున్న మైనింగ్ మాఫియా..యదేచ్ఛగా అక్రమ మైనింగ్, భారీగా పేలుళ్ళు, నిత్యం వందల టన్నుల తెల్ల బంగారం రాయి తరలింపు

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు రూరల్

ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పడరాని కష్టాలు పడుతూ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే రంగాల పై దృష్టి పెట్టాలని ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో మైనింగ్ ద్వారా ప్రస్తుతం వస్తున్న సుమారు 1700 వందల కోట్లు రూపాయల ఆదాయాన్ని 3వేల కోట్ల రూపాయలుకు పెంచాలని మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు ముకేష్ కుమార్ మీనా, ముఖర్జీలతో నిన్ననే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తూ వుంటే ఇక్కడ అక్రమ మైనింగ్ ద్వారా మైనింగ్ డాన్ లు ప్రభుత్వ సంపద అప్పనంగా కాజేస్తున్నారు. దీని పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి..తిరుపతి జిల్లా గూడూరు రూరల్ మండలం కందలి సమీపంలో వున్న గెలాక్సీ మైన్ కు 2024 నవంబర్ కు 50 ఏళ్ల లీజు గడువు ముగిసింది. గడువు ముగిసిన మైన్ లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం





ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. కానీ ఇక్కడ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రభుత్వం లేదు నిబంధనలు లేవు చట్టం లేదు చట్టం అమలు పరిచే వారు లేరు అసలు వ్యవస్థ లేదు అన్నట్టు లీజులు ముగిసిన మైండ్లో విచ్చల విడిగా అక్రమ మైనింగ్ చేస్తూ వందల కోట్ల రూపాయలు దోచేస్తూ ఉన్నారు. ఏదైనా మైనింగ్ చేయాలంటే ముందుగా ప్రభుత్వం నుండి మైనింగ్ లీజుతో పాటు పర్యావరణం అనుమతులు, ఇండియన్ మైనింగ్ బ్యూరో అనుమతులు తప్పనిసరి. మైనింగ్ చేస్తే ఖనిజాన్ని బట్టి ప్రభుత్వానికి టన్నుకు ఇంత అని లాయల్టీ కట్టాలి ఇలా ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుంది. కానీ గూడూరు రూరల్ లోని కందలిలో ఉన్న గెలాక్సీ మైన్ కు లీజులు ముగిసి సంవత్సరం పూర్తి కావస్తున్నా ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదు. ఇదే మైన్ కు పాత యజమాని లీజులు మరో 20 ఏళ్ళు పొడిగించాలని అప్లై చేసుకున్నారు. కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు రాలేదు. కానీ ఈ గెలాక్సీ మైన్ లో తెల్లరాయితో పాటు వందల కోట్ల రూపాయలు విలువ చేసే ఖనిజ నిక్షేపాలు విపరీతంగా వుండడంతో మైనింగ్ మాఫియా గెలాక్సీ మైన్ ను వదిలి వెళ్ళేందుకు సిద్ధంగా లేదు. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా మైనింగ్ చేస్తూ నిత్యం తెల్లరాయి తో పాటు టన్నుల కొద్దీ ఖనిజం రాష్ట్రాలు తరలిస్తూ ప్రభుత్వ సంపద వందల కోట్లు రూపాయలు అక్రమంగా దోచేస్తూ ఉన్నారు. అక్రమ మైనింగ్ అడ్డుకోవాల్సిన జిల్లా మైనింగ్ అధికారులు, విజిలెన్స్ అధికారులు ఇతర శాఖల అధికారులులో కొందరికి కవర్ల రూపంలో అందుతుండడంతో పాటు కూటమి ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్న కొంత మంది కీలక నేతలు ఈ మైనింగ్ మాఫియాకు అండగా నిలబడడంతో గెలాక్సీ మైన్ లో నిత్యం అక్రమ మైనింగ్ మూడు యంత్రాలు ఆరు టిప్పర్లు తో కళ కళ లాడుతూ ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ అక్రమ మైనింగ్ వ్యవహారం పై దృష్టి సారించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు...

## దుగరాజపట్నం సచివాలయం తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం దుగరాజపట్నం సచివాలయం ఎం పీడీవో ఎం సాయిప్రసాద్ శనివారం తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా సచివాలయంలో ఉన్న పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఎనర్జీ అసిస్టెంట్ విధులు పట్ల సరిగ్గా హాజరుకానందువల్ల షోకాజ్ నోటీసు జారీ చేయవలసిందిగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సురేష్ బాబు వారికి ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీవో మాట్లాడుతూ సిబ్బంది విధులు పట్ల ఎలాంటి అలక్ష్యం లేకుండా క్రమశిక్షణతో సచివాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం వారు ఇస్తున్నటువంటి సంక్షేమ ఫలాలను అందించవలసిందిగా, తమకు కేటాయించిన సర్వేలను సకాలంలో పూర్తి చేస్తూ మండలాన్ని జిల్లా పరిధిలో ముందంజలో ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్లతో పచ్చదనం

### – శ్రీకాళహస్తిలో స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

పట్టణ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం భాగంగా పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో భారీ స్థాయిలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుర్రప్ప శెట్టి, డి.వి. నారాయణ, కిట్టు, ఆర్ముగం, సాజిద్, సతీష్, రమణయ్యతో పాటు పురపాలక శాఖ అధికారులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు వైభవంగా శని మహా ప్రదోష పూజలు



నాగలాపురం, ప్రజభూమి ప్రతినిధి:నాగలాపురం

నాగలాపురం మండలం సురుటుపల్లిలోని శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం శని మహా ప్రదోష పూజలు అత్యంత వైభవం గా జరిగాయి. శని ప్రదోషం సందర్భంగా శ్రీ నందీశ్వర స్వామికి, శ్రీ వాల్మీకేశ్వర స్వామి వారికి ఏకకాలంలో శని ప్రదోష అభిషేకాలు, పూజలు అత్యంత వైభవంగా నిర్వహిం చారు. అభిషేకం అనంతరం స్వామి అమ్మవార్లను మరియు ప్రదోష నందీశ్వర స్వామి వారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ధూప దీప నైవేద్యములు, మహాదీపారాధనలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యవేడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఆలయ ఛైర్మెన్ పద్మనాభ రాజు, ఆలయ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ బోర్డు మెంబర్లు శ్రీనివాసులు నాయుడు, జయంతి, హంస, కవిత, నెల్సన్ మండేలా, హేమంతకుమార్, నాగభూషణమ్మ, కూటమినాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు దీపావళి జరుపుకున్న వీక్ష ది స్కూల్

### చీకటిని తుడిచి, వెలుగుతో ముందుకు సాగుదాం

**డాక్టర్ ఆర్.కె. రెడ్డి**



ప్రజాభూమి – ప్రతినిధి తిరుపతి నేర విభాగం

ఆర్.కె. గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్‌లో విద్యార్థులు, ఉపా ధ్యాయులు కలిసి ఉత్సాహంగా ముందస్తు దీపావళి వేడుకలు జరు పుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దీపాలంకరణలు, సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, నృత్యాలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా ఆర్. కె ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ ఆర్.కె. రెడ్డి మాట్లాడుతూ..దీపావళి పండుగ మన జీవితాల్లో వెలుగులు నింపే పండుగ. విద్యార్థులు జ్ఞానం అనే దీపాన్ని వెలిగించి తమ భవిష్యత్తును ప్రకాశవంతం చేసుకోవాలి అని తెలిపారు. ఆర్.కె ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ ఆర్.కె.విమల మాట్లాడుతూ.. వెలుగు అనేది విజ్ఞానం, ఆశ, ధైర్యానికి ప్రతీక. ప్రతి విద్యార్థి కృషి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి దీపాలు వెలిగించి స్వీట్‌లు పంచుకున్నారు. చివరగా అందరూ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు...

## ముఖ్యమంత్రి సహాయ నిధి కిందా చెక్కు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన పనబాక నాగభూషణమ్మ బాధిత మహిళలకు శనివారం గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 67,850 చెక్కును పంపిణీ చేశారు. నాగభూషణమ్మ భర్త కిష్టయ్య అనారోగ్యముతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. టిడిపి సీనియర్ నాయకుడు తుమ్మల మోహన్ నాయుడు కుటుంబం ఆర్థిక పరిస్థితి తెలుసుకొని ఎమ్మెల్యే సహకారముతో సీఎం.ఆర్.ఎఫ్ కు దరఖాస్తు చేయించారు. ఈ రోజు ఎమ్మెల్యే చేతుల మీదుగా నాగభూషణమ్మ చెక్కు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయుడుతో పాటు, వాకాడు మండలం టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనారోగ్యానికి గురైన వారు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోనవల్సిందిగా మోహన్ నాయుడు కోరుచున్నారు...

## స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

ప్రతి నెల మూడో శనివారం జరిగేటటువంటి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం అని నినాదంతో ప్రజలలో అవగాహన మరియు ప్రతిజ్ఞ కార్యక్రమము నిర్వహించడమైనది. అందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుచ్చినాయుడు కండిగ నందు ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది మరియు ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ – ఆంధ్ర పై ప్రతిజ్ఞ చేయించడం అయినది. స్వచ్ఛమైన గాలి ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించవచ్చని తెలిపారు. మానవాళి మనగడకు వాతావరణంలోని వాయువులలో ఆక్సిజన్ చాలా అవసరం. వాతావరణంలో నైట్రోజన్, హైడ్రోజన్, హీలియం, మీథేన్, క్రిప్టాన్, ఆర్గాన్, జినోన్, ఆక్సిజన్, కార్బన్డయాక్సైడ్ మరియు నియోన్ అనే పది రకాల వాయువులు ఉంటాయి. అందులో నైట్రోజన్ 78 శాతం, ఆక్సిజన్ 16 శాతము ఉంటుంది. మన శరీరానికి మరియు అవయవాలకు మెదడుకు ఆక్సిజన్ సమృద్ధిగా అందితేనే అవి అన్నియు సక్రమంగా పని చేస్తాయి. కాబట్టి వాతావరణంలో లభించేటటువంటి ఈ ఆక్సిజన్ ను మనము కలుషితము కాకుండా కాపాడుకోవాలి అంటే మొక్కలను విరివిగా నాటడం ద్వారా చెట్లు నుండి ఆక్సిజన్ ఎక్కువగా లభిస్తుంది. అలాగే వాతావరణం లో ఉండేటటువంటి మలినాలను దుమ్ము దూళిని చెట్లు అడ్డగిస్తాయి. అలాగే రవాణాకు ఉపయోగపడేటటువంటి వాహనాలను తగ్గించి వాడటం, ఎలక్ట్రికల్ వాహనాలను పెంచుకోవడం, సైకిల్ వాడటం, నడవడం, వాహనాలకు కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రములను పొందడం, ప్లాస్టిక్ ను పూర్తిగా మానివేయడం, చెత్తా చెదారాలను సక్రమమైన పద్ధతిలో డిస్పోస్ చేయడం, టపాకాయలను పేల్చకుండా వాటి ద్వారా కాలుష్యము కాకుండా నివారించే ఇటువంటి చర్యలు చేకూర్చడం ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా స్వచ్ఛమైన గాలిని పీల్చుకొని ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చని తెలపడమైనది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...


## వాకాడు లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ ఎంపీడీఓ ఆఫీస్ నుండి అశోక స్తంభం వరకు వాకాడు మండల ఎంపీడీవో ఎం సాయి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మూడవ శనివారం నాడు స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహించమని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నారని, ప్రతి ఒక్కరు స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని,ఈరోజు థీమ్ అయినటువంటి క్లీన్ ఎయిర్ పై అవగాహన పెంచుకొని అపరిశుభ్రత వాతావరణాన్ని నివారించాలని ప్రతి ఒక్కరు వ్యక్తిగత రవాణా వ్యవస్థ వైపు కాకుండా ప్రజా రవాణా వ్యవస్థ వినియోగించుకోవాలని అదేవిధంగా గృహ ఉపయోగ కోసం ఎక్కువ విద్యుత్ వాడకుండా సౌర శక్తిని వినియోగించాలని, ప్రతి ఒక్కరు కూడా వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారవేయకుండా నిర్ణీత ప్రదేశాల నందు మాత్రమే వేయాలని ఇందుకోసం ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన చెత్త వాహనాలను వినియోగించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపు నందు సచివాలయ సిబ్బందితో స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో కలిసి ర్యాలీగా క్లీన్ ఎయిర్ కు సంబంధించిన నినాదాలను నినాదిస్తూ ఉద్యమంలా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు మండల తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్,ఎంఈఓ నసీమ్ అలీ,పంచాయతీ రాజ్ ఏఈఈ కిరణ్, ఏపీఓ విజయమ్మ, వెలుగు సిసి మాధవి, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో ఆర్టిఐ కమిషనర్



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి శనివారం ఆర్టిఐ కమిషనర్ చావాలి సునీల్, కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి దర్శనానికి విచ్చేసారు. ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేకంగా అంతరాలయ దర్శనం మరియు వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్ఓ రవి, డిప్యూటీ తాసిల్దార్ అనిల్, వీఆర్వో కుమార్ పాల్గొన్నారు.

## నూతన కోర్టు భవనం నిర్మాణం కొరకు స్థలం పరిశీలన -జిల్లా న్యాయమూర్తి అరుణాసారిక



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సత్యవేడు మండల కేంద్రానికి చేరుకున్న జిల్లా న్యాయమూర్తి అరుణాసారిక, సత్యవేడు సివిల్ జూనియర్ కోర్టు న్యాయమూర్తి వెంకట నాగరాజుతో కలిసి శనివారం కొత్త భవన నిర్మాణం కొరకు స్థలాలను పరిశీలించారు. ఇందులో భాగంగా మొదటగా మండల కేంద్రంలోని సి హెచ్ సి లో నిర్మించిన కొత్త భవనాన్ని పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణం కావడంతో ప్రజల అనుకూలం కొరకు ఆ ప్రాంతాన్ని కోర్టుకు వాడుకోవడానికి జిల్లా న్యాయమూర్తి నిరాకరించారు. దానిని అనుసరించి మండల కేంద్రంలోని స్పోర్ట్స్ అథారిటీ వారి ఇండోర్ స్టేడియంను పరిశీలించారు. తాత్కాలికంగా నూతన భవన నిర్మాణం వరకు ఇప్పుడున్న కోర్టును ఇక్కడకు మార్చడానికి అంగీకరించారు. అనంతరం నూతన కోర్టు భవనం నిర్మాణం కొరకు స్థానిక తాసిల్దార్ రాజశేఖర్ తో కలిసి ప్రస్తుతం సంత నిర్వహిస్తున్న సర్వే నెంబర్ 274- 1 లోని 3.5 ఎకరాల భూమిని పరిశీలించి ఆమోదించారు. జిల్లా న్యాయమూర్తి అరుణాసారిక, ఆర్ అండ్ బి ఎస్ సి రాజా నాయక్ వద్ద కొత్తగా నిర్మించనున్న మూడు అంతస్తుల కోర్టు భవన నిర్మాణాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని సబ్ జైలును పరిశీలించారు. అక్కడి స్థితిగతులను గురించి న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మురళి నాయుడు, ఎస్సై రామస్వామి, న్యాయవాదుల భారతదేశం చైర్మన్ వెంకటేశ్వర్లు, కోశాధికారి జాన్, సీనియర్ లాయర్లు మధు, ఆర్ అండ్ బి డి ఇ అమర్నాథ్, ఏయ్ ఇజ్రాయిల్, పలువురు ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నవెంకటేశ్వర స్వామికి కటికహస్తం, అభయ హస్తం విరాళం



ప్రజా భూమి ప్రతినిధి అప్పలాయగుంట

శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి 3 లక్షలు 50 వేల రూపాయలు విలువచేసే కటిక హస్తం, అభయ హస్తమును తిరుపతికి చెందిన మోహన్ లావణ్య దంపతులు అందజేశారు. టిటిడి అనుబంధ ఆలయం అప్పలాయగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి తిరుపతికి చెందిన మోహన్ లావణ్య దంపతులు భక్తిశ్రద్ధలతో 1. 624 కేజీలు వెండితో తయారుచేసిన కటిక హస్తం, అభయ హస్తం బంగారు తాపడం వేసి స్వామివారికి బహుకరించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## టీటీడీ ముద్రణాలయంలో ఘనంగా ఆయుధ పూజ



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి

తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ఎదురుగా గల ముద్రణాలయంలో శనివారం ఆయుధపూజ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ముద్రణాలయాన్ని అందంగా అలంకరించి అర్చకులు వేదమంత్రాలు పఠిస్తూ యంత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ గల డిటిపి, ఆఫ్‌సెట్, మిషన్ సెక్షన్, ఆర్టిస్టు, బైండింగ్ విభాగాల్లోని యంత్రాలకు ఆయుధపూజ చేశారు. జెఈవో వి. వీరబ్రహ్మం, ముద్రణాలయం డెప్యూటీ ఈవో విజయ్‌కుమార్, పిఆర్‌వో(ఎఫ్ఏసి) కుమారి నీలిమ, యూనియన్ నాయకులు ఎన్. శ్రీనివాసన్, వి.కె.శ్రీనివాసులు, శ్రీనివాసమూర్తి, అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లాలో నెల పాటు నిర్వహించిన జి ఎస్ టి 2.0 అవగాహన కార్యక్రమాలు

## నేడు పండుగ వాతావరణంలో సూపర్ జి ఎస్ టి - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం ముగింపు



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు

కేంద్ర ప్రభుత్వం జి ఎస్ టి 2.0 లో ద్వారా తీసుకువచ్చిన సంస్కారణలో భాగంగా వినియోగదారులకు కలిగే ప్రయోజనాల పై నెల రోజుల పాటు జిల్లాలో నిర్వహించిన సూపర్ జి ఎస్ టి -సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ముగింపు సభ అక్టోబర్ 19న నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జి ఎస్ టి 2.0 ల ద్వారా ధరలు చాలా తగ్గి వినియోగదారునికి ఊరట కలుతుందన్నారు. ధరల తగ్గింపు వివరాల పై ప్రజలకు అవగాహన కలిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో సూపర్ జి ఎస్ టి -సూపర్ సేవింగ్స్ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ముగింపు సందర్భంగా చిత్తూరులోని పివికెఎన్ కళాశాల సమీపంలోని జ్యోతి రావు పులే భవనంలో స్టేట్ కమర్షియల్ ట్యాక్స్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో వివిధ వాణిజ్య స్టాల్స్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని, అధికారులు వివిధ వర్తక వ్యాపారులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్, చిత్తూరు ఆర్డిఓ లు కార్యక్రమ పూర్తి పర్యవేక్షణ చేయాలని, డిఆర్డిఏ డిపిఎం, చిత్తూరు తహశీల్దార్, కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్లు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, జిల్లా ఉద్యాన అధికారి ఫ్రూట్ స్టాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డియాస్ ఏర్పాటు చిత్తూరు అర్బన్ తహశీల్దార్, పారిశుద్ధ్య నిర్వహణ చిత్తూరు మున్సిపల్ కమిషనర్, నిరంతరాయ విద్యుత్ మరియు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఏపిఎస్ పిడిసిఎల్ ఎస్ఈ ని, సాంస్కృతిక కార్యక్రమ ఏర్పాటు జిల్లా టూరిజం అధికారి చూసుకోవాలన్నారు. డిఆర్డిఏ, మెప్మా పిడి లు కార్యక్రమ నిర్వహణ పై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించి అధిక సంఖ్య లో ప్రజలు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు.

# సబ్సిడీ సోలార్ ప్యానల్ ఏర్పాటు

- ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా సబ్సిడీ
- సదస్సులో మండలపరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు.
- సోలార్ ప్యానల్స్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చు.



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు: ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా ఏపీ వ్యాప్తంగా ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను సబ్సిడీ ధరలకు ఏర్పాటు చేస్తారు అని సత్యవేడు మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తిరుపతి చెల్లాటూరు ఇంజనీరింగ్ ఆటోమిషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సోలార్ ప్యానల్స్ జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై అవగాహన సదస్సు జరిగింది. పరిపాలనాధికారి త్రివిక్రమరావు అక్కడ ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్సును పరిశీలించి చెల్లాటూరు ఇంజనీరింగ్ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రివిక్రమరావు మాట్లాడుతూ ఇండ్లపై కప్పుపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు వల్ల విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చని తిరుపతి జిల్లా చెప్పారు. జీఎస్టీ తగ్గింపు వల్ల అనేక వస్తువుల ధరలు తగ్గాయన్నారు. ఇందులో భాగంగానే ఇండ్లపై ఏర్పాటు చేసుకునే సోలార్ ప్యానల్స్పై కూడా జీఎస్టీ తగ్గిందన్నారు. ఇండ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు తగ్గుతుందన్నారు. చెల్లాటూరు ఇంజనీరింగ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రవితేజ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంలో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఈ క్రమంలో ఒక కిలోవాట్ సామర్థ్యం ఉన్న సోలార్ ప్యానల్ ఏర్పాటుకు 30,000 సబ్సిడీ, రెండు కిలోవాట్లకు 60 వేలు, మూడు కిలో వాట్లకు 78 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందన్నారు. పైగా సోలార్ ప్యానల్స్పై కూడా ప్రస్తుతం జీఎస్టీ తగ్గడం వల్ల గతంలో మూడు కిలో వాట్లకు రెండు లక్షల పదివేల రూపాయలు ఉంటే ప్రస్తుతం ఎనిమిది వేల రూపాయలు జీఎస్టీ తగ్గింది అన్నారు. దీని ప్రయోజనాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇండ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి,టిడిపి నాయకులు శివ కుమార్ నాయుడు, జడేరిబాబు,ధనశేఖర్,చెల్లాటూరు ఇంజనీరింగ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరిప్రియ,సోలార్ సాంకేతిక నిపుణులు భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతిపై దళారులను నమ్మి మోసపోకండి - భక్తులకు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు వినతి





ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

కలియుగ దైవం శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి కోసం దళారులను నమ్మి మోసపోవద్దని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు శనివారం భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవలి కాలంలో కొందరు దళారులు, మధ్యవర్తులు శ్రీవారి దర్శనం పేరుతో భక్తులను పలు మార్గాల ద్వారా మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా టిటిడిలోను, ప్రభావిత స్థానాల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులమని కొందరు మాయమాటలతో మెరుగైన శ్రీవారి బ్రేక్ దర్శనం, ఆర్జిత సేవలు, వసతి కల్పిస్తామని ప్రలోభ పెడుతున్నట్లు భక్తుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి. ఇలాంటి నకిలీ వ్యక్తులు భక్తుల నుండి భారీ మొత్తాలు వసూలు చేసి మోసం చేస్తున్నట్లు అనేక ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే భక్తులను మోసం చేస్తున్న దళారులను టిటిడి గుర్తించి సదరు దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందువలన నా మనవి ఏమనగా భక్తులందరూ శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి లాంటి టిటిడి సేవలకు సంబంధించి దేవస్థానం సైట్ లో మొబైల్ యాప్ ద్వారా ఆన్ లైన్ లో తమ ఆధార్ కార్డు ఆధారంగా బుక్ చేసుకోవాలని కోరారు. టిటిడి సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 155257 ను సంప్రదించాలన్నారు. దళారులపై అనుమానం వస్తే టిటిడి విజిలెన్స్ అధికారులు 0877-2263828 సదరు ఫోన్ నెంబర్ లో నిరంతరం అందుబాటులో ఉంటారని, ఫిర్యాదు చేయాలని సూచించారు. మనమందరం కలిసి తిరుమల పవిత్రతను, భద్రతను కాపాడుకుందామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు.

# భక్తి ప్రపత్తులతో ప్రదోష పూజలు..



ప్రజాభూమి - పిచ్చాటూరు : మండలంలోని సిద్ధి రాజు కండ్రిగ లో కొలువైన శ్రీ గౌరీ సమేత సోమనాథేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తి ప్రపత్తుల తో ప్రదోష పూజలు చేశారు. శనివారం సాయంత్రం నందీశ్వరుడికి ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చందనం పన్నీరులతో అభిషే కాలు చేసి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం నందీశ్వరుడినికి పుష్పాలంకరణ జరిపి మహా, కుంభ, నక్షత్ర హారతులు పట్టారు. తదనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రాకారోత్సవం నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ధర్మ కర్త జ్యోతి రాజు, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు

# దీపం జ్ఞానానికి సంకేతం!

## -శ్రీ గాయత్రి స్కూల్లో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి - పొదలకూరు దీపం జ్ఞానానికి సంకేతమని శ్రీ గాయత్రి స్కూల్ కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. శనివారం స్కూల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ పండుగల్లో దీపావళికు ప్రత్యేకమైన స్థానముందన్నారు. మనలో వున్న అజ్ఞానపు చీకట్లను పారద్రోలి, జ్ఞానమనే వెలుగులను పంచే పండుగ దీపావళి అన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రముఖ్యత గురించి వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. స్కూల్ ఆవరణంలో దీపాలు వెలిగించి, చిచ్చుబుడ్లు కాల్చారు. అనంతరం నరకాసురుని బొమ్మను దహనం చేశారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించిన ఎమ్మార్వో నవీన్



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నాడు మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం నుండి కొత్తగుంట వరకు మండల ఎమ్మార్వో నవీన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ముఖ్య అతిధిగా ఎంపీడీవో ఉమ మహేశ్వరావు పాల్గొన్నారు ఎంపీడీఓ మాట్లాడుతూ మూడవ శనివారం నాడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహించమని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నారని, ప్రతి ఒక్కరు స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని క్లీన్ ఎయిర్ పై అవగాహన పెంచుకొని అపరిశుభ్రత వాతావరణాన్ని నివారించాలని ప్రతి ఒక్కరు వ్యక్తిగత రవాణా వ్యవస్థ వైపు కాకుండా ప్రజా రవాణా వ్యవస్థ వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరు కూడా వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారవేయకుండా నిర్ణీత ప్రదేశాల నందు మాత్రమే వేయాలని ఇందుకోసం ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన చెత్త వాహనాలను వినియోగించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపు నందు సచివాలయ సిబ్బందితో కలిసి ర్యాలీగా క్లీన్ ఎయిర్ కు సంబంధించిన నినాదాలను నినాదిస్తూ ఉద్యమంలా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు మండల తహసిల్దార్ నవీన్ కలసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్ కండ్రిగ నూతన ఎస్ఐ గా హరిప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

నూతన ఎస్ఐ గా భాధ్యతలు స్వీకరించిన హరి ప్రసాద్. ఈయన తిరుపతి ఎస్పీ కార్యాలయంలో ఎస్ఐ గా పని చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాల అరికడతామని దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఈవ్ టీజింగ్, పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలిపారు...

# వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి అప్పలాయగుంట

తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అప్పలాయగుంట గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతి తిరుమల దేవస్థానం కు చెందిన ఆలయమైన శ్రీ దేవీ భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తమిళ పెరటాసి చివరి శనివారం సాయంత్రం శ్రీ దేవీ భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి వైభవంగా గ్రామోత్సవం జరిగినది. శనివారం సాయంత్రం శ్రీ దేవీ భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారిని అలంకార మండపంలో బంగారు తిరుచ్చి వాహనానంపై అధిరోహించి స్వామి అమ్మవార్ల కు నైవేద్యం సమర్పించిన తరువాత వివిధ రకాలుగా హారతులు ఇచ్చారు. 356 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. అనంతరం అప్పలాయగుంట గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి వద్ద మహిళలు కర్పూర హారతులు ఇచ్చి తమ మొక్కును తీర్చుకున్నారు.

# ఆరూరు గ్రామ ప్రజలకు ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన

## - టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నేలమల్లి ముత్తు రాజా



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకే దీపావళి అని, చీకట్లను పారద్రోలి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు వెల్లివిరియాలని ఆరూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నేలమల్లి ముత్తరాజ , ముందుగా ఆరూరు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సరదాలు, సంబరాలు, దీపాల వెలుగులు, బాణాసంచాల జిలుగులతో కుటుంబాలు సంతోషాలతో వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. కోటి కాంతుల చిరునవ్వులతో జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని, సురక్షితంగా బాణసంచాను కాల్చి, పర్యావరణ హితంగా పండుగను జరుపుకోవాలని ముత్తు రాజా చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు ప్రజలంతా దీవెనలు ఇవ్వాలని, ఆశీర్వాదాలు పలకాలని కోరారు.

# వాకాడు సివిల్ సప్లై ఎం.యల్.ఎస్ పాయింట్ లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

## -ఎం.ఎల్.ఎస్ పాయింట్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో పరిసరాలు క్లిన్ అండ్ గ్రీన్




ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల లోని సివిల్ సప్లై ఎం.ఎల్.ఎస్ పాయింట్ నందు శనివారం గోడౌన్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లో హమాలీలు గోడౌన్ పరిసరాల లోని పిచ్చి మొక్కల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం జరిగింది ఈ కార్యక్రమం లో గోడౌన్ ఇంచార్ మాట్లాడుతూ మూడవ శనివారం నాడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహించమని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నారని, ప్రతి ఒక్కరు స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని ప్రతి ఒక్కరు కూడా వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారవేయకుండా నిర్ణీత ప్రదేశాల నందు మాత్రమే వేయాలని ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిఇఓ కస్తూరి బాబు, హమాలీ మేస్త్రి పుచ్చలపల్లి రవిచంద్ర, రెండవ మేస్త్రి హరికృష్ణ, స్విపర్ వెంకటసుబ్బయ్య హమాలీలు పాలుగోన్నారు.

# వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి పవిత్ర సమర్పణ



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి

శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన శనివారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించనున్నారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ రమేష్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



**శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్.**

ప్రజాభూమి



ఆదివారం 19 ,అక్టోబర్ 2025

## దమ్ముంటే నకిలీ లిక్కర్ దందాపై సీబీఐ విచారణ కోరాలి

- మద్యం షాపుల్లో ఎందుకు తనిఖీలు చేయడం లేదు?
- నకిలీ లిక్కర్ నిందితులపై చర్యలు తీసుకునే ఉద్దేశం లేదా?
- బాటిళ్లపై క్యూఆర్ కోడ్ పెట్టేసి చేతులు దులిపేసుకుంటారా?

: మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ప్రశ్నలు



**ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం:**

ప్రభుత్వ పెద్దల అండదండలతోనే రాష్ట్రంలో నకిలీ లిక్కర్ దందా యథేచ్ఛగా సాగుతోందని, అందుకు తగ్గట్టుగానే సీఎం చంద్రబాబు మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ పెట్టేసి చేతులు దులిపేసుకున్నారని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ "చంద్రబాబుకి దమ్ముంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ములకలచెరువులో భారీ స్థాయిలో నకిలీ లిక్కర్ తయారీ యూనిట్ బయటపడిన తర్వాతైనా మద్యం షాపుల్లో తనిఖీలు చేయకపోవడంతో పాటు జయచంద్రా రెడ్డి, జనార్దన్ రావు, కట్టా సురేంద్ర నాయుడు వంటి టీడీపీ నాయకులను కాపాడేందుకు చేస్తున్న ప్రయత్నాలు చూస్తుంటే, ఈ ప్రభుత్వ ఉద్దేశాలు అర్థమవుతున్నాయని అన్నారు. లిక్కర్ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయి, ఆ కంపును వైయస్సార్సీపీకి అంటించాలన్న కుట్రతోనే జోగి రమేష్‌ను అక్రమంగా ఇరికించే కుట్ర జరుగుతోందని, చంద్రబాబుకి దమ్ముంటే దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించాలని సాకె శైలజానాథ్ డిమాండ్ చేశారు.ములకలచెరువు నకిలీ లిక్కర్ దందా వెనుక తెలుగుదేశం నాయకుడు, ఆ పార్టీ తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ జయచంద్ర రెడ్డి పాత్ర ఆధారాలతో సహా బయటపడినా ఇంతవరకు ఆయన్ను అరెస్టు చేయలేదు. పెద్ద స్థాయిలో ప్రభుత్వ పెద్దల అండదండలున్నాయని తెలిసినా ఎలాంటి చర్యలు లేవు. కానీ సీఎం చంద్రబాబు ఇంతవరకు నిందితులపై చర్యలు తీసుకోవడం కానీ, కనీసం తీసుకుంటామని చెప్పడం కానీ చేయడం లేదంటే ఇది ప్రభుత్వ సహకారంతోనే నడుస్తుందనడంలో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. ఈవీఎంల పైన ఉన్న విశ్వాసంతో అధికారంలోకి వస్తామని నమ్మకంతో ఆఫ్రికాలో లిక్కర్ వ్యాపారులున్న జయచంద్రా రెడ్డిని ఎన్నికలకు మూడు నెలల ముందు పార్టీలో చేర్చుకుని టికెట్ ఇచ్చారు. అధికారంలోకి రాగానే ములకలచెరువులో నకిలీ లిక్కర్ తయారీ యూనిట్ నెలకొల్పి దాని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులున్న డిస్టిలరీల నుంచి లిక్కర్ కొనుగోలు చేయకుండా దాని స్థానంలో ములకలచెరువులో తయారు చేసిన నకిలీ లిక్కర్ తోనే యథేచ్ఛగా వ్యాపారం చేస్తూ మద్యపాన ప్రియుల ప్రాణాలతో చెలగాటం ఆడటమే కాకుండా 16 నెలలుగా భారీగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇది ప్రభుత్వమే సాగిస్తున్న నకిలీ లిక్కర్ వ్యాపారం అని చెప్పడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే లిక్కర్ షాపులను లాటరీలో టీడీపీ వారికే దక్కేలా పోలీసులు, అధికారులను మోహరించారు. వాటికి అనుబంధంగా పర్మిట్ రూమ్‌లకు పర్మిషన్ ఇచ్చి ఒక్కో గ్రామంలో మూడు నాలుగు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి వాటి ద్వారా విచ్చలవిడిగా నకిలీ లిక్కర్ సరఫరా, వినియోగాన్ని భారీగా పెంచేసి అందినకాడికి దోచేస్తున్నారు.నకిలీ లిక్కర్ దందా వ్యవహారం బయటపడింది. ప్రభుత్వ అండదండలతోనే నకిలీ మద్యం తయారు చేసి అడ్డదారిలో విక్రయిస్తున్నారని మద్యపాన ప్రియులకు అర్థమయ్యాక నిందితులపై చర్యలు తీసుకునేలా మద్యం షాపుల్లో తనిఖీలు చేయకుండా క్యూఆర్ కోడ్ పెడుతున్నామని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గుచేటు. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్ విధానం అమల్లో ఉన్నా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలగించివేసింది. ఇప్పుడు నకిలీ గుట్టురట్టవడంతో 16 నెలల తర్వాత మళ్లీ తీసుకొస్తున్నట్టు చెప్పడం అంటే ఇన్నాళ్లు దోచుకున్నామని అంగీకరించినట్టే కదా? అడ్డగోలుగా దందాలు చేసి దొరికినప్పుడల్లా సిట్ పేరుతో మాఫీ చేయడం కూటమి ప్రభుత్వానికి అలవాటైంది. ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం, ములకలచెరువు, అనకాపల్లి, ఏలూరులో కుటీర పరిశ్రమలా నకిలీ లిక్కర్ పరిశ్రమ నడవడం సాధ్యం కాదు. చంద్రబాబుకి ఏమాత్రం నిజాయితీ ఉన్నాసరే నకిలీ లిక్కర్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలి.కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైంది. కనీసం పదో తరగతి పరీక్షలు సక్రమంగా నిర్వహించలేకపోయింది. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సరైన వైద్యం అందించలేక వారి చావులకు కారణమైంది. కురుపాం గురుకుల హాస్టల్‌లో పచ్చ కామెర్లతో (హెపటైటిస్ ఏ) ఇద్దరు విద్యార్థినులు మరణించడానికి వైద్యశాఖకు సంబంధం లేదని వైద్యశాఖ మంత్రి ప్రకటించారు. అలా అయితే పవన్ కళ్యాణ్ నేతృత్వం వహించే పంచాయతీరాజ్, నారా లోకేశ్ నిర్వహించే విద్యాశాఖ వైఫల్యాలే వారి మరణాలకు కారణం కాదా? దీనిపై ఆ మంత్రులిద్దరూ ఎందుకు స్పందించడం లేదు? కూటమి ప్రభుత్వ దాదాపు ఏడాదిన్నర పాలనలో ప్రజలకు మేలు చేసే కార్యక్రమం ఒక్కటీ జరగలేదు. చంద్రబాబుకు ప్రజాపాలన చేతకావడం లేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ప్రతీకార రాజకీయాలు, డైవర్షన్ పాలిటిక్స్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తుంటే ఈ ప్రభుత్వానికి నచ్చడం లేదు. అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారు. చంద్రబాబు, నారా లోకేశ్ చేస్తున్న రెడ్ బుక్ పాలిటిక్స్ రాష్ట్రానికి మంచిది కాదు. ప్రభుత్వ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడంతోనే అభివృద్ధి జరిగిపోతుందని అన్నట్టు రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు భ్రమలు కల్పిస్తున్నారు. మంత్రివర్గ సమావేశాలన్నీ భూ కేటాయింపుల కోసమే జరుగుతున్నాయన్న అనుమానాలు కలుగుతున్నాయి. దోచిపెట్టడం తప్ప ఈ 16 నెలల్లో జరిగిన అభివృద్ధి శూన్యం. నకిలీ లిక్కర్, కురుపాంలో విద్యార్థుల మృతి ఘటనలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తక్షణం స్పందించాలి" అని శైలజానాథ్ డిమాండ్ చేశారు.

## సౌర విద్యుత్ వినియోగించండి ..

### వాయు కాలుష్యాన్ని తగ్గించండి

జిల్లా కలెక్టర్

**ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం**



గృహాలపై సౌర శక్తి ఫలకాలను ఏర్పాటు చేసుకొని సౌర విద్యుత్ వినియోగిస్తూ వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ ప్రధాన ద్వారం నుండి సాయిబాబా గుడి వరకు ప్రధానమంత్రి-సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన వినియోగంపై నగర ప్రజలకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ప్రతి ఇంటికి సౌరశక్తి.. సుస్థిర భారత్ కు బాట, పర్యావరణ రక్షణకు.. సౌర శక్తి మన కర్తవ్యం అంటూ పలు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహాలపై సౌర శక్తి ఫలకాల ఏర్పాటుతో సొంతంగా వినియోగించుకోవడంతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని, పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ .78 వేల వరకు ఇస్తున్న సబ్సిడీ రాయితీలను పొందడమేకాకుండా, బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. దీనికి వివిధ బ్యాంకులు ఋణ సౌకర్యం కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గృహాలకు సరఫరా అవుతున్న విద్యుత్ చాలా వరకు థర్మల్ పవర్ విద్యుత్ ద్వారా వస్తోందని, అందుకు బొగ్గును కాల్చడం ద్వారా ఉత్పత్తి అవుతుందని, దీనివల్ల వాయు కాలుష్యం పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో సౌర విద్యుత్తును వినియోగించడం ద్వారా వాయు కాలుష్యం తగ్గించడంలో కృషి చేసిన వాళ్ళు అవుతారని, ఆ దిశగా ప్రజలందరూ సౌర విద్యుత్ వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ర్యాలీలో జిల్లా కలెక్టర్ తో పాటు విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమల దేవస్థానంలో భక్తుల రద్దీ

**ప్రజా భూమి ద్వారకాతిరుమల ప్రతినిధి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో స్వామికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో ఆలయానికి తెల్లవారుజాము నుండే స్వామివారిని దర్శించేకునేందుకు భక్తులు, వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో స్వామివారి వైకుంఠ క్యూ కాంప్లెక్స్ లో ఐదు కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. పలువురు యాత్రికులు ముందుగా కేశఖండనశాలలో మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్శనానంతరం వారంతా స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ప్రతిరోజు లాగా కాకుండా శనివారం నాడు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి భక్తులు రద్దీతో గోవింద నామస్మరణ మారుమోగింది. స్వామివారి దర్శనాల అనంతరం దేవస్థానం అన్న ప్రసాదశాలలో భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## భక్తులతోనే కూర్చుని అమ్మవారి ప్రసాదం స్వీకరించాలి

**అన్నప్రసాద విభాగ ఏఈవో, సూపరెన్టెంట్ కు ఈవో ఆదేశాలు**

**అన్నప్రసాద విభాగం ప్రక్షాళన చేపట్టిన దుర్గగుడి ఈవో**

**భక్తులను గౌరవించడం నేర్చుకోవాలి**

**శీనా నాయక్ చర్యలను అభినందిస్తున్న అమ్మవారి భక్తులు**

**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**



దుర్గ గుడిలో సామాన్య భక్తులతో వ్యవహరించే తీరు అదే విధంగా వారికి అన్న ప్రసాద విభాగంలో మర్యాదగా వ్యవహరించాలని భక్తులతోనే కూర్చుని అన్న ప్రసాదం స్వీకరించాలని ఏఈఓ, సూపర్డెంట్ కు దుర్గగుడి ఈవో శీనా నాయక్ ఆదేశించారు ఆలయానికి వచ్చిన భక్తులతో ఆయన మమేకమై వారితో పాటు కూర్చుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు దుర్గగుడి అన్నప్రసాద విభాగాన్ని ప్రక్షాళనకు స్వీకారం చుట్టి సంస్కరణలు చేపట్టిన శీనా నాయకులు భక్తులు అభినందిస్తున్నారు. విజయవాడ దుర్గ గుడి. అమ్మవారి సన్నిధిలో భక్తులకు ఏర్పాటు చేసిన సదుపాయాల గురించి ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ శనివారం మధ్యాహ్నం మహా మండపం 7 వ అంతస్తు నుండి మెట్లమార్గం లో అన్న ప్రసాదశాల వద్దకు చేరుకొని, క్యూ లైన్ లో భక్తులతో మాట్లాడి ఎంత సమయం నుండి అన్న ప్రసాదం నిమిత్తం వేచి ఉన్నారో తెలుసుకున్నారు. దర్శనం సమయం ఎంత పట్టింది అనేది అడుగగా ధర్మ దర్శనం త్వరగా అయిందని,



అన్నదానం క్యూ లోకి ఇప్పుడే వచ్చామని భక్తులు తెలిపారు.భోజనం చేస్తున్న భక్తులతో మాట్లాడి సంతృప్తి స్థాయి తెలుసుకున్నారు. అమ్మవారి అన్న ప్రసాదం బాగా ఏర్పాటు చేస్తున్నారని భక్తులు పేర్కొన్నారు.అనంతరం భక్తులతో కలసి ఈవో శీనా నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.రాంబాబు, అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్ రంగారావు అన్నప్రసాదం స్వీకరించారు. ప్రతీ రోజు అన్నప్రసాధం విభాగం ఏ ఈవో, సూపరెండెంట్ లు భక్తులతో కలసి భోజనం చేయాలని, పదార్ధాల రుచి గురించి భోజనాలు పూర్తి అయ్యేలోపు నివేదిక ఇవ్వాలని, భక్తులకు సరిపడినంత ఆహారం ఏర్పాటు చేయాలని, ఓం శ్రీ కనక దుర్గాయనమహ స్తోత్రం ఛాంటింగ్ నిరంతరం అన్న ప్రసాదశాలలో వినిపించేలా చర్యలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు.అనంతరం మెట్ల నుండి మహా మండపం క్రిందకు చేరుకొని వినియోగంలో లేని సామాగ్రి తీసివేయాలని, లిఫ్ట్ ప్రాంతంలో మరిన్ని బెంచీలు భక్తుల కోసం ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.ఆలయంలో ఆధ్యాత్మికత పెంపొందేలా చర్యలు తీసుకోవాలని, శ్లోకాలు,భక్తి సూత్రాల బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు.

## ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా సాగిన మంత్రుల బృందం సమావేశం

**అమరావతి ప్రజా భూమి ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ పెండింగ్ అంశాలపై ఎపి సచివాలయం 5వ భవనంలో మంత్రుల బృందం(జిఓఎం)ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈసమావేశంలో రాష్ట్ర ఆర్థిక,పౌరసరఫరాలు,వైద్య ఆరోగ్య శాఖల మంత్రులు పయ్యావుల కేశవ్,నాదెండ్ల మనోహర్,సత్యకుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రధానంగా ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డిఏలు సహా ఇతర అంశాలపై మంత్రుల బృందం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించింది. ఈసమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి సానుకూలంగా,మానవతా దృక్పదంతో ఉన్నారని స్పష్టం చేశారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమైనందున ఉద్యోగుల సమస్యలను తగిన రీతిలో పరిష్కరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలపై గురువారం సియం ప్రత్యేకంగా మూడు గంటలపాటు మంత్రుల బృందం,అధికారులుతో చర్చించడం జరిగిందని తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆర్థికపరైన అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సియం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలను పరిష్కరించే దిశలో ప్రభుత్వం తగిన కసరత్తు చేస్తోందని తెలిపారు. అందుకు సంబంధించి ఇప్పటికే జెఎస్సి సమావేశం నిర్వహించగా మరలా మంత్రుల బృందం సమావేశం ద్వారా ఉద్యోగుల సమస్యలన్నిటనీ తెల్సుకోవడం జరిగిందని అన్నారు. ఈరోజు అనగా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి వర్యుల క్యాంపు కార్యాలయంలో సియం మంత్రుల బృందం,అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించనున్నారని ఈసమావేశానికి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కూడా హాజరు కావాలని కోరారు. ఈసమావేశంలో సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు,ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్,వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్,సిడిఎంఏ జి.సంపత్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈసమావేశంలో గుర్తింపు పొందిందిన ఉద్యోగ సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు. ఎపి ఎన్జిజిఓ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్,ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరి యు.మనోహర్,రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఎస్టియు సాయి శ్రీనివాస్,పిఆర్టియు ఎం.కృష్టయ్య, యుటిఎఫ్ ఎన్.వెంకటేశ్వర్లు, ఎపి టిఎఫ్ జి.హృదయరాజు,ఎపి గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కె.ఆర్ సూర్య నారాయణ,ఎపి ఉపాధ్యాయ సంఘం ఎస్.బాలాజి,ఎపి కోఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ టివి.ఫణిపేర్రాజు,ఎపి గవర్నమెంట్ వెహికల్ డ్రైవర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఎస్.శ్రీనివాసరావు, ఆల్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ క్లాస్ 4 ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్ ఎస్.మల్లేశ్వర రావు, ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిఎస్ఎన్ శాస్త్రి,ప్రసాద రావు, స్టేట్ గవర్నమెంట్ ఫెన్సనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఆయా సంఘాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై మేధోమధన సదస్సు

**జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



జై భీమ్ రావ్ భారత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ తలపెట్టిన మేధోమధన సదస్సు కాకినాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాకినాడ ఇంద్రపాలెం సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలో వేసి అక్కడినుండి కలెక్టరేట్ మీదుగా ర్యాలీగా బయలుదేరి డా బిఆర్ అంబేద్కర్ భవన్ వద్దకు చేరుకొని ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పై మేధోమాధన సదస్సు నిర్వహించారు. మొదటిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్సీరామ్, పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది జగ్గారపు మల్లికార్జున అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జై భీమ్ రావ్ భారత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ హాజరు కాగా, విశిష్ట అతిథులుగా మాజీ మంత్రి కురసాల కనబాబు మాజీ ఎంపీ వంగ గీత విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఒక హాస్పటల్ నిర్మాణం చేయాలంటే 5 నుండి 60 కోట్ల రూపాయలు అవసరం అవుతుందని, బహుజనులను చదువుకు దూరం చేయాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పి పి పి విధానం అంటే కూటమి ప్రభుత్వానికి ఇప్పటికీ కూడా పూర్తి అవగాహన రాలేదని, కేవలం బినామీలకు దూచిపెట్టడానికే పిపిపి విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ఆరాటపడుతున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ కనుక చేస్తే పేద మధ్య దొరికితే విద్యార్థులు డాక్టర్లు చదివే అవకాశం పూర్తిగా లేకుండా పోతుందన్నారు. కోట్లు ఖర్చుపెట్టి డాక్టర్లు చదివే అవసరం ఎవరికి ఉంటుందని, ఇదంతా కోటమే ప్రభుత్వం పేదవారిని పేదవారిలా ఉంచడమే వారి ప్రధాన లక్ష్యమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి 5 వేల 600కోట్ల రూపాయలు బడ్జెట్లో వెచిస్తే మిగిలిన 3 వేల కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం కేటాయించలేక ప్రైవేటీకరణ చేస్తుందని విమర్శించారు. సంవత్సరానికి 1000 కోట్ల రూపాయలు చొప్పున బడ్జెట్లో కేటాయించిన మూడు సంవత్సరాల 17 మెడికల్ కాలేజీలు పూర్తవుతాయని ఈ మాత్రం అవగాహన లేకుండా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారంటే సిగ్గుచేటన్నారు. నిరుపేదల విద్యార్థుల డాక్టర్ అనే డ్రీమ్ ను కూటమి ప్రభుత్వం బద్దలు చేస్తుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మాత్రమే తమకు ప్రామాణికమన్నారు. 33 సంవత్సరాల లీజుకు ఇచ్చిన పిపిపి విధానం వల్ల వేల కోట్ల రూపాయల ధనార్జన చేయడం జరుగు తుందన్నారు. పిపిపి విధానంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ బినామీలు మాత్రమే ఉన్నారని తెలియజేశారు. ఈ విధానంతో క్వాలిటీ లేని డాక్టర్లు రేపు సమాజంలోకి రాబోతారన్నారు. 11 వేల కోట్ల రూపాయల భూమిని కారు చౌకగా ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని దీనిని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామన్నారు. దీనిపై కేవలం 10వేల రూపాయలు ఖర్చు చేసి 11 వేల రూపాయల భూమిని కాపాడమని జడల శ్రావణ్ కుమార్ తెలియజేశారు. పిఠాపురం ప్రజలు బాధపడుతున్నారని దేశం మొత్తం పిఠాపురం వైపు చూస్తుందన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు వెనక ఇప్పుడు పిఠాపురం ప్రజలు దేశం వైపు చూస్తున్నారని ఏదైనా చేశారు. రియల్ స్టార్ కి రియల్ స్టార్ కి చాలా తేడా ఉందని పవన్ కళ్యాణ్ అది గుర్తించాలన్నారు. నాలుగు లక్షల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని నకిలీ మద్యంతో చాలా జాగ్రత్తగా కోటమీ ప్రభుత్వం వ్యవహరించాలన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ఫోటో ఎందుకు ఉండాలో తెలియజేయాలని దీనిపై రాజు లేని పోరాటం న్యాయస్థానంలో చేయడం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా జై భీమ్ రావ్ భారత పార్టీ నుండి ఎనిమిది లక్షల సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి కన్నబాబు, వంగా గీత మాట్లాడుతూ మేధావులలో 10 పేర్లు రాయాలంటే మొదటి పేరు జడ శ్రావణ్ కుమార్ పేరు రాస్తానని, చాలాసార్లు జడ శ్రావణ్ కుమార్ ను కలవాలనుకున్నాను కానీ మొదటిసారిగా కాకినాడలో కలుస్తానని అనుకోలేదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో మేధోమధన సదస్సు పెట్టడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజల పట్ల బాధ్యత లేకుండా కోటమే ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల్లోకి వచ్చిన మొదటి వ్యక్తి జడ శ్రావణ్ కుమార్ అని, దిగువ మధ్యతరగతి వాళ్ళు బాగుండాలని జగన్ కోరుకునే వారిని ఎనిమిది వేల కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేయాలని జగన్ భావిస్తే దానిని ప్రైవేటీకరణ చేయాలని స్వతంత్ర ఆలోచనలతో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.

మూడు వేల కోట్ల రూపాయలు వెచ్చించి మిగిలిన మెడికల్ కాలేజీ ల నిర్మాణాలు చేపట్టలేక పోవటం కోటప్ప ప్రభుత్వం అపవిజయమన్నారు. ఒకరోజు హాస్పిటల్ లో ఉండాలంటే 20 నుండి 25 వేల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి నేడు ఉందని, గత 15 రోజులుగా డాక్టర్లు సమ్మె చేస్తుంటే కనీసం వారిని పిలిచి మాట్లాడలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఆగిపోతున్న గుండెలను తిరిగి కొట్టుకునే విధంగా చేసిన వైయస్సార్ సేవలు గత ప్రభుత్వంలో కరోనా సమయంలో చేసిన జగన్మోహన్ రెడ్డి సేవలో ఆంధ్ర ప్రజలు ఎప్పుడు గుర్తుపెట్టుకుంటారన్నారు. పీహెచ్సీ, సిహెచ్సీ లలో 72 రకాల మందులను ఇంకా ప్రభుత్వం అందించే 14 రకాల ఉచిత టెస్టులను చేసేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని విమర్శించారు. పార్వతీపురం కేంద్రంలో 230 మంది చిన్నారులు అస్వస్థకు గురై కామెర్లు వస్తే 120 మంది చిన్నారులను కేజీహెచ్ లో చేర్పించే స్థాయికి కూటమి ప్రభుత్వం ఉందన్నారు. త్రాగే నీళ్లలో మలమూత్రాలు వచ్చాయని రిపోర్టు వచ్చిందన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఎక్కడ కూడా బయట పెట్టకుండా ఉంచడం సిగ్గుచేట్టన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఏనుగుపల్లి కృష్ణ, జై బీమ్ రావ్ భారత పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడిశెట్టి వీరబాబు గుగ్గిలపు హరీష్,కాకినాడ స్మార్ట్ సిటీ నియోజకవర్గం ఇంచార్జ్ గింజల చక్రవర్తి,డాక్టర్ భానుమతి, సీనియర్ న్యాయవాదులు పృధ్వి, శ్రీనివాస్, వైకాపా మహిళా నాయకులు రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, కృష్ణప్రియ, రాగిరెడ్డి బన్నీ, విద్యాసాగర్, హసేన్, ఎస్ఎఫ్ఐ సూరిబాబు, సతీష్, జీవివి వెంకటేశ్వరరావు, కాకిలేటి రవీంద్ర, సిద్ధాంతపు కొండబాబు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాయితీలు... ప్రోత్సాహకాలతో నేతన్నలు ఆర్థికంగా వృద్ధి చెందాలి

మాజీ మంత్రి ప్రత్తిపాటి.

**ఉత్తమ పనితీరు.. నైపుణ్యంతో నేత కార్మికులు.. చిలకలూరిపేట చేనేతకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలి.**

**ఒక్కొక్కరికీ రూ.60వేల చొప్పున 37మంది చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి, కూటమి నేతలు**

**ప్రజాభూమి ప్రతినిధి,చిలకనూరిపేట**



ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను నేతపనివారు సద్వినియోగం చేసుకోవాలని, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సదాశయంతో ప్రోత్సాహకాలు అందిస్తున్నాయనే వాస్తవాన్ని చేనేత కార్మికులు గ్రహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కుల్ని అందించారు. నేత పనిలో ప్రభుత్వ సాయంతో శిక్షణ పొంది, చేనేత ఉత్పత్తులు తయారుచేస్తున్న 37 మందికి ఒక్కొక్కరికీ రూ.60వేల విలువైన చెక్కుల్నికూటమినాయకులతో కలిసి కార్మికులకు అందచేసిన ప్రత్తిపాటి..అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వ ప్రోత్సాహకాలతో సొంతగా యూనిట్లు ఏర్పాటుచేసి, నేత పనిలో రాణించాలని, తమ నైపుణ్యంతో రాష్ట్రం గర్వించేస్థాయిలో చిలకలూరిపేట చేనేతకు గుర్తింపు తీసుకురావాలని ప్రత్తిపాటి కార్మికులకు సూచించారు. ప్రభుత్వ రాయితీలు దుర్వినియోగం చేస్తే దాని ప్రభావం అందరిపై పడుతుందనే నిజాన్ని నేతకార్మికులు గ్రహించాలన్నారు. నేతపనిలో సాంకేతిక పరిజ్ఞానం మేళవించాలని, అప్పుడే పని సులభమై.. ఉత్పత్తి అధికమవుతుందన్నారు. ఉత్తమ పనితీరుతో మంచి ఫలితాలు సాధిస్తే.. బ్యాంకులు కూడా నేత కార్మికులకు విరివిగా రుణాలిస్తాయని, అప్పుడు ప్రభుత్వాల సాయం లేకుండానే వారు రాణించవచ్చని ప్రత్తిపాటి తెలిపారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, ఇనగంటి జగదీష్ , బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, రంజిత్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, సాంమూర్తి, అధికారులు ఎడి సాయి ప్రసాద్, డివో ఉమ మహేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 13

ఆదివారం 19, అక్టోబర్ 2025

## జిల్లాలో 10,650 ఇళ్ళు పూర్తి, వివిధ దశల్లో ఉన్న

# 1695 ఇళ్ళు ఈనెలలో పూర్తి చెయ్యాలి

- ఇల్లు - మన గౌరవం' తో లబ్ధిదారులు ఇండ్లను పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలి.
- జిల్లాలో ఈ రోజు నిర్వహిస్తున్న 31 మెగా హౌసింగ్ డే అవగాహన సదస్సులు ద్వారా మంచి ప్రగతిని సాధించాలి.
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

పెదవేగి మండలం నడిపల్లి కొత్తూరు కాలనీలో శనివారం వివిధ దశల్లో ఉన్న గృహాలను స్వయంగా పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాయంతో పాటు డ్వాక్రా సంఘాల్లో ఉంటే మరో రూ 35 వేలు సాయం తీసుకుని పూర్తి చేసుకోవాలి కదా, ఎస్సి,ఎస్టీ, బిసి అయితే అదనంగా రూ 50 వేలు సాయం కూడా అందజేశాము కదా అని జిల్లా కలెక్టరు తెలిపారు. చిన్న చిన్న పనులు పెండింగు ఉన్నవి కూడా ఇల్లు పూర్తిచేసుకోలేక పోతే ఏలా అని జిల్లా కలెక్టరు ప్రశ్నించారు. బిల్లులు జమ అయినప్పుడు సిబ్బంది మీకు వచ్చి చెబుతున్నారా అని జిల్లా కలెక్టరు ఆరా తీశారు. వేరే ఇంటిలో అద్దెకు ఉంటున్నారు, కనీసం రూ 2 వేలు బాడుగ ఇస్తారు కదా ఇల్లు పూర్తి చేసుకుంటే రూ 2 వేలు ఆదా అవుతుందికదా అని జిల్లా కలెక్టరు హితవు పలికారు. ఇంత సమయం ఇచ్చినా ఇల్లు పూర్తి చేసుకోలేకపోయారని, వేరే వారికి కేటాయించుట పెద్ద పనికాదని, అయితే ఇల్లు మీతో పూర్తి చేయించి, గృహప్రవేశాలు చేయించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం, జిల్లా యంత్రాంగం పట్టుదల అని జిల్లా కలెక్టరు హితబోధ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ గ్రామంలో 169 మంజూరు కాగా 79 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అయితే మిగతా 90 ఇళ్ళ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని ఈ రోజు ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులకు ఉన్న ఇబ్బందులు తెలుసుకుని, ఈ నెల చివరినాటికి పూర్తి చెయ్యాలని అవగాహన కల్పించామన్నారు. ప్రతి లబ్ధిదారులతో ఎప్పటిలోగా పూర్తి చేసుకుంటారో అని ఒక కాగితం మీద వ్రాసి ఇమ్మన్నామని, దీనివల్ల వారికి బాధ్యతతో పాటు మన 'ఇల్లు - మన గౌరవం'తో పూర్తి చేసుకుంటారనే ఆలోచనతో ఈ రోజు జిల్లా వ్యాప్తంగా 31 మెగా హౌసింగ్ డే అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని, మిగిలిన 1695 గృహ నిర్మాణాలు పూర్తిచెయ్యాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి మంచి ప్రగతిని సాధించి, గృహప్రవేశాలకు సిద్ధం చెయ్యాలని ఆదేశించామని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో మకాం వేసి ఈ నెల చివరినాటికి నూటికి నూరుశాతం ఇండ్లను పూర్తి చేసి పూర్తిస్థాయిలో నివేదికను సమర్పించాలని ఆదేశించామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గృహనిర్మాణ పిడి జి.సత్యనారాయణ, జిల్లా ఆర్డబ్ల్యుయస్ యస్ఇ జి.త్రినాధబాబు, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ, తహశీల్దారు యస్.డి. భ్రమరాంబ, యంపిడివో కె.రవికుమార్, డిఇ టి.వివేకానంద రావు, ఏఇ కె.ఉదయ కిరణ్ చౌదరి, ఇంజనీరింగు అసిస్టెంట్లు, మండల ఇంచార్జిలు, గృహ నిర్మాణశాఖ ఉద్యోగులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజాభూమిప్రతినిధి - కుక్కునూరు

కుక్కునూరు మండలం చీ రవల్లి గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం 5వ మండల మహా సభల్లో 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా వరుస మహాలక్ష్మి కార్యదర్శి షేక్ ఖాసిం ఉపాధ్యక్షు లుగా మేడి పల్లి బాబు సహాయ కార్యదర్శిగా బుర్రి రాములు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి నాగేందర్రావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో మండలంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించామని వాటి పరిష్కారానికి రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించాలని తీర్మానించామని అన్నారు పత్తి కింటాకు కేవలం 4300 మాత్రమే ఇస్తున్నారని 10 వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ పని దినాలు 200 రోజులు చేయాలని 600 వేతనం ఇవ్వాలని పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని తునికాకు బోనస్ ఇవ్వాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కొత్తూరు నిర్వాసితులకు వారికి కేటాయించిన ఇళ్లకు అలాట్మెంట్ ఆర్డర్ ఇవ్వాలని వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చేయాలని ఈ మహాసభలో తీర్మానించినట్లు తెలిపారు ఈ మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ధర్మం సాయి కిరణ్ గిరిజన సంఘం నాయకులు పట్ల లక్ష్మయ్య ఓకే ముత్తయ్య మీడియం కృష్ణ బాలరాజు సావిత్రి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు

## సి, డి గ్రేడ్ విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

### పెదపాడు ఎంఈఓ నరసింహమూర్తి



ప్రజా భూమి ప్రతినిధి - పెదపాడు

చదువులో వెనుకబడిన సి ,డి గ్రేడ్ విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత ప్రత్యేక శ్రద్ధ కనపరిచి వారు విద్యలో రాణించేలా కృషి చేయాలని పెదపాడు మండలం ఎంఈఓ ఎస్. నరసింహమూర్తి అన్నారు. పెదపాడు జెడ్ పి హైస్కూలులో శనివారం ఉపాధ్యాయులకు జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ లో పాల్గొన్న ఎంఈఓ నరసింహ మూర్తి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో ఆంగ్లం, తెలుగు భాషల్లో చదవడం, రాయడంతో పాటు ప్రతి విద్యార్థి కి గణితంలో నాలుగు ప్రక్రియలు, 20 వరకుఎక్కాలు అనర్గళంగా చెప్పగలిగేలా నేర్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలో కూడా నాణ్యతతో కూడిన విద్యను అందించేలా ఉపాధ్యాయులు బోధన జరపాలని అన్నారు. పెదపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక ,ఉన్నత స్థాయిప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. సమయపాలన పాటించడంతోపాటు, బోధనపై మరింత శ్రద్ధ వహించి, సేవాభావంతో పనిచేసి కార్పొరేట్ కి ధీటుగా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులను ఆకర్షించేలా విధులను నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో వీరమ్మకుంట ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్,క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోహన్ గుప్తా మల్లీశ్వరి దంపతుల శాతాభిషేక వేడుకకు హాజరైన ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు

శనివారం నాడు స్థానిక వట్లూరు క్రాంతి కళ్యాణ వేదికలో మడిపల్లి మోహన్ గుప్తా మల్లీశ్వరి దంపతుల శతాభిషేక వేడుక మాంగల్య ధారణ మహోత్సవంనకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరైనారు.ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎ ఎం సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్, జనసేన నాయకులు నారా శేషు, టిడిపి నాయకులు పయిడేటి రఘు, గుప్తా ఆఫీసు మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావేత్తగా కలగర నాగలింగేశ్వర రావు సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో ఇటీవల తుది శ్వాస విడిచిన ఏలూరు మండల మాజీ ఎంపీపీ, విద్యావేత్త స్వర్గీయ కలగర. నాగలింగేశ్వరరావు సంస్మరణ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పాల్గొని వారి చిత్రటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం స్వర్గీయ కలగర. నాగలింగేశ్వర రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఏలూరు మండలంలోని గ్రామాల్లో ప్రజల దగ్గర ఎంతో అభిమానాన్ని సొంతం చేసుకుని ఎంపీపీగా ఎన్నికై ప్రజలకు సేవలందించిన నాయకుడిగా, 70 సంవత్సరాల క్రితమే చాటపర్రు నుంచి వెళ్ళి అమెరికా లోని న్యూయార్క్ నగరంలో ఉన్నత విద్యను అభ్యసించిన విద్యాధికుడుగా, తాను పొందిన విద్యాజ్ఞానాన్ని తిరిగి చాటపరు గ్రామం చేరుకుని ఎంతో మందికి మంచి భవిష్యత్తు అందించేలా సేవలు అందించి, ప్రముఖ విశ్వవిద్యాలయమైన కేఎల్ యూనివర్సిటీ ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతి చెందడంలో తనదైన శైలిలో సలహాలు, సూచనలను ఇచ్చి కేఎల్ యూనివర్సిటీ విజయాన్ని ప్రోత్సహించిన ఒక గొప్ప విద్యావేత్తగా, మేధావిగా స్వర్గీయ కలగర. నాగలింగేశ్వర రావు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి - ద్వారకాతిరుమల



జంగారెడ్డిగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో గల ద్వారకాతిరుమల మండలం లో ద్వారకాతిరుమల జడ్పీ హైస్కూ నందు అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పి.వెంకట్రావు మాట్లాడుతూ. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు బాలికలు మారాలని అన్నారు. బాల్య వివాహాలు అరికట్టాలని ప్రతి బాలికకు చదువుకునే స్వేచ ఉందని బాగా చదువుకుని అన్ని రంగాలలో రాణించాలని తెలియచేశారు. సూపర్వైజర్లు మరియు మహిళా సంరక్షణ కార్యదర్శులు మాట్లాడుతూ బాలికలకు చక్కటి ఎదుగుదల,వ్యక్తిగత పరిశుభ్రత , పౌష్టికాహారం గూర్చి అవగాహన మరియు బాలికలు ఎదుగుదల కోసం కేంద్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన బేటీ బచావో బేటి పడావో, ఫోక్సో ఆక్ట్ బాల్య వివాహ నిషేధ చట్టం,గుడ్ టచ్ బెడ్ టచ్ వాటిపై అవగాహన కల్పించారు దానిలో భాగంగా వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు బాలికలు ఆర్థికంగా ఎదగాలంటే అన్ని విషయాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. భయాన్ని విడిచిపెట్టినట్లయితే భవిష్యత్ అందంగా ఉంటుందని చెప్పారు. విద్యార్థి దశ నుండే ఈ అలవాటు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండలం లోని అంగన్వాడీ సూపర్వైసర్లు,టి,మేరీ, కె మణి ,మరియు ,మహిళా కార్యదర్శులు టి. కమల, ఎ యన్ యం రమ్య పాఠశాల హెచ్ యం సరళ మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ కార్యకర్తలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం మాదక ద్రవ్యాలు అనే నరకాసురుడు లేనప్పుడే ప్రతి ఇంటి లో అసలైన దీపావళి



ప్రజా భూమి ప్రతినిధి - పిఠాపురం

మద్యం మాదక ద్రవ్యల వ్యతిరేకపోరాట నాయకులు వేమగిరి తలుపులియ్య మాట్లాడుతూ పూర్వం పురాణాల ప్రకారం నరకాసురుడు అనే వ్యక్తి ప్రతి ఒక్కరికీని బాధ గురి చేసేవాడు అతనిని సంహరించినప్పుడు ప్రజలు అందరూ గొప్పగా పండుగ చేసుకొని దీపాలకాంతులతో పండుగ జరుపుకొనేవారు. కానీ మద్యం మాదక ద్రవ్యాలనే నరకాసురుడు ప్రతి కుటుంబాన్ని ఛిన్న బిన్నంగా చేసి యువతను మద్యం మత్తులో మొదట కిక్కునిస్తుందని తరువాత నెత్తురు కక్కిస్తుంది అని వేదన తో తెలియజేస్తున్నాము. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఆయా ప్రభుత్వలు మద్యాన్నే ఆదాయ వనరుగా చూడటం చాలా దురదృష్టకరం అని బాధ పడుతూ తెలియజేశారు. మద్యం మాదక ద్రవ్యాలు వలన యువత లివరు కిడ్నీలు ఊపిరితిత్తులు గుండె సంబంధిత వ్యాధులతో పాటు బి పి షుగర్ ఈ కార్యక్రమం లో లోడ సూరిబాబు ఎం.ఆర్ .పి.ఎస్ నాయకులు వేమగిరి సూరి సత్యనారాయణ, దూలపల్లి అప్పయ్యమ్మ. వేమగిరి చిన్నారి, వేమగిరి వెంకటలక్ష్మి, వేమగిరి మరియ, మోర్తా కుశలన్నా చెల్లూరి పండు, వల్లూరి సత్తిబాబు, వేమగిరి గౌరీ, వేమగిరి యేసుబాబు, వేమగిరి శ్రీలత, వేమగిరి చక్రమ్మా, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమల దేవస్థానంలో భక్తుల రద్దీ



ప్రజా భూమి ప్రతినిధి - ద్వారకాతిరుమల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో స్వామికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో ఆలయానికి తెల్లవారుజాము స్వామివారిని దర్శించేకునేందుకు భక్తులు, వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో స్వామివారి వైకుంఠ క్యూ కాంప్లెక్స్ లో ఐదు కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. పలువురు యాత్రికలు ముందుగా కేశఖండనశాలలో మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్శనానంతరం వారంతా స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ప్రతిరోజు లాగా కాకుండా శనివారం నాడు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి భక్తులు రద్దీతో గోవింద నామస్మరణ మారుమ్రోగింది. స్వామివారి దర్శనాల అనంతరం దేవస్థానం అన్న ప్రసాదశాలందు భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాలలో బాలికల హాస్టల్ పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ప్రారంభించుటకు తగిన వసతులు ఉన్నవి, లేనివి చూచుటకు శనివారం సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సిబ్బంది కళాశాలకు విచ్చేసారని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ నతానియేలు తెలిపారు. కళాశాలలో ఉన్న హాస్టల్ సదుపాయాలు అన్ని పరిశీలించడం జరిగిందని డిడి కలెక్టర్ మరియు సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ ఈ హాస్టల్ నిమిత్తము ప్రపోజల్స్ పంపిస్తామని తెలియజేయడం జరిగినదని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ నతానియల్ తెలిపారు.

## జిల్లాలోని 58 కేసులలో స్వాధీనం చేసుకున్న 3.4 టన్నుల గంజాయి ని ధ్వంసం చేసిన పోలీసు ఉన్నతాధికారులు

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా



జిల్లా 3.4 టన్నుల గంజాయిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గుంటూరు జిల్లాలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ లో పర్యావరణ అనుకూల పద్ధతిలో ధ్వంసం చేసిన ఏలూరు పోలీస్ అధికారులు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యంలో, జిల్లాలో వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న భారీ మొత్తంలో గంజాయిని ఈరోజు పర్యావరణ అనుకూల (ఎకో- ఫ్రెండ్లీ) పద్ధతిలో ధ్వంసం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఈ దహన ప్రక్రియ గుంటూరు జిల్లాలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్ లో జరిపినట్లు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 58 కేసులలో గంజాయి పరిమాణం 3403.753 కిలో గ్రాములు (సుమారు 3.4 టన్నులు). ఏలూరు జిల్లా పరిధిలో నమోదు అయిన 58 కేసులకు సంబంధించిన గంజాయి దహన విధానం గంజాయిని పర్యావరణానికి హాని కలగకుండా, కాలుష్యం అతి తక్కువగా ఉండేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా జిందాల్ సెంటర్ లోని అధునాతన యంత్రాలలో ధ్వంసం చేశారు.అధికారుల భాగస్వామ్యం ఈ కీలకమైన గంజాయిని ధ్వంసం చేసే కార్యక్రమాన్ని ఏలూరు నుంచి గుంటూరు తరలించే కార్యక్రమాన్ని మొదలు కేసులో నమోదు చేసిన వివరాల ప్రకారం ఉన్న మొత్తాన్ని కూడా అధికారులు పరిగణలలోకి తీసుకొని ఈ గంజాయిని గుంటూరు తరలించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్ర రావు, జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు. రవిచంద్ర డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా, ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, జిలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర, పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి అక్రమ రవాణాపై ఏలూరు జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని, అక్రమంగా సంపాదించిన ఆస్తులు, సరుకులను చట్టపరంగా ధ్వంసం చేయడంలో తాము నిబద్ధతతో ఉన్నామని స్పష్టం చేశారు. ఈ చర్య మాదక ద్రవ్యాల విక్రయదారులకు గట్టి హెచ్చరికగా నిలుస్తుందని తెలియ చేసినారు.

## నిత్యం ప్రజల సంక్షేమం కోసం శ్రమించే వ్యక్తి చింతమనేని ప్రభాకర్

### హెూసన్నా సంఘం క్రైస్తవ ఆత్మీయ ఆశీర్వాద కూడికల నిర్వాహకులు

ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు



నిత్యం ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తూ అహర్నిశలు కృషి చేసే దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తాము ప్రార్థిస్తున్నట్లు, వారు ఎంపీపీగా ఉన్నప్పుడే వారికి ఎమ్మెల్యేగా అవకాశం రావాలని ఉపవాస ప్రార్థనలు సైతం నిర్వహించామని, దేవుడు ఆ ప్రార్థనలను మన్నించి వారికి తొలిసారిగా అప్పట్లో ఎమ్మెల్యే టికెట్ కూడా అందించడం జరిగిందని, ఇందుకు ఆ దేవుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, అదేవిధంగా మరోసారి వారు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దీవిస్తూ హెూసన్నా సంఘం క్రైస్తవ ఆత్మీయ ఆశీర్వాద కూడికల నిర్వాహకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దుగ్గిరాల లో జరుగుతున్న హెూసన్నా సంఘం ఆత్మీయ ఆశీర్వాద కూడికల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని సంఘస్తులకు విశ్వాసులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ కూడికల్లో పాల్గొన్న చింతమనేని ప్రభాకర్ కి పుష్పగుత్యాలను అందించి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర - స్వర్ణఆంధ్ర

- విద్యార్థులుతో మానవహారం ప్రతిజ్ఞ.
- సైకిళ్ళపై పురవీధుల్లో భారీ ప్రదర్శన ప్రచారం.
- మొక్కలు నాటి కాలుష్యంపై అవగాహన.




ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర దివాస్ కార్యక్రమం నిర్వహించారు.ప్రధాని మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాను సారం ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈశనివారం క్లీన్ ఎయిర్ థీమ్ గా గుర్తించబడిన కారణంగా కాలుష్యాన్ని, కాలుష్య సంబంధిత ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి మొక్కలను నాటడం,నడక, సైక్లింగ్ చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి గ్రామస్థులకు సర్పంచ్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్,సిబ్బంది,గ్రామస్థులు, విద్యార్థులు కలిసి మొక్కలను నాటారు. అనంతరం గ్రామ వీధులలో సైకిల్ ర్యాలీ చేసి మెయిన్ రోడ్డులో మానవహారం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ కార్ ఫ్రీ, బైక్ ఫ్రీ డేస్ లను ఎంచుకొని సైక్లింగ్,నడకను ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా ఎంచుకోవాలని గ్రామస్థులకు సూచించారు.ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి మెరుగైన పచ్చదనం మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని,వాయు కాలుష్యం యొక్క ప్రభావాలు వాటి నివారణ చర్యలపై సర్పంచ్ అవగాహన కల్పించారు.

ఈ కార్యక్ర మంలో పిఏసిఎస్ సభ్యులు చోడిశెట్టి వీరభద్ర రావు,పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ. నరహరశెట్టిసత్తిబాబు, గ్రామస్థులు,గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు,డ్వాక్రా మహిళలు, సచివాలయం, ఎం.జి.ఎన్.ఆర్. జి.ఎస్, రెవిన్యూ,ఆరోగ్య సిబ్బంది,హసన్ బాద ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## కాకినాడ కలెక్టరేట్‌లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

ప్రతినెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం కాకినాడ కలెక్టరేట్ జరిగిందని. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు సిబ్బంది అందరితో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం "స్వచ్ఛమైన గాలి" నినాదంతో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వాయు కాలుష్యం ద్వారా నేడు ప్రజా ఆరోగ్యానికి ఎంతో ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రస్తుతం సమాజంలో వాయు కాలుష్యం మితిమీరిపోయిందని దీనిని తగ్గించేందుకు అధిక పొగను విడుదల చేసే వాహనాలు, ఫ్యాక్టరీలను నియంత్రించడంతో పాటు విరివిగా మొక్కలు నాటాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు ప్రతి ఒక్కరూ వాయు కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వికాస పీడీ కె లచ్చారావు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి జన్మదిన శుభాకాంక్షలు

## తెలియచేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

**నెహ్రూకి వెండి కిరీటం, బంగారు వెంకటేశ్వర స్వామి (గోల్డ్ ప్లేట్)తో సత్కరించిన తుమ్మలపల్లి రమేష్**



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

జగ్గంపేట పరిణయపంక్షన్ హాలులో భారీ ఏర్పాట్ల మధ్యఎం ఎల్ ఏ.జ్యోతులనెహ్రూ జన్మదినవేడుకలు అభిమానుల కోలాహలం మధ్యఘనంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్ష రాజకీయనాయకులుహాజరై నెహ్రూకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. పరిణయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జగ్గంపేట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే మరియు టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ గారికి వెండి కిరీటం పెట్టి, శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి, ఘనంగా సత్కరించి, నెహ్రూ పాలకమండలి సభ్యులు అయినందుకు 24 క్యారెట్ బంగారు వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్ల గోల్డ్ ప్లేట్లు బహుకరించారు.ఈ సందర్భంగా నెహ్రూ మంచి ఆరోగ్యం తో అష్టైశ్వర్యాల తో ఉండాలని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంపీటీసీ లు, జనసేన పార్టీ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## లొల్లలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

- పరిసరాల పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి.
- సైకిల్ వాడకంతో మనతో పాటు పర్యావరణానికి ఆరోగ్యమంటూ సైకిల్ తొక్కిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం లొల్ల గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రోజువారి జీవనంలో సైకిల్ వాడకం వల్ల శారీరక ఆరోగ్యం బాగుండడంతో పాటు, పర్యావరణానికి సైతం మనం మేలు చేసిన వాళ్ళమవుతామన్నారు. సర్పంచ్ కాయల జగన్నాథంతో కలిసి గ్రామంలో సైకిల్ తొక్కుతూ కొద్ది దూరం ప్రయాణించి అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అందుతున్న భోజనం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. వారు ఎమ్మెల్యే వద్ద భోజనం బాగుందని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ పరిసరాల స్వచ్ఛతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఆరు పంచాయతీలు మాత్రమే ఎంపికయితే అందులో లొల్ల కూడా ఉండడం గర్వకారణమన్నారు.

ఇదే రీతిలో లొల్ల పంచాయతీ జాతీయస్థాయిలో సైతం స్వచ్ఛ అవార్డును గెలుచుకొని ప్రధాని చేతుల మీదుగా అవార్డు తీసుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. లొల్ల గ్రామాన్ని గ్రామపంచాయతీ లన్నీ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పల్లెలు స్వచ్ఛంగా ఉన్నప్పుడు నియోజకవర్గం స్వచ్ఛంగా ఉంటుందని, తద్వారా రాష్ట్రం, దేశం స్వచ్ఛంగా మారతాయన్నారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ నిర్వహించి మొక్కలు నాటారు.

## వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు..

- రెండు వారాలుగా దొరకని ఆచూకీ..
- పట్టించుకోని భార్య.. తన కుమారుడి ఆచూకీ తెలపాలంటూ కన్నతల్లి ఆవేదన..



ప్రజా భూమి ప్రతినిధి - అమలాపురం

ఉపాధి నిమిత్తం విశాఖ పట్నంలో ఉంటూ ఇంటికి వచ్చిన కుమారుడు తిరిగి వెళ్లిన క్రమంలో రెండు వారాలుగా కనిపించకుండా పోవడంపై అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది ఓ తల్లి.. అల్లవరం మండలం కొమరగిరిపట్నం కొడప గ్రామానికి చెందిన గెడ్డం రమేష్(35) ఇంటి నుంచి వైజాగ్ వెళ్తున్నానని చెప్పి వెళ్లిన వ్యక్తి ఏమయ్యాడో తెలియని పరిస్థితి ఉందని తల్లి గెడ్డం ధనలక్ష్మి కన్నీరు మున్నీరవుతోంది.. ఈ ఘటనపై తల్లి ధనలక్ష్మి చెప్పిన వివరాలిలా ఉన్నాయి. రమేష్ తన భార్య సుజాత ఇద్దరూ ఈనెల నాలువ తేదీన వైజాగ్ నుంచి కొమరగిరిపట్నం ఇంటికి రేషన్‌కార్డు తీసుకునే నిమిత్తం వచ్చారని, అయితే అదే రోజు రమేష్ భార్య సుజాత భర్తతో గొడవపడి సాయంత్రం వైజాగ్ తిరిగి వెళ్లిపోయిందని తెలిపింది. మరుసటి రోజు అయిన 5వ తేదీన రమేష్ తన భార్య వద్దకు వెళ్లిపోతానని చెప్పి ఇంటి నుంచి బయలు దేరి వెళ్లాడని తెలిపింది. అయితే ఆరోజు అమలాపురం ఆర్టీసీ బస్ స్టాండ్‌లో రమేష్ టిక్కెట్టు రిజర్వేషన్ చేయించుకుని బస్ ఎక్కలేదని కండక్టర్ తనకు ఫోన్ చేసి తెలిపాడని రమేష్ భార్య సుజాత తనకు ఫోన్ చేసి చెప్పిందని, ఇదిలా ఉంటే అదే రోజు వేరొక వ్యక్తి తనకు ఫోన్ చేసి మీ అబ్బాయి బస్‌స్టాండ్‌లో మద్యం సేవించియున్నాడని, వైజాగ్‌కు వెళ్లేందుకు డబ్బులు లేనందున తనకు ఫోన్‌పే చేస్తే అతనికి ఇస్తానని చెప్పాడని, మా అబ్బాయికి ఒకసారి ఫోన్ ఇవ్వాలని కోరగా అతను ఫోన్ పెట్టేసి మరళా ఎత్తలేదని తల్లి ధనలక్ష్మి వాపోయింది.. అయితే తన కుమారుడు రమేష్ అటు భార్య సుజాత దగ్గరకు వెళ్లక, ఇటు ఇంటికి రాకపోగా కంగారు పడి అమలాపురం బస్‌స్టాండ్‌లోను, అమలాపురం పరిసర ప్రాంతాల్లోను వెతికించామని, అయినా ఆనాటి నుంచి ఇప్పటికీ తన కుమారుడు ఆచూకీ లభ్యం కాలేదని కన్నీరుమున్నీరవుతోంది.. ఇదిలా ఉంటే తన భర్త గురించి ఇప్పటికీ భార్య సుజాత ఆరా తీయకపోగా తన నుంచి ఎటువంటి బాధ్యత లేనట్లు వ్యవహరిస్తోందని తల్లి ధనలక్ష్మి వాపోయింది.. తన కుమారుడి అదృశ్యంపై అమలాపురం పట్టణ పోలీసులకు పిర్యాదు చేశానని, దీనిపై పోలీసులు స్పందించి తన కుమారుడి ఆచూకీ గురించి దర్యాప్తు చేపట్టాలని అభ్యర్థిస్తోంది..

## పోలవరం నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులుగా నాలి శ్రీను



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జిల్లావ్యాప్తంగా యాదవ సంఘాల ఏర్పాట్లు భాగంగా పోలవరం నియోజకవర్గానికి నాలి శ్రీనునీ ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ప్రకటించారు. ఏలూరు యాదవ సంఘం జిల్లా ఆఫీసులో జిల్లా ప్రెసిడెంట్ యాదవ సంఘం జిల్లా ప్రెసిడెంట్ ముమ్మడి చింతయ్య ఆధ్వర్యంలో పోలవరం నియోజవర్గ యాదవ సంఘ ప్రెసిడెంట్గా ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపిటిసి శ్రీనివాస్ యాదవ్ పోలవరం నియోజవర్గంలోని జీలిమిల్లి మండలం గ్రామంలో పి అంకంపాలెం ఎంపీటీసీగా నియోజకవర్గానికి సుపరిచితులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలు నియోజకవర్గంలో వినియోగించడం కోసం జిల్లాస్థాయిలో చర్చలు అనంతరం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో జిలుగుమిల్లి మండలంలో ఆయన ఎన్నిక పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ నాయకులు, బంధువులు, స్థానిక గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## భీమనపల్లి హైస్కూల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఉప్పలగుప్తం మండలం భీమనపల్లిలో నెలలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణాంధ్ర మరియు స్వచ్ఛ ఆంధ్ర" దినోత్సవ కార్యక్రమం అక్టోబర్ 2025 క్లీన్ ఎయిర్ అనే నేపథ్యంతో ఈ సందర్భంగా వాయు కాలుష్యాన్ని తగ్గించడం మరియు ఆరోగ్యకరమైన జీవన సైలని ప్రోత్సహించడం కోసం అవగాహన కల్పించడమే కాకుండా హై స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటడం ప్లాంటేషన్ ప్రోగ్రాం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి కృష్ణ, ఎంఈఓ 2 సత్తి సత్య కృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూకల సత్యనారాయణ మరియు పంచాయతీ కార్యదర్శి ఇ.మరియు పంచాయతీ కార్యదర్శి ఇస్త్రీ అట్లాగే వార్డు సభ్యులు సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ పెట్టా నాగేశ్వరావు, వార్డు సభ్యులు సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధకు శుభాకాంక్షలు తెలిపిన వంటెద్దు వెంకయ్య నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

మాజీ పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి నాయకులు వంటేద్దు వెంకన్న నాయుడు , కల్వకొలను ఉమ , చీకట్ల చిన్న , కట్ట బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## బాలిక విద్యకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.
- విద్యతోనే విజ్ఞానం.. మహిళలతోనే మంచి సమాజం
- అంతర్జాతీయ బాలికా దినోత్సవం ముగింపు సభలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

నేటి ఆధునిక ప్రపంచంలో స్త్రీ అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని, అలాగే బాలికా విద్యకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురంలో డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో ఐసిడిఎస్ సిడిపిఓ వివి వరహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం ముగింపు, 8 వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలిత అంతర్జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..స్త్రీ లేనిదే సృష్టి లేదని, కుటుంబాన్ని చక్కదిద్దడంలో మహిళలు పోషించే పాత్ర వర్ణించలేనిదన్నారు. భూదేవి అంత ఓర్పు, సహనం కలిగిన స్త్రీ మూర్తిలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామం అన్నారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, అంతరిక్ష యానం చేసిన సునీత విలియమ్స్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తల్లి/ తండ్రి లేని 125 మంది విద్యార్థులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో అనారోగ్యంతో బాధపడే వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం వైద్యం అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్యపు అలవాట్లు, జీవనశైలి అలవరచుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు లు మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు. విద్యను మించిన ఆయుధం మరొకటి లేదని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంతరాయ్ మాట్లాడుతూ మహిళలు నింగి నుంచి నేల వరకు దేశాన్ని పాలించే స్థాయికి ఎదగడం ఆనందకరమన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు.

### సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం



సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలైన 10 మంది మహిళలకు ఆ ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఘనంగా శ్రీమంతం చేశారు. చీరలు, గాజులు,పళ్ళు అందించి నిండు మనసుతో దీవించారు. అనంతరం బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీ ల్లో విజేతలైన వారికి ముఖ్య అతిథి వాసంశెట్టి సత్యం, చైర్ పర్సన్ శ్రీదేవి, కమిషనర్ రాజు, సిడిపిఓ వరాహ లక్ష్మి తదితరుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, మేడిశెట్టి సూర్యనారాయణ, చందమామ వాసు, కంచు మర్తి బాబురావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### లిక్కర్ సిండికేట్ లో అడ్డంగా దొరికి

# కులాన్ని అడ్డుపెట్టుకొని తప్పించుకుంటున్న టిడిపి నాయకులు

- అక్టోబర్ 14 నుంచి 16వ తేదీ వరకు మజ్జి రాంబాబు వినియోగించిన ఫోన్ కాల్ డేటా బయట పెట్టాలి
- తూర్పు కాపులకు ప్రాధాన్యత ఇచ్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే...
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ మజ్జి అప్పారావు...




ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

లిక్కర్ సిండికేట్ వ్యవహారంలో అడ్డంగా దొరికి పోయిన తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు కులాన్ని అడ్డుపెట్టుకొని తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ మజ్జి అప్పారావు విమర్శించారు. శనివారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుకాపులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ తూర్పు కాపులకు స్థలం కేటాయించారని గుర్తు చేశారు. గతంలో రాజమండ్రి లో తూర్పు కాపు నాయకులైన ఇయ్యపు కూర్మారావు, రుంకాని వెంకటేశ్వరరావు తదితరులను టిడిపి పార్టీ వాడుకొని వారికి ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తూర్పు కాపులను గుర్తించి 2004 , 2009 లలో పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించారని అన్నారు. ఆ సమయంలో మీరు రాజకీయాల్లోనే లేరని పేర్కొన్నారు. 2014లో తూర్పు కాపులకు సీటు కేటాయిస్తే వారిని ఓడించేందుకు టిడిపి నాయకులు కృషి చేశారని అన్నారు. అయితే రుడా చైర్మన్ మార్గాన్ని భరత్ రామ్ తూర్పు కాపు సామాజికవర్గానికి చెందిన రౌతు సూర్య ప్రకాష్ రావుకు కేటాయించినట్లు వివరించారు. ఈ మధ్యకాలంలో టిడిపి వారు తూర్పు కాపు కులానికి ద్రోహం చేశారని అన్నారు. ఆర్యపురం కో– పరేటివ్ అర్బన్ బ్యాంకు పదవిలో ఉన్న పోలాకి పరమేష్ ను 15 నెలల్లోనే రాజీనామా చేసి వెళ్లిపోయేలా కుట్ర చేశారని అన్నారు. ఆయనను తిరిగి ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధిష్ఠానం మెప్పు కోసం ఆయనను తప్పించడం నిజం కాదా అని ప్రశ్నించారు. తూర్పు కాపులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోని న్యాయం జరిగిందని అన్నారు. లిక్కర్ సిండికేట్ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయి తప్పించుకునేందుకు కులాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఆ వ్యవహారంలో సంబంధం లేకపోతే ట్రూత్ టెస్ట్ కు మీరు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. అక్టోబర్ 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు కాల్ డేటాను బయటపెట్టాలని సవాల్ చేశారు. విలేకర్ల సమావేశంలో వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు సొప్ప నారాయణ, వైఎస్ఆర్సిపి తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి రూకం త్రినాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యామ్, సిటీ సెక్రెటరీ అజ్జవరపు శ్రీను, చంద్రమోహన్, నంద స్వామి, శివ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పీ ఎం ఏ జీ వై పనుల తీరు పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం




ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ రావిరాల అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతానికి భిన్నంగా ఆయన హెచ్చరికలు చేశారు. శనివారం గోదావరి భవన్ లో జరిగిన పీ ఎం ఏ జీ వై (ప్రైమ్ మినిస్టర్ గ్రామీణ ఆవాస యోజన) గ్రాంట్ లో చేపడుతున్న పనులు తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పాల్గొన వలసిన సీఈవో డిప్యూటీ సీఈవో లు గైర్హాజర్ పై ఆయన తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఒక్కరిని విడిచిపెట్టనంటూ కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు. సీసీ రోడ్స్ డబ్ల్యూ బి ఎం రోడ్స్ ఐసిడిఎస్ భవనాలు, వివిధ బిల్డింగ్స్ మధ్య లో ఆగిపోయాయని మీరు ఏమి చేస్తున్నారంటూ కలెక్టర్ ప్రశ్నించారు. ఎంపీడీఓలకు, కన్సర్న్ సెక్రటరీలకు కనీస పనుల పురోగతి పై అవగాహన లేకపోవడం శోచనీయమన్నారు. సీఈఓ తరపున సీసీ మూర్తి వచ్చి వివరణ లు ఇవ్వడం ఏమిటి అంటూ మహేష్ కుమార్ తీవ్ర అసహనానికి గురయ్యారు. వచ్చే మంగళవారానికి సమావేశం పోస్ట్ ఫోన్ చేస్తున్నానని ఉన్నతాధి కారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## టిడిపి మండల అధ్యక్షుడు బొర్రా నరేష్‌కు సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

వి ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్కు వడ్డిగూడెం పంచాయితీ బీసీ కాలనీ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ (మాదిగ కులస్తులు) సభ్యులు శనివారం ఆయనకు పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో విశిష్ట సేవలు అందించిన ఆయనకు మండల అధ్యక్షుడు పదవి ఇవ్వటం చాలా గర్వకారణమని దీనికి మేమందరం చాలా సంతోషిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, ఎంపీటీసీ వాళ్ల రంగారెడ్డి, బీరపు ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, మామిడి రాజు, ముత్యాల సిద్దు, బొర్రా ఆది, ఎమ్మార్పీఎస్ సభ్యు మోదుగు వెంకన్నబాబు ఏఎస్ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి. బింగి విష్ణుమూర్తి, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, గడ్డం కృపారావు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, ములకలపల్లి సరోజిని, ఎమ్మార్పీఎస్ మండల మహిళా అధ్యక్షురాలు, గడ్డం సుధాకర్, మోదుగు నాగేశ్వరరావు, మడిపల్లి రజిని, ములకలపల్లి వెంకటమ్మ, మోదుగు ఆదిలక్ష్మి, మోదుగు మౌనిక, మాతిపోగు సుగుణ తదితర ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలను

# పిపి విధానములో ప్రవేశికరణపై కోటి సంతకాల సేకరణ

- పిపి విధానములో ప్రవేశికరణపై కోటి సంతకాల సేకరణ.
- కాతేరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం
- తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెల్లిబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ




ప్రజాభూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

రాజమండ్రి రూరల్ శనివారం ఉదయం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కాతేరు గ్రామంలో యెజ్జు వాసు ఆచంట కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ప్రతి ఆటబిడ్డకు నెలకి 1500 రూపాయలు చొప్పున ప్రతినెల తమ అకౌంట్లో డబ్బు జమ చేస్తామని, అలాగే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కింద ప్రతి నెల 3 వేల రూపాయలు ఉద్యోగం వచ్చే వరకు అందిస్తామని హామీలు ఇచ్చారు, ప్రభుత్వం ఏర్పడే రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఈరోజు వరకు ఆ పథకాలు అమలు కాలేదని కనీసం వాటి వైపు చూసే తీరిక కూడా ముఖ్యమంత్రి కి లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నక్కా రాజబాబు,నియోజవర్గ పరిశీలకులు నక్క నగేష్,బొప్పన సుబ్బారావు,,అత్తిలి భీమశంకరం,దాసరి శివకుమార్ అంగాడ సత్యప్రియ,దేవులపల్లి సరిత రాణి, రుఖియా సయ్యద్,కొత్తపల్లి నాగేశ్వరావు,మద్ద దుర్గారావు పెనుమాక సునీల్,అరిగేల హరీష్,కొల్లి నాని,దేవ మాత,వీణ దేవి,షేక్ రేష్మ చీకట్ల రంజిత్, కాగిత అశోక్, సూర్య,కానేటి నాని, నక్క ధనరాజ్, చింతపర్తి రాంబాబు, పాస్టర్ విజయ సారథి, షట్టర్ భాష, చొల్లంగి సత్యగిరి, రొంగల వెంకటేష్, చింతపర్తి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు

### బొమ్మూరు కొండ గుంటూరు హై టెన్షన్ విద్యుత్ లైన్ సమీపముల

# అక్రమ గ్రావెల్ తవ్వకాలపై ఆకస్మిక దాడులు చేసిన అధికారులు

## ఒక ప్రోక్లైనేర్ రెండు టిప్పర్లు ఒక ట్రాక్టర్ సీజ్

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం




రాజమహేంద్రవరం రూరల్ మండలంలోని కొండగుంటూరు గ్రామ పరిధిలో, 132 కేవీ బొమ్మూరు కొండగుంటూరు హై టెన్షన్ విద్యుత్ లైన్ సమీపంలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్నట్లు అందిన సమాచారంపై శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందనీ జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారీ డి ఫణి భూషణ్ రెడ్డి తెలియ చేశారు. అక్రమ త్రవ్వకాలను అరికట్టేందుకు జిల్లాలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డి. ఫణి భూషణ్ రెడ్డి హెచ్చరించారు. ఈ సంయుక్త తనిఖీలో జిల్లా గనులు మరియు భూగర్భ శాఖతో పాటు ఏపీ ట్రాన్స్కో (ఏపీ ట్రాన్సకో ) అధికారులు కూడా పాల్గొన్నారు. అక్రమ త్రవ్వకాలకు ఉపయోగిస్తున్న ఒక ప్రొక్లెయిన్, రెండు టిప్పర్లు, ఒక ట్రాక్టర్లను గుర్తించామన్నారు. తనిఖీ అనంతరం యంత్రాలు, వాహనాలను సీజ్ చేయడానికి సిబ్బందిని పంపేలా రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి తో చర్చించి తగిన చర్యలు చేపట్టినట్లు జిల్లా గనులు అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు. ఆమేరకు సదరు వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో జ్యోతిర్మయి (రాయల్టీ ఇన్స్పెక్టర్), శ్రీనివాస్ (సర్వేయర్) పాల్గొన్నారు. విద్యుత్ శాఖ తరపున జి.వి. సత్యనారాయణ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఈ హెచ్ టి లైన్స్–బొమ్మూరు), ఎన్. వెంకటేశ్వరరావు (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), జె. అచ్యుత రామయ్య (లైన్ మాన్) పాల్గొన్నారు

# సీతారామస్వామి ఆలయం భూములు స్వాధీనం

- భారీగా మోహరించిన పోలీసులు
- 15 ఏళ్లుగా ఆలయ భూములు కబ్జా.



ప్రజా భూమి ప్రతినిధి–యు.కొత్తపల్లి

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండలం గోర్స గ్రామంలో దేవాదాయశాఖకు చెందిన సీతారామస్వామి వారి ఆలయం భూములు 19 ఎకరాల 92 సెంట్లు కబ్జాకు గురయ్యాయి.వీటి ఖరీదు 20 కోట్ల రూపాయల పై మాటే అయినా అధికారులు కొన్నేళ్లుగా పట్టించుకోలేదు.దీంతో స్వామివారికి నిత్య దీప దూప నైవేద్యలు పెట్టడం లేదు. గ్రామస్తులు,భక్తులు విరాళాలు వేసుకుని నిత్య పూజలు జరిపిస్తున్నారు.పవన్ కళ్యాణ్ ఇక్కడ పోటీ చేసినప్పుడు ఈ భూముల విషయాన్ని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఖచ్చితంగా తాను ఈభూములు ఆలయంకు అప్పగించే బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ కూడా ఇచ్చారు.15 సంవత్సరాల క్రితం కొందరు కబ్జా చేసి ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారు. అయితే డిప్యూటీ సీఎం గెలిచారు. భూములు స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.అయినప్పటికీ కోర్టు కేసులు, ట్రిబ్యునల్ వివాదం అంటూ అధికారులు కాలయాపన చేశారు.ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఈ భూముల కబ్జా ఖాళీ చేయించి స్వాధీనం చేసుకుంటామని దేవా దాయ శాఖ,రెవెన్యూ అధికారులు ప్రకటిస్తున్నారు అయినావాయిదా పడుతోంది. ఎట్టకేలకు శనివారం ఉదయాన్నే కాకినాడ ఆర్డిఓ మల్లి బాబు,పిఠాపురం ఏరియా డెవల ప్మెంట్ ఏజెన్సీ పిడి,పిఠాపురం సి ఐల ఆధ్వర్యంలో వందల సంఖ్య లో పోలీసులు,రెవెన్యూ ,దేవాదా య శాఖ అధికారులు,సిబ్బంది అక్కడికి చేరుకున్నారు.ఆలయానికి చెందిన భూములు చుట్టూ హెచ్చరిక బోర్డులు,జైశ్రీరామ్ అనే జండాలను పాతి స్వాధీనం చేసు కున్నారు.ఇవి దేవాదాయ శాఖ భూములని బోర్డులు పెట్టారు. ఆక్రమణదారులు అక్కడికి రాకుండా పోలీసులు భారీ స్థాయిలో పోలీసులు మోహరించారు.15 సంవత్సరాల తర్వాత ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో భూములను కబ్జా నుంచి విడిపిం చారు.ఈ భూములను అధికారి కంగా ఆర్డిఓ మల్లిబాబు దేవా దాయశాఖ డిఈఓ నాగేశ్వరరావు సమక్షంలో ఈవో ధనలక్ష్మికి అప్పగించారు. ఇకనుంచి దేవుడికి దీప ధూప నైవేద్యాలుకు లోటు ఉండదని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ భూములను మూడు సంవత్సరాల కాలపరి మితి కోసం బహిరంగ వేలం నిర్వహించి కౌలు హక్కుకు ఇస్తామని దేవాదాయ శాఖ జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ నాగేశ్వర రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాడాపిడి, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు పిఠాపురం సీఐ శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ఏపీఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ

–ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి వేడుకలకి హాజరైన వెన్నా శివ



ప్రజా భూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా జగ్గంపేటలో పరిణయ ఫంక్షన్ హాల్లో జరిగిన జగ్గంపేట ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలిసి రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ)హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా వెన్నా శివ తన అనుచర గణంతో హాజరై భారీ గజమాల వేసి,దుస్సాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు శనివారం తెలియచేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంపూర్ణ ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మిబాబు,కంచిబోయిన శ్రీను,గ్రంధి చక్రి,మచ్చా రాజు,జ్యోతుల శివశంకర్,గాబు శివ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నవరంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అవగాహన ర్యాలీ




ప్రజా భూమి ప్రతినిధి–అన్నవరం

స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అన్నవరం గ్రామాన్ని స్వచ్ఛత పట్టణంగా రూపొందించేందుకు ప్రజలు తోడ్పాటు అందించాలని అన్నవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా ఎంపిడిఓ కిషోర్ మాజీ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు తెలిపారు. అన్నవరం స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో ర్యాలీ మానవహారం శనివారం నిర్వహించారు.వివిధ ప్రభుత్వ పాఠశాలలు కార్యాలయాలు ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.అందులో భాగంగానే ప్రతినెలా మూడో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని అన్నవరంలో పటిష్టంగా అమలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి, కూటమి నాయకులు మడ్డు వీరబాబు,పలివెల సతీష్,ఆసన శ్రీను,పంచాయతీ వార్డు సభ్యులు, కూటమి పార్టీ నాయకులు,పంచాయతీ,సచివాలయ, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే మండల లీగల్ సెల్ ఉంది

–న్యాయవాది బుగతా శివ



ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద మండల్ లీగల్ కమిటీ ప్రత్తిపాడు ఆధ్వర్యంలో జాగృతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు న్యాయవాదులు బుగత శివ అవసరాల దేవి ఆకాశపు మల్లేశ్వరరావు కలవలపల్లి సుజన గ్రామ సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు కార్యదర్శి రామరాజు వర్మ ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఆదార్ కార్డులు లేని వారు ఈ జాగృతి కార్యక్రమం లో వారి సమస్యలను విన్నవించవలసిందిగా మండల్ లీగల్ కమిటీ ని సంప్రదించి కార్డులు పొందవలసిందింగా సూచించారు. ఈ సందర్భంగా వివిధ చట్టాల పట్ల అవగాహన కలిపించారు.

## మృతుని కుటుంబానికి 3వేలు వితరణ ఇచ్చిన డాక్టర్ సుందర్ ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి–వి.ఆర్.పురం



మండల కేంద్రం రేఖపల్లి పంచాయతీ గొల్లగూడెం ఎస్టి గుంపు కాలనీలో మూడు రోజుల క్రితం మడకం నారాయణ వాళ్ల చిన్న కొడుకు మడకం సాయి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది, నిరుపేద గిరిజన కుటుంబానికి కార్యానికి డాక్టర్ సుందర ప్రసాద్ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గొల్లగూడెం గ్రామ పెద్దలు మోడెం నరేష్ డాక్టర్ సుందర్ ప్రసాద్ కు సమాచారం ఇవ్వగా ఆయన ఫోన్ పే ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించా రు. గతంలో కూడా మా గ్రామంలో మండలంలో కూడా ఎంతోమందికి ఆర్థిక సాయం డాక్టర్ సుందర ప్రసాద్ ఆర్థిక సాయం అందించారు. మా గ్రామం తరపున డాక్టర్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో గొల్లగూడెం గ్రామ పెద్ద లు మోడెం నరేష్ , మోడెం రాజేష్, పిన్నబోయిన శ్రీను, కట్టి బోయిన వినోద్ కుమార్, కట్టం రాము, కుంజ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:** సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ డిఆర్ఓ కె చంద్రశేఖర రావు,కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవి, మచిలీ పట్నం ఆర్డిఓ స్వాతి, హౌసింగ్ పీడీ పోతురాజు లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక-మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 109 అర్జీలు స్వీకరించారు. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:నందివాడ మండలం కుదర వల్లి గ్రామ కాపురస్తులు బోయిన వెంకటేశ్వ రమ్మ ,చేబోయిన రాణి, జి శివ నాగ మల్లేశ్వరి, నల్లుబోయిన పద్మ అర్జీ అందజేస్తూ తమ తండ్రి బోయిన భద్రాచలం 1986 లో ఆర్.ఎస్. నెంబర్ 421 లో 1.80 సెంట్లు భూమి సంక్రమించి సర్వహక్కులతో అనుభవించుచున్నారని, వారు 2008లో స్వర్గస్తులైనారని, మరణానంతరం ఇప్పటివరకు తమ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములో ఉందని, ఆర్ ఓ ఆర్, అడంగల్ రెవెన్యూ రికార్డులలో చూసుకొనగా రెవెన్యూ తమ తండ్రి సోదరుడైన బాబురావు పేరుతో నమోదు చేసి ఉన్నారన్నారు. ఎటువంటి పత్రాలు, దస్తావేజులు పరిశీలించకుండా తమ భూమిని బోయిన బాబురావు పేరున రికార్డులు నమోదు చేసిన సంబంధిత అధికారులపైనా, అక్రమంగా రెవెన్యూ రికార్డులు నమోదు చేయించుకున్న బోయిన బాబురావుపైనా చర్యలు తీసుకుని హక్కుదారులమైన తమకు న్యాయం చేయవలసిందిగా కోరారు. కృత్తివెన్ను మండలం గరిసపూడి పంచాయతీలోని చిన్న



చందాల గ్రామ వాస్తవ్యులు బి వరలక్ష్మి, బి శివలక్ష్మి, రాజ్యలక్ష్మి నాగలక్ష్మి తమ గ్రామంలో బస్వాని పేరయ్య గారి పేరిట 46 సెంట్లు ఇళ్ల స్థలము కలదని, 2013 సంవత్సరంలో పేరయ్య బస్వాని బాలకృష్ణకి రిజిస్టర్ దాఖల పరిచారని, అతను తమకు ఒక్కొక్కరికి 9 సెంట్లు చొప్పున రాయించారని, అక్కడ ఇల్లు నిర్మించుకొని ఎవరి స్థలంలో వారు నివసిస్తున్నామని కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు చెల్లిస్తున్నామని, పొసిషన్ సర్టిఫికెట్, స్వాధీన సర్టిఫికెట్లు ఇవ్వమని విఆర్ఓను, గ్రామ కార్యదర్శిని కోరగా వారు కాలయాపన చేస్తూ సర్టిఫికెట్లు ఇచ్చుటకు నిరాకరిస్తున్నందున తమకు పొసేషన్ సర్టిఫికెట్లు ఇప్పించవలసినదిగా వారు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కొంతమంది జిల్లా అధికారులు ఇంకను 16 అర్జీలను చూడలేదని, వెంటనే వారు ఆర్జీలను పరిశీలించి సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరు సి ఎఫ్ ఎం ఎస్ ఐ డి కలిగిన ప్రతి ఒక్క ఉద్యోగి ఐగాట్ కర్మయోగి కోర్సులను ఎప్పటికప్పుడు తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ప్రతినెల మూడు కోర్సులు పెరుగుతూ పోతాయని, ఇంకనూ పాఠశాల విద్య, పంచాయతి రాజ్, పోలీసు, ప్రజారవాణా, మునిసిపల్, భూ పరిపాలన శాఖలలో అత్యధికంగా కోర్సులు చేయవలసిన ఉద్యోగులు న్నారన్నారు.. సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కోర్సులు పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ, ఖజానా, ఇంటర్ విద్య, దేవాదాయ, స్టేట్ ఆడిట్,ప్రజారోగ్యం, పౌరసరఫరాలు, రవాణా, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు వారికి కేటాయించిన కోర్సులు బాగా పూర్తి చేశారని అభినందించారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి మంచి ప్రయోజనాలు కల్పిస్తున్న భారతీయ స్టేట్ బ్యాంకు గాని లేదా ఇండియన్ బ్యాంక్ లలో జీతం ఖాతా ఉండేలా చూడాలన్నారు.ప్లాస్టిక్ ను నిరోధించే క్రమంలో కలెక్టరేట్లో త్వరలో ఒక నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా అధికారులు వారి సిబ్బందికి కావలసిన మంచినీటి గాజు సీసాలు ఎన్ని కావాలో వెంటనే వివరాలు అందజేయాలన్నారు.సరిగా పరిష్కరించని కొన్ని అర్జీలను జిల్లా కలెక్టర్ పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అర్జీదారులు కోరిన పని కొన్ని ఆర్థిక సంబంధమైన అంశాలతో ముడిపడి ఉన్నప్పుడు అర్జీదారునికి ఎండార్స్మెంట్ సరిగా ఇస్తున్నప్పటికీ ఆన్లైన్లో అప్లోడ్ చేయడంలో అర్జీదారు ప్రయోజనం పొందినట్లు తప్పుగా చూపిస్తున్నారన్నారు.

అలా చూపించరాదని స్పష్టం చేశారు. సరైన పద్ధతి పలుమార్లు చెప్పినప్పటికీ ఆ విధంగా అనుసరించడం లేదని కిందిస్థాయి ఉద్యోగులకు మరలా ఒకసారి అర్థమయ్యేలా వివరించాలన్నారు.సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ గత నెల మూడో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల పరిష్కార దినం సందర్భంగా వచ్చిన 22 దరఖాస్తులకు సంబంధించి తీసుకున్న చర్యలు నివేదికలు ఇంకా రాలేదన్నారు. ముఖ్యంగా డి ఆర్ డి ఏ, డిఎంహెచ్వో, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ కమిషనర్, పంచాయతీరాజ్, ఎక్సైజ్,బిసి, సర్వే తదితర శాఖల అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకుని నివేదికలు పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ పంచాయత్ రాజ్ ఎస్ ఇ లు సోమశేఖర్, రమణ రావు, నీటిపారుదల శాఖ ఇంజనీరు కిరణ్ కుమార్, డిఎస్ఓ మోహన్ బాబు, డిపిఓ డాక్టర్ జె అరుణ డీఈవో పి వి జె రామారావు, డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట రావు, సర్వే రికార్డుల ఏడి జోషిల, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి రమేష్, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చండి

## - ఆరోగ్యంగా జీవించండి కలెక్టర్ డికె బాలాజీ

**ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం**

చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చి ఇంటి పరిసరాల్లోనే వివిధ రకాల మొక్కలను పెంచడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.సోమవారం ఉదయం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్ నగరంలోని గాంధీనగర్ లో ఉన్న ఉదయపు నడక మిత్రమండలి భవనంలో ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా తరగతుల్లో జిల్లా కలెక్టర్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అక్కడే కుండీలలో జిల్లా కలెక్టర్ వారి కుటుంబ సభ్యులు, యోగసభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, మన ఆరోగ్యం మన చేతిలో ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు.

మొక్కల వలన కాలుష్యం లేని ప్రాణవాయువు లభిస్తుందన్నారు.వంట ఇంటి వ్యర్థాలను ముఖ్యంగా కూరగాయలు, ఉల్లిపాయలు, పళ్ళ వ్యర్థాల వంటి తడి చెత్తను రంధ్రాలు గల డబ్బాలలో వేసి కొంచెం మట్టి కలిపి, పుల్లటి మజ్జిగ లేదా బెల్లం నీరు చల్లితే నెలరోజుల్లో సేంద్రీయ ఎరువుగా మారుతుందన్నారు. దానిని మన పెరటి తోటలు పెంపకానికి ఉపయోగించవచ్చన్నారు. మన ఇంటి అవసరాల కోసం పంటలను సేంద్రీయంగా పండించుకోవచ్చన్నారు. వంగ, టమాటా, మిర్చి వంటి కూరగాయలు, పూల, ఫలమొక్కలను పండించుకోవచ్చన్నారు. ఇంటి ప్రాంగణంలో గాని లేదా స్థలం లేకపోతే మిద్దెపైన గాని పెరటి తోటలు పెంచుకోవచ్చన్నారు.

రసాయనాలు వాడితే వివిధ రకాల కేన్సర్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు.సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలను ఆహారంగా స్వీకరిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఇంట్లో చెత్తను బయట బహిరంగంగా పడవేయరాదన్నారు. తడి, పొడి చెత్తగా వేరుచేయటం వల్ల పొడిచెత్తను గాజు, ప్లాస్టిక్ తయారీ పరిశ్రమలకు తరలించవచ్చన్నారు. తడి చెత్తను కంపోస్ట్ ఎరువుగా తయారు చేసుకోవచ్చన్నారు. ఆ చెత్తను పశువులు తినకుండా కాపాడుకోవచ్చున్నారు.

తడి చెత్తను బహిరంగంగా పడవేయటం వల్ల ఈగలు చేరి, వాటివల్ల డయోరియా, కలరా, టైఫాయిడ్, డెంగ్యూ. అమీబిక్ డీసెంట్రి వస్తాయన్నారు. దోమలు గుడ్డు పెట్టటం వల్ల మలేరియా, ఫైలేరియా వ్యాధులు కూడా వస్తాయన్నారు. కాలువలలో ప్లాస్టిక్ క్యారీ సంచులు వేయటం వల్ల నీటి పారుదలకు అడ్డు పడి మురికి నీరు నిలిచి బయటకు పొంగుతోందన్నారు. దోమలు కూడా వృద్ధి చెందుతాయన్నారు. క్యారీ సంచులు మట్టిలో కలవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి నుండి విష వాయువులు వెలువడి గాలి, నీరు, నేల కలుషితం అవుతుందన్నారు. గాంధీనగర్ లో ఉన్న పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలు ఎండి ముంతాజ్ బేగం తన ఇంటిలో సేంద్రియ ఎరువు ద్వారా వివిధ రకాల పంటలు పండిస్తూ అందరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారన్నారు. ఆమె తన ఇంటి ముంగిట ఒక బోర్డు ఏర్పాటు చేసి అందులో ప్రతిరోజు పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై కొన్ని నినాదాలు రాయడం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువులు మద్దాల చింతయ్య వద్దే శ్రీనివాస్, యోగ సభ్యులు సమాచార శాఖ డిడి యమ్.వెంకటేశ్వర ప్రసాద్, ఆర్ దుర్గ ప్రసాద్, జగన్ మోహన్ రావు, అశోక్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో బహుళ ప్రయోజనాలు

### -సామాన్యుల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం
### -సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ భారీ ర్యాలీలో ఎమ్మెల్యే బాలకృష్ణ

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం ద్వారా సామాన్య, తరగతి ప్రజలకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయిని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, పన్నుల శాఖ సహాయ కమిషనర్ కృష్ణవేణి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం వాణిజ్య పనుల శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ర్యాలీ నిర్వహించారు. స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ నుండి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ బజార్ మీదుగా ఎన్టీఆర్ కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం జిందాబాద్, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అంటూ నినాదాలు చేశారు. మార్గమధ్యలో పలు దుకాణాలను ఎమ్మెల్యే సందర్శించి గతంలో ఉన్న ధరలు ప్రస్తుతం తగ్గిన ధరల వ్యత్యాసాన్ని తెలుసుకొని ఇది ప్రజలకు ఎంత ఉపయో






గపడుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం ఔషధ దుకాణాన్ని పరిశీలించి ఎంత శాతం జీఎస్టీ తగ్గించారని అడిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ, ఎన్.డి.ఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల ప్రజలు పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. జీఎస్టీ తగ్గించడం రాష్ట్రానికి భారమైనా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భరిస్తుందని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రత్యక్షంగా ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. దీనివల్ల ఆర్థిక భారం ప్రజలపై తగ్గుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# లేపాక్షి దుర్గమ్మ దీవెనలు అందరిపై ఉండాలి

### -ఆలయ అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేద్దాం
### -కరణం రమానందన్ ను అభినందించిన బాలయ్య

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి దుర్గాదేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం, రోజు ప్రత్యేక అలంకరణలతో అమ్మవారిని పూజించడం ఎంతో సంతోషంగా ఉందని, అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆకాంక్షించారు. సోమవారం సాయంత్రం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దసరా ఉత్సవాలు నిర్వహణ ఏర్పాట్లు, భవిష్యత్ ప్రణాళిక గురించి క్షుణ్ణంగా చైర్మన్ తో అడిగి తెలుసుకున్నారు. దసరా ఉత్సవాలు విజయవంతం చేయడం పట్ల రమానందన్ ఆశీర్వదించి అభినందించారు. మరికొద్ది నెలల్లో జరిగే లేపాక్షి ఉత్సవాలు దేశంలోనే గుర్తింపు పొందే విధంగా జరుగుతాయని, వాటి ఏర్పాట్లు ప్రణాళికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. దసరా పది రోజుల ఉత్సవాలలో అన్న ప్రసాదం పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా మీ ఆశీస్సులు ఉండాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బాలకృష్ణ దేవాలయం అభివృద్ధికి దేశ గుర్తింపుకు నిరంతరం కృషి చేస్తానని ఆలయ పూజా కార్యక్రమాల్లో ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకువస్తే చేయాల్సిన పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాలి....
### - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, అనంతపురం డివిజనల్ ఫారెస్ట్ గురు ప్రభాకర్, స్పెషల్, డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జడ్పి సిఈఓ శివశంకర్, ఫారెస్ట్ రేంజ్ అధికారి సీతాపతి నాయుడు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కళ్యాణ్ దుర్గం విభాగం దీపా ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ... అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను నాణ్యతగా పరిష్కారం చేయాలన్నారు. అంతకుముందు సామాజిక వన విభాగం అటవీ శాఖ కు సంబంధించి ప్రత్యేక సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం కింద జిల్లాలో ఆయా శాఖల పరిధిలో 2 నుంచి 3 లక్షల మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఒక శాఖకు 3 నుంచి 5 వేలు మొక్కలు నాటే లక్ష్యం ఇచ్చి వాటిని పూర్తి చేయాలని, సామాజిక వన విభాగం అటవీ శాఖ పరిధిలో 1.50 లక్షల మొక్కలు నాటాలన్నారు. గ్రీనరీ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, నీటి సౌకర్యం కలిగిన మొక్కలు నాటే విధంగా హెచ్ ఎన్ ఎస్ ఎస్ , మైనర్ ఇరిగేషన్ శాఖలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద మున్సిపాలిటీలు, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలుని ర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల



మేరకు జిల్లాలో వనం మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సామాజిక వన విభాగం ద్వారా ఆయా నర్సీలలో ప్రజలకు విరివిగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు తమకు కావలసిన మొక్కలను పొందవచ్చునని తెలిపారు.

జిల్లాలో 2024,25 సంవత్సరంలో సామాజిక వన విభాగం ద్వారా ఇప్పటివరకు 13 నర్సరీలలో దాదాపుగా 26 లక్షల మొక్కలను పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో 5 లక్షల మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారని ఇంకనూ 21 లక్షల దాకా వివిధ రకాల మొక్కలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సీతాఫలం, ఉసిరి, జామ, నీలగిరి, సుంకేసరి, సీమ తంగేడు తదితర 15 రకాల మొక్కలు నర్సరీలలో ఉన్నట్లు తెలిపారు. మొక్కల పెంపకంలో భాగంగా విద్యాశాఖ పరిధిలో ఉన్న పాఠశాలలు కళాశాలల్లో,డి ఆర్ డి ఎ ద్వారా గ్రామాలలో మహిళ స్వయం సహాయక బృందాలతో మొక్కలు నాటించాలని, సహకార శాఖ ద్వారా గ్రామస్థాయిలో ప్యాక్స్ పరిధిలో అలాగే జిల్లా పంచాయతీ శాఖ, డ్వామా, పరిశ్రమలు , రవాణా శాఖ, మునిసిపల్ మరియు మండల పరిధిలో మొక్కలను నాటి వాటి సంరక్షణకు సమన్వయ సహకారాలతో ప్రజలను, స్వచ్ఛంద సేవా సంస్థలను, విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఇందులో జిల్లా అధికారులు వారి పరిధిలోని ఉద్యోగులతో కోర్సులను పూర్తి చేసి ఐ ఘాట్ కర్మయోగి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, ఇందుకు సంబంధించి కింది స్థాయిలోఅవగాహనతక్కువగా ఉందని, ఉద్యోగులందరూ కోర్సులు పూర్తి చేయాలని, ప్రతి ఉద్యోగి నెలకు మూడు నుంచి ఐదు కోర్సులు చేయాల్సి ఉందని, వాటిలో ఎప్పటికప్పుడు పురోగతి సాధించాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి కౌంటర్లను ఆలస్యం చేయకుండా దాఖలు చేయాలని, ప్రాపర్ గా అఫడవిట్ చదివి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. కంటెంప్ట్ కేసులకు సంబంధించిన కౌంటర్లు కూడా సమయానికి దాఖలు చేయాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలదగ్గరకుతీసుకువెళ్లాలని, ఇందులో అలస్వతం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 16

ఆదివారం 19, అక్టోబర్ 2025


# రూ.15 కోట్లతో త్వరలోనే నిడదవోలులో అద్భుతమైన రోడ్ల నిర్మాణం

- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.1.70 కోట్ల నాబార్డు నిధుల సాయంతో జాతీయ రహదారి 16 నుండి కొత్తపల్లి అగ్రహారం మీదుగా కాపవరం పోవు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు నియోజకవర్గంలో రూ.7.34 కోట్లతో 4 రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వానికి పెట్టిన ప్రతిపాదనలకు అనుమతులు లభించడం సంతోషంగా ఉందన్న మంత్రి దుర్గేష్.. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం, ఆర్ అండ్ బీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దుర్గేష్



**ప్రజా భూమి ప్రతినిధి - నిడదవోలు**

రూ.15 కోట్లతో త్వరలోనే నిడదవోలులో అద్భుతమైన రోడ్ల నిర్మాణం చేపట్టి వాహనదారులకు కష్టాల నుండి విముక్తి కలిగిస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 1.70 కోట్ల నాబార్డు నిధుల సాయంతో జాతీయ రహదారి 16 నుండి కొత్తపల్లి అగ్రహారం మీదుగా కాపవరం పోవు రహదారి నిర్మాణానికి మంత్రి కందుల దుర్గేష్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గంలో రూ.8 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించిందని అదే విధంగా మరో 7.34 కోట్ల నాబార్డు నిధుల సాయంతో కొత్త రోడ్ల నిర్మాణాలు చేపడుతామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రోడ్లు బాగుంటేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని విశ్వసించి ప్రస్తుతం శంకుస్థాపన చేసిన రహదారితో పాటు రూ.1.50 కోట్లతో కానూరు నుండి నడిపల్లి కోట, రూ.1.45 కోట్లతో సింగవరం నుండి నందమూరు, తాళ్లపాలెం మీదుగా నిడదవోలు మండలం వరకు, రూ.2.69 కోట్లతో ఉండ్రాజవరం మండలంలోని పైడిపర్రు నుండి సత్యవాడకు వెళ్లే రహదారుల నిర్మాణం చేపట్టాలని సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్ అండ్ బి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని కలిసి ప్రతిపాదనలు పెట్టానని ఈ మేరకు ఈ రోడ్లకు అనుమతులు మంజూరు కావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. మూడు గ్రామాలను కలిపే ఈ రోడ్డును త్వరలోనే అద్భుతంగా తీర్చిదిద్దుతా మన్నారు. తాను ప్రతిపాదనలు పెట్టిన 4 రహదారులకు ఇప్పటికే అగ్రిమెంట్లు పూర్తయ్యాయని, పరిపాలన అనుమతులతో పాటు ఆర్థిక అనుమతులు లభించాయని, కాంట్రాక్టర్లను లిస్ట్ చేశామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ 4 రోడ్లను త్వరితగతిన ప్రారంభించుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ నాబార్డు, రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులు సమీకరించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వానికి సైతం అనేక ప్రతిపాదనలు పెట్టానని మంత్రి దుర్గేష్ అన్నారు. నియోజకవర్గంలో నాడు ఎమ్మెల్యేగా ఉన్న బూరుగుపల్లి శేషారావు వేసిన రోడ్లే ఇప్పటికీ ఉన్నాయని, గడిచిన ఐదేళ్లలో ఎలాంటి రోడ్లను చేపట్టలేదని మంత్రి దుర్గేష్ అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వ హయాంలోనే రోడ్ల అభివృద్ధి జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిడదవోలు నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని, వాహనదారులకు రహదారులు నరకానికి మార్గాలుగా మారాయన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న రోడ్లకు పరిష్కార మార్గం చూపిస్తున్నామన్నారు. పెరవలి నుండి నిడదవోలు వెళ్లే రహదారిపై గుంతల పూడ్చివేత కార్యక్రమం చేపట్టినప్పటికీ కొంత డ్యామేజ్ జరిగిందని, మళ్లీ ఈ రహదారిని ప్రాధాన్యత క్రమంలో తీసుకొని త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టాలని ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్‌ను ఆదేశించానన్నారు. దీపావళి పండుగ అనంతరం వర్షాలు ముగిసిన వెంటనే రోడ్డు మరమ్మతు ప్రక్రియను చేపడతామని వారు తెలిపినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. ఇదే రహదారిలో మధ్యలో కొంత దూరం బాగోలేకపోతే రూ. కోటితో సిమెంట్ రోడ్డు వేయిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణ అంశంపై పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో పాఠశాలల్లో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. డిప్యూటీ సీఎం సూచనల మేరకు సీఎం చంద్రబాబునాయుడు డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి అంగీకరించినట్లు మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు. ఈ ఏడాది నుండి సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ అయ్యాయన్న మంత్రి దుర్గేష్ ఆయా పథకాల తీరును, ప్రజలకు ఒనగూరుతున్న లబ్ధిని వివరించారు. గత ప్రభుత్వం ఖజానాను పూర్తిగా ఖాళీ చేసి వెళ్లినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన విజన్‌తో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మంత్రి కందుల దుర్గేష్ కృషితో నిడదవోలు నియోజకవర్గంలో అనేక రోడ్లు అందమైన రహదారులుగా మారుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ చైర్మన్ భూపతి రాజు రవి వర్మ, సర్పంచ్ బండారు వెంకటరమణ సాయిబాబా, ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్ యూనిట్ డిఈఈ పి. శ్రీనివాస్, జేఈ ఎంఎం ఆల్ స్టీ న్, కే. ప్రసాద్, ఎమ్మార్వో నిరంజన్, ఎంపీడిఓ కె.వి.ఆర్ పద్మజ పాల్గొన్నారు.

# పీజీ వైద్య విద్యలో కొత్తగా 106 సీట్లు

- పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు చొప్పున
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**ప్రజాభూమి ప్రతినిధి - అమరావతి**

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763 బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. రాష్ట్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఈ సీట్ల కేటాయింపు విషయమై కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జేపీ నడ్డాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా మాట్లాడారు.

**జనరల్ మెడిసిన్, గైనిక్ కోర్సుల్లో 20 వంతున...!**

కిందటేడాది చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్-26, ఎనస్థీషియా-12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేసింది.

**కొత్త 5 కళాశాలలకు తొలిసారిగా..**

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి. మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల-16, రాజమహేంద్రవరం-16, విజయనగరం-12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించింది.

**పాత కళాశాలల్లో...**

గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు - 15, కడప - 7, కర్నూల్ -4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి.

**తిరుపతి స్విమ్స్ కు 13 సీట్లు**

తిరుపతి స్విమ్స్ కు మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్థో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయి.

## "పరిశుభ్రమైన గాలి" ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వివరించిన డిఎంహెచ్ఓ డాక్టర్ అమృతం




**ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు**

పెదపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఈ రోజు "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. పి.జే. అమృతం ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ అమృతం మాట్లాడుతూ, ఈ నెల థీమ్ "పరిశుభ్రమైన గాలి" ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వివరించారు. గాలి కాలుష్యం వలన ఊపిరితిత్తులపై కలిగే తీవ్రమైన ప్రభావాలపై వివరించి, చెట్లు నాటడం, ఇంటి తలుపులు-కిటికీలు తెరిచి ఉంచడం, గది పొడిగా ఉంచడం వలన ఎటువంటి ఫంగస్ ఏర్పడకుండా ఉంటుందని, వాహనాల వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి "సేవ్ గర్ల్ అండ్ చైల్డ్" అంశంపై మాట్లాడుతూ, సమాజంలో ఆడ, మగ లింగ నిష్పత్తి సమతుల్యతను కాపాడడం అందరి బాధ్యత అని అన్నారు. బాలికల పుట్టుకను ప్రోత్సహించి, వారికి సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. "ఆడపిల్లలను పుట్టనిద్దాం పెరగనిద్దాం చదవనిద్దాం" అనే నినాదాన్ని విద్యార్థినులతో ఉత్సాహంగా ప్రతిధ్వనింపజేశారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆడపిల్లలకు తల్లులైన మహిళలను శాలువాలతో సత్కరించి సమాజంలో సానుకూల సందేశాన్ని ఇచ్చారు. అనంతరం విద్యార్థినులు మరియు సిబ్బందితో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తరువాత పిహెచ్సి ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనం-పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. పాల్, డెమో శ్రీనివాస్, డిప్యూటీ డెమో విజయ్ కుమార్, పిహెచ్సి సిబ్బంది, విద్యార్థినులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శాస్త్రీయ అంశాలపై అంతర్జాతీయ సదస్సు



**ప్రజా భూమి ప్రతినిధి - రాజానగరం**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 5, 6 తేదీలలో భౌతిక, రసాయన మరియు జీవ శాస్త్రాలలో సరిహద్దులు వ్యవసాయ-ఆహార సాంకేతికత, ఔషధ ఆవిష్కరణ మరియు పర్యావరణ స్థిరత్వంలో అనువర్తనాలు అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలియజేశారు. యూనివర్సిటీలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ను వీసీ ఆవిష్కరించి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అలియోంకి పబ్లిషర్స్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు ను నిర్వహిస్తున్నామని తెలిపారు. భౌతిక, రసాయన మరియు జీవ శాస్త్రాలలో సరిహద్దులు: వ్యవసాయ-ఆహార సాంకేతికత, ఔషధ ఆవిష్కరణ మరియు పర్యావరణ స్థిరత్వంలో అనువర్తనాలు అనే అంశంపై జరిగే అంతర్జాతీయ సదస్సుకు నవంబర్ 24వ తేదీ లోపు పరిశోధన పత్రాలు సమర్పించవచ్చునని తెలిపారు. కాన్ఫరెన్స్ చైర్మన్‌గా అలియోంకి పబ్లిషర్స్ సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ చంద్ర మౌళి పావులూరి, కన్వీనర్‌గా యూనివర్సిటీ ఇంచార్జ్ ఆఫీసర్ ప్రొఫెసర్ బి జగన్మోహన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కెమిస్ట్రీ విభాగాధిపతి డా కె దీప్తి, అలియోంకి పబ్లిషర్స్ డైరెక్టర్ స్వాతి గోనుగుంట్ల వ్యవహరిస్తారని తెలిపారు. దేశ విదేశాల నుండి శాస్త్ర సాంకేతిక రంగంలో నిష్ణాతులు ఈ అంతర్జాతీయ సదస్సులో వక్తలుగా హాజరవుతారని చెప్పారు. విశ్వవిద్యాలయం పరిధిలోని ఆధ్యాపకులు పరిశోధకులు ఈ అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ చంద్ర మౌళి పావులూరి, ఇంచార్జ్ ఆఫీసర్ ప్రొఫెసర్ బి జగన్మోహన్ రెడ్డి, కెమిస్ట్రీ విభాగాధిపతి డా కె దీప్తి మరియు విభాగ

# ప్రభుత్వ కళాశాల ఆవరణంలో టపాస్ రాజ్యం

- జీవోలకు తూటాలు స్కూల్ మైదానంలో టపాస్ బజార్
- అనుమతి లేకుండా ప్రభుత్వ హై స్కూల్‌లో టపాస్ అంగడీలు
- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం సూళ్లూరుపేటలో టపాస్ విక్రయ కేంద్రాలు
- విద్యాశాఖ జీవోలను తుంగలో తొక్కిన అధికారులు విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యం
- టపాస్ దుకాణం ఏర్పాటుపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన కళాశాల ప్రిన్సిపల్



**ప్రజాభూమిప్రతినిధి(మూర్తి) - సూళ్లూరుపేటటౌన్**

ప్రభుత్వం జారీ చేసిన స్పష్టమైన ఆదేశాలను పక్కనబెట్టి, సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో టపాస్ టపాకాయల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం పట్టణంలో తీవ్ర చర్చకు దారితీసింది. విద్యాసంస్థ ప్రాంగణాలను అనుమతులు తీసుకోకుండా వాణిజ్య ప్రయోజనాలకు వాడటం ప్రభుత్వ జీవోలను ఉల్లంఘించడం కిందకు వస్తుందని విద్యావేత్తలు, తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జీవో ప్రభుత్వ కఠిన మార్గదర్శకాలు**

ప్రభుత్వం జారీ చేసిన ఆర్సీ నెంబర్ 30/67/2025ఎఏ ఐ తేదీ 01-08-2025 ప్రకారం రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలల మైదానాలను ఏ విధమైన రాజకీయ, మతపరమైన, ప్రైవేట్ కార్యక్రమాలు లేదా వ్యాపార లావాదేవీల కోసం ఉపయోగించాలంటే సంబంధిత ప్రిన్సిపాల్ లేదా హెడ్‌మాస్టర్ రాతపూర్వక అనుమతితోనే చేయాలి. ఆ అనుమతిని పైస్థాయి అధికారుల ఆమోదంతో మాత్రమే అమలు చేయాలి. ఇలా చేయకపోతే పాఠశాల యాజమాన్యం, అనుమతి ఇచ్చిన అధికారులు కఠిన చర్యలకు గురవుతారని ఆ ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది ప్రభుత్వం.

**ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వవచ్చు?**

జీవో ప్రకారం, పాఠశాల లేదా కాలేజీ మైదానాలను ప్రైవేట్ విద్యాసంస్థలకే క్రీడల కోసం అద్దెకు ఇవ్వవచ్చు. అదీ కూడా తగిన అద్దెను చెల్లించి, అనుమతి పత్రాలతో మాత్రమే. ప్రభుత్వ ప్రోటోకాల్ కార్యక్రమాలకు కూడా సంబంధిత కమిషనర్ అనుమతితోనే అనుమతి ఇవ్వాలి. అధికారులకు స్వతంత్రంగా పాఠశాల మైదానాలను వాణిజ్య లేదా ఇతర ఉపయోగాల కోసం అద్దెకు ఇవ్వడం లేదా అనుమతించడం పూర్తిగా నిషేధితమని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**ఉల్లంఘన చేస్తే సస్పెన్షన్ తప్పదు**

ఈ జీవోలను ఉల్లంఘించిన కారణంగా ఇంతకుముందు అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. గూడూరు హై స్కూల్ మైదానంలో అనుమతి లేకుండా కారు డ్రైవింగ్ నేర్పుతున్న సమయంలో జరిగిన ప్రమాదంలో ఒకరు మరణించడంతో ఆ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేశారు. అలాగే సింగరాయకొండ ప్రభుత్వ కళాశాలలో కూడా ఇలాంటి ఉల్లంఘనల కారణంగా ప్రిన్సిపాల్ ఒక నెల రోజులపాటు సస్పెన్షన్‌కి గురయ్యాడు. సూళ్లూరుపేట జూనియర్ కళాశాలలో అదే తప్పు మళ్లీ ఇలాంటి సంఘటనలున్నప్పటికీ సూళ్లూరుపేటలో అదే తప్పు మరల చోటుచేసుకుంది. స్కూలు నిర్వాహకుల అనుమతి లేకుండానే అధికారులు టపాస్ టపాకాయల అంగడీలకు అనుమతులు ఇచ్చారు. ఈ స్కూల్‌లో సుమారు 800 మంది విద్యార్థులు చదువుతున్నారు. స్కూలు వర్కింగ్ డేలోనే ఈ టపాస్ షాపులు ఏర్పాటు కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో పేలుడు పదార్థాలు, టపాస్ నిల్వ చేయడం విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం కాదా? అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**టపాసు దుకాణాలు ఏర్పాటుపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన ప్రిన్సిపల్**

సదరు కళాశాల మైదానంలో టపాసులు దుకాణాలు ఏర్పాటుపై సదరు కళాశాల ప్రిన్సిపల్ రాతపూర్వకంగా సూళ్లూరుపేట పోలీసులకు ఫిర్యాదులు చేసి సదర ఫిర్యాదు చేసిన కాపీను విద్యాశాఖ ఉన్నతాధికారులకు పంపించినట్లు సమాచారం. దీనితో విద్యాశాఖ ఉన్నత అధికారులు తిరుపతి జిల్లా కలెక్టర్ ను వివరణ అడగగా స్పందించిన కలెక్టర్ సూళ్లూరుపేట ఆర్డిఓ ను ముందుగా సదరు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దగ్గర అనుమతులు ఎందుకు తీసుకోలేదని అడిగినట్లు సమాచారం. వెంటనే సదరు విషయాన్ని పరిష్కరించాలని ఆదేశించినట్టు సమాచారం. వెనువెంటనే ఆర్డిఓ సూచన ప్రకారం సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్, సూళ్లూరుపేట తాసిల్దార్, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ శాఖ ఆగమేఘాలపై కళాశాల వద్దకు అధికారులు చేరుకొని సదర్ ప్రిన్సిపాల్ తో చర్చలు జరిపినట్టు వినికిడి.

**సూళ్లూరుపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో టపాస్ టపాకాయల షాపులు కదులుతున్నాయి అంటే వినగానే ఆశ్చర్యం కలుగుతుంది. విద్యా సంస్థల ప్రాంగణం అంటే విద్యార్థుల భవిష్యత్తు తీర్చే పవిత్ర స్థలం. కానీ అక్కడే ఇప్పుడు వ్యాపార లావాదేవీలు, టపాకాయల అమ్మకాలు సాగుతున్నాయంటే అది కేవలం నిర్లక్ష్యమా... లేక చట్టాన్ని తుంగలో తొక్కడమా అనే చర్చ మొదలైంది.**

**వివరాలకు వెళ్తే...**



**పట్టణ ప్రజల ఆవేదన ఇలా...**

ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కుతూ పాఠశాల మైదానాల్లో వ్యాపార అంగడీలు పెట్టించటం సరైంది కాదు. విద్యార్థుల భద్రత, పాఠశాల గౌరవం దెబ్బతింటుంది అని పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అధికారులు రాజకీయ ఒత్తిడులతోనే పర్మిషన్లు ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**మున్సిపాలిటీ వసూళ్లపై ప్రశ్నలు..**

ఇదిలా ఉండగా, మున్సిపాలిటీ అధికారులు ఈ మైదానం పై అద్దె వసూలు చేయడం మరో వివాదానికి దారితీసింది..అనుమతి ఇవ్వాల్సింది పాఠశాల యాజమాన్యం. అయితే మున్సిపాలిటీ ఎందుకు అద్దె వసూలు చేస్తోంది? ఇది ప్రభుత్వ ఆదేశాల ఉల్లంఘన కాదా అని స్కూల్ నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రభుత్వ ఆదేశాలు మరచారా అధికారులు ?**


ప్రభుత్వం నవంబర్ 14, 2024 న స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ద్వారా జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఏ ప్రభుత్వ విద్యాసంస్థలోనూ రాజకీయ, మతపరమైన, వివాహ సంబంధిత లేదా వ్యాపార కార్యక్రమాలు జరపరాదు. అలాగే 2025 ఆగస్టు 25న ఇంటర్మీడియట్ డైరెక్టర్ ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం బయటి వ్యక్తులు కాలేజీ లేదా స్కూల్ ఆవరణలోకి రావడం నిషేధం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తప్ప ఎవరికీ ప్రవేశం లేదు.

**జీవోలను ధిక్కరించారా.. లేక నిర్లక్ష్యమా..?**

ఈ స్పష్టమైన ప్రభుత్వ జీవోలను పక్కనబెట్టి సూళ్లూరుపేటలో అధికారులు అనుమతులు ఇచ్చిన తీరు పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రభుత్వ ఆదేశాల పట్ల ధిక్కారమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జిల్లా విద్యాధికారులు ఈ అంశంపై తక్షణ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**అన్ని శాఖల అధికారులు వివరణ**

సదరు మైదానంలో టపాసు దుకాణాలు ఏర్పాటుపై కళాశాల ప్రిన్సిపల్ రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదు పై ముందుగా సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయిన ఫోను ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. వెంటనే ఆర్డీవో సిసి హేమంత్ ను వివరణ కోరడంతో సదరు విషయం సూళ్లూరుపేట తహసిల్దారు చూస్తున్నాడని ఆయన తెలియజేశారు. సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ చిన్నయను, తహసీల్దారు గోపిరెడ్డి ఇరువుర సదరు విషయంపై వివరణ కోరగా వారు స్పందిస్తూ చివర సమయంలో కళాశాల ప్రిన్సిపల్ సదరు విషయాన్ని లేవనెత్తారని గతంలో ఇదే మైదానంలో టపాసు దుకాణాలు ఏర్పాట్లు చేసి అమ్మకాలు జరిగేవని చివరి సమయంలో ఈ విషయం లేవనెత్తడంతో గందరగోళం ఏర్పడిందని సదర్ ప్రిన్సిపాల్ తో మాట్లాడి పరిష్కరించామని తాసిల్దార్ గోపిరెడ్డి తెలియజేశారు. అనంతరం సూళ్లూరుపేట సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మనాయుడును ప్రజాభూమి ప్రతినిధి వివరణ కోరగా సదరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాతపూర్వకంగా మాకు స్టేట్మెంట్ ఇచ్చి ఉన్నాడని దీనికి తహసిల్దార్, అగ్నిమాపక సిబ్బంది పూర్తి బాధ్యత అని తెలియజేశారు.


From
Sri K.Syam Kumar, M.Sc. M.Phil.,
Principal,
Govt. Junior College,
Sullurpeta,
Tirupathi Dist.

To
The Station House Officer,
Sullurpeta Police Station.

Rc.No. Spl./2025 dated 18-10-2025

Respected Sir,

Sub:- Govt. Junior College, Sullurpeta – utilization of college campus without any prior intimation and permission – Deepavali cracker stalls fixing process is going on in our campus – Take further action – Request – Regarding.

Ref:- 1. Memo. No.ESE02-28/30/2024-PLG-CSE dated 14-11-2024 of the School Education Dept. Govt. of Andhra Pradesh.
2. Govt. Memo. No. 2700647/MC/2025 dated 29-01-2025 of the Higher Education (MC), Dept. Govt. of Andhra Pradesh.
3. Proc.Rc.NO. Acad-II/1986279/2025 dated 02-08-2025 of the Director of Intermediate Education, AP, Tadepalli, Guntur dist.

*****

As per the references 1st and 2nd cited Govt. of Andhra Pradesh and the Education Department has issued orders that prohibition of political, religious, marriages and similar activities in the government management school premises.

In turn as per ref. 3rd cited our Head of the Department issued orders that no access is allowed to unauthorized persons into junior college premises except

... fixing process is going on in our college campus which is not feasible as per the above orders.

Hence I request you sir kindly take necessary action in this matter,

Thanking you sir,

Enclosures : As above.

yours faithfully,
PRINCIPAL
Government Junior College
SULLURPETA
Tirupati (Dist) - 524121

Copy submitted to
The Commissioner of Intermediate Education, AP, Tadepalli,
The Collector and District Magistrate, Tirupathi Dist.
The Regional Joint Director of Intermediate Education, Guntur.
The District Intermediate Education Officer, Tirupathi Dist.
The Revenue Divisional Officer, Sullurpeta Division.
The Municipal Commissioner, Sullurpeta Municipality.
The Thasildar, Sullurpeta Mandal.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY RNI NO:APTEL/2023/90641. Cell: 9502116677